ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 22.08.2024 | సంపుటి : 11 సంచిక : 43 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## త్వరలో కొత్తపార్టీ..

- కలిసి వచ్చే వారితో పొత్తు
- చంపయీ సోరెన్ కీలక ప్రకటన

రాంచీ(జనంసాక్షి): అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఝార్ఖండ్ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి,

మిగతా 2లో..



## షేక్ హసీనాను అప్పగించండి

- భారత్‌కు బంగ్లా పార్టీ డిమాండ్

ఢాకా(జనంసాక్షి): రిజర్వేషన్ల అంశం బంగ్లాదేశ్‌ను నిప్పుల కుంపటిగా మార్చడంతో ప్రధాని పదవి నుంచి దిగిపోయి ఆ దేశాన్ని వీడారు షేక్ హసీనా ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెపై బంగ్లాలో హత్య అభియోగాలు

మిగతా 2లో..





# భూసేకరణలో పారదర్శకంగా వ్యవహరించండి

శరవేగంగా ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణం

## దక్షిణ ప్రాంతంలో భూసేకరణ చేయాలి

- ఏరోజుకారోజు పనుల వివరాలు అందించాలి
- ట్రిపుల్‌ఆర్‌పై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా

హైదరాబాద్(జనంసాక్షి): రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) కోసం భూసేకరణను పారదర్శకం గా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ పక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరిం చాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

మిగతా 2లో..

## ప్రతీ రైతు రుణం
# మాఫీ చేస్తాం

విపక్షాల మాటలు నమ్మొద్దు • రుణమాఫీపై ఆందోళన వద్దు

- అందని వారు అధికారులను సంప్రదించాలి
- ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా అమలు చేస్తున్నాం
- పథకంపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



ఖమ్మం(జనంసాక్షి):రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అప్పుల్లో ఉన్నా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేశామని చెప్పారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే రుణమాఫీ ఆగిందన్నారు. వాటిని సరిదిద్ది రుణమాఫీ చేయాలని అధికారులను ఆశించామని చెప్పారు. రుణమాఫీ పొందలేని రైతులు.. వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, మండల ఆఫీసుల్లో అధికారులను పెట్టి వివరాలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని, పదేళ్ల పాటు రైతుల్ని మోసం చేసిన పార్టీ మొసలి కన్నీరు కారుస్తోంది. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన పార్టీ కూడా మాట్లాడుతోంది. అసత్యాలు చెప్పి రైతుల్లో ఆందోళన పెంచాలని చూస్తున్నారు. రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. బ్యాంకులు, అధికారులు ఏమైనా తప్పు చేస్తే.. వాటిని సరిదిద్దే పక్రియ కొనసాగుతోంది. 41,78,892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు చెప్పాయి. వారి బకాయిలు రూ.31 వేల కోట్లు ఉన్నాయి.

మిగతా 2లో..



## సెప్టెంబర్ నుంచి జనగణన!

న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశంలో సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం.పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సిఉంది.అయితే అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడింది.అప్పటి నుంచి పలుకారణాలతో వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే

మిగతా 2లో..

ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా
# ఆర్‌బీఐ గవర్నర్

వరుసగా రెండోసారి ఎంపికైన శక్తికాంత్‌దాస్

అభినందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారీ ఎంపికైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బీఐలో ఆయన నాయకత్వానికి; ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.అమెరికాకు

మిగతా 7లో..



## పేలిన రియాక్టర్

ఏడుగురు దుర్మరణం

పలువురికి గాయాలు

అచ్యుతాపురం సెజ్‌లో ఘోర ప్రమాదం

విశాఖపట్టణం(జనంసాక్షి): అచ్యుతాపురం సెజ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఏడుగురు చనిపోగా.. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అచ్యుతాపురం సెజ్ లోని ఎసెన్సియా కంపెనీలో రియాక్టర్ పేలి ప్రమాదం సంభవించిది. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం అనకాపల్లి

మిగతా 2లో..

రుణమాఫీపై బీఆర్‌ఎస్
## పోరుబాట

రుణమాఫీ హామీ బూటకం:కేటీఆర్

హైదరాబాద్ (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణ మాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్ధసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీపేరుతో రైతులకు

మిగతా 2లో..



## నాకు ఫామ్‌హౌజ్‌లు లేవు

జన్వాడ ఫామ్ హౌస్ లీజు మాత్రమే • అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా

- మంత్రుల పామ్ హౌజ్‌ల నుంచే కూల్చివేతలు సాగాలి : కేటీఆర్



హైదరాబాద్,ఆగస్ట్21(జనంసాక్షి):జన్వాడ ఫామ్ హౌస్ అక్రమంగా ఉంటే కూల్చేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది కేవలం తాను లీజుకు మాత్రమే తీసుకున్నానని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కూల్చివేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో స్పందించారు. తన పేరుతో ఫామ్ హౌస్ లేదని ఆయన స్పష్టం చేశారు. తన మిత్రుడికి చెందిన ఫామ్ హౌస్‌ను తాను లీజుకు తీసుకున్నానని తెలిపారు. గత కొన్ని నెలలుగా తాను అక్కడే నివసిస్తున్నట్లు చెప్పారు. జన్వాడలోని ఈ ఫామ్ హౌస్ నిబంధనల ప్రకారం లేకుంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు.

మిగతా 2లో..

ఫామ్‌హౌజ్ నీది కాకుంటే
### నాడు రేవంత్‌రెడ్డిపై కేసు ఎందుకు వేశావ్?

కేటీఆర్‌ను ప్రశ్నించిన కేంద్రమంత్రి బండి సంజయ్

వార్త 2లో



## హైడ్రా నిబంధనలు సమర్పించండి

జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై స్టేకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్(జనంసాక్షి): జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం.. నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది. హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన

మిగతా 2లో..

# పోలాండ్ పర్యటనలో మోదీ

ఉక్రెయిన్‌లో శాంతి, స్థిరత్వం త్వరగా తిరిగి రావాలన్న ప్రధాని



దిల్లీ(జనంసాక్షి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం విదేశీ పర్యటనకు బయల్దేరారు. నేటినుంచి మూడు రోజుల పాటు ఆయన పోలండ్, ఉక్రెయిన్ దేశాల్లో పర్యటించనున్న సంగతి తెలిసిందే. ఈ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఓ ప్రకటనను విడుదల చేశారు. ఉక్రెయిన్‌లో శాంతి, స్థిరత్వం త్వరగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. "మధ్య ఐరోపాలో భారత్‌కు పోలండ్ కీలక ఆర్థిక భాగస్వామిగా ఉంది. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ దుడా, ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో నా భేటీ కోసం ఎదురుచూస్తున్నా. అక్కడి భారతీయులతోనూ ముచ్చటించనున్నా. ఆ పర్యటనను ముగించుకొని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆహ్వానం మేరకు కీవ్ వెళ్లనున్నా. ఆ దేశంలో భారత ప్రధాని చేపట్టబోయే తొలి పర్యటన ఇదే కానుంది. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడమే ప్రధానాంశంగా ఈ పర్యటన సాగనుంది. గత రెండేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారంపై జెలెన్‌స్కీతో నా ఆలోచనలు పంచుకొనే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అక్కడ శాంతి, స్థిరత్వం త్వరగా తిరిగిరావాలని ఆకాంక్షిస్తు న్నా" అని మోదీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.తన విదేశీ పర్యటన రెండు దేశాలతో విస్తృతమైన సంబం ధాలకు ఉపయోగపడుతుందని, రాబోయే సంవత్సరా ల్లో మరింత శక్తివంతమైన బంధాన్ని నెలకొల్పడానికి సహాయపడుతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. భారత్, పోలండ్ మధ్య దౌత్య సంబంధా లకు 70 ఏళ్లు పూర్తయిన

మిగతా 2లో..

## అనాథ శవాలను అమ్ముకున్నాడు

- వెలుగులోకి వస్తున్న ఆర్‌జీ కార్ వైద్య కళాశాల మాజీ చీఫ్ అక్రమాలు
- కోల్‌కతా కేసులో ఆస్పత్రిపై విధ్వంసం
- ఇద్దరు ఏసీపీలు, ఎస్‌ఐలు సస్పెండ్
- కొసాగుతున్న డాక్టర్ల ఆందోళ



కోల్‌కతా(జనంసాక్షి): కోల్‌కతాలో ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాల ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటన నేపథ్యంలో వైద్య కళాశాల మాజీ చీఫ్ సందీప్ ఘోష్

మిగతా 2లో..



అమెరికాలో భారత డాక్టర్
## అరాచకాలు

చిన్నారులు, మహిళల వీడియోలు చిత్రీకరణ

వికృతచేష్టలు వెలుగులోకి రావడంతో అరెస్ట్

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికాలో ఓ భారతీయ వైద్యుడు వికృత చేష్టలకు పాల్పడ్డాడు. గత కొన్నేళ్లుగా చిన్నారులు, మహిళల నగ్న చిత్రాలు, వీడియోలను రహస్యంగా రికార్డ్ చేశాడు. ఎట్టకేలకు భార్య ఫిర్యాదుతో అతడి అరాచకాలు వెలుగులోకి రావడంతో ఇటీవల ఆక్లాండ్ కౌంటీ పోలీసులు అరెస్టు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన ఒయిమెయిర్ ఎజాజ్ 2011 లో వర్క్ వీసాపై అమెరికా వెళ్లాడు. తొలుత కొన్నేళ్ల పాటు అలబామాలో నివాసమున్న

మిగతా 2లో..

## శ్రీశైలం, సాగర్‌లను తెలంగాణ, ఆంధ్రాలు
# కేఆర్‌ఎంబీకి అప్పగించలేదు



దిల్లీ(జనంసాక్షి): శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల పరిధిలో ఇప్పటివరకు గుర్తించిన 15 ప్రాధాన్య అవుట్‌లెట్లను ఇరురాష్ట్రాలూ కేఆర్‌ఎంబీకి అప్పగించలేదని కేంద్ర జలశక్తి శాఖ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది.ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడు అప్పగిస్తే.. అప్పుడు తామూ అప్పగిస్తామని ఏపీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపింది. విభజన చట్టంలోని సెక్షన్ 87 ప్రకారం శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నిర్వహణ బాధ్యతలను కృష్ణా నదీ యాజమాన్య మండలి (కేఆర్‌ఎంబీ)కి అప్పగించాలంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు జారీ చేసిన నోటీసులను అనుసరించి జలశక్తి శాఖ అఫిడవిట్ దాఖలు చేసింది. ఆ ప్రకారం.."తెలంగాణ ప్రభుత్వం తన పరిధిలో ఉన్న అన్ని అవుట్‌లెట్లను కేఆర్‌ఎంబీకి అప్పగిస్తే తామూ తమ పరిధిలోని అవుట్‌లెట్లను అప్పగిస్తామని ఏపీ ప్రభుత్వ ఇంజినీర్ ఇన్ చీఫ్ చెప్పారు. అయితే తెలంగాణ విద్యుత్తు కేంద్రాల అవుట్‌లెట్ల అప్పగింత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ జెన్‌కోల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇరు ప్రభుత్వాల పరిధిలోని అన్ని అవుట్‌లెట్లను కేఆర్‌ఎంబీకి అప్పగిస్తేనే వాటిని సమర్థంగా నిర్వహించడానికి వీలవుతుంది. రెండు

మిగతా 2లో..

## ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా రాకెట్ల వర్షం

జెరుసలెం(జనంసాక్షి):ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా ప్రతీకార దాడులు కొనసాగిస్తూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా 50 రాకెట్లతో విరుచుకుపడింది. గోలన్ హైట్స్‌లోని ప్రైవేటు ఇళ్లపై రాకెట్ దాడులు జరిపినట్లు సమాచారం.ఓ గ్యాస్ లీక్ ఘటనను అడ్డుకోవడం ద్వారా భారీ ప్రమాదాన్ని నిరోధించామని గోలన్ హైట్స్ అగ్నిమాపక విభాగం వెల్లడించింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఆయుధ నిల్వ కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్

మిగతా 7లో..





కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు
## కాశ్మీర్ ఎన్నికల బాధ్యతలు

న్యూఢిల్లీ,ఆగస్ట్21(జనంసాక్షి): కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలిదశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాజీ

మిగతా 7లో..

# భూసేకరణలో పారదర్శకంగా వ్యవహరించండి

ఆర్ఆ ర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

## పోలాండ్ పర్యటనలో మోదీ

సందర్భంగా ప్రధాని ఈ పర్యటన చేపట్టారు. 45 ఏళ్ల తర్వాత ఆ దేశానికి వెళ్తున్న తొలి భారత ప్రధాని ఈయనే కావడం విశేషం. చివరిసారిగా 1979లో నాటి భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ పోలండ్‌ను సందర్శించారు. ఇక, గత రెండేళ్లుగా ఉక్రెయిన్ రష్యా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో మోదీ కీవ్ పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది.మోదీ నేడు, రేపు పోలండ్‌లో పర్యటిస్తారు. అక్కడి నుంచి ఆగస్టు 23న ప్రత్యేక రైలులో సుమారు 10 గంటలు ప్రయాణించి కీవ్ చేరుకుంటారు. జెలెన్‌స్కీతో సమావేశమై తిరిగి మళ్లీ రైలు మార్గంలో పోలాండ్ చేరుకుంటారు. అనంతరం పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగొస్తారు.కాగా రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పోలెండ్ చేరుకున్నారు. భారత్, పోలెండ్ మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ అక్కడ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.అయితే, గత 45ఏళ్లలో భారత ప్రధాని పోలెండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 1979లో నాటి భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ పోలెండ్‌ను సందర్శించారు.రెండు రోజులపాటు పోలెండ్‌లో పర్యటించనున్న మోదీ.. అక్కడ నుంచి ఉక్రెయిన్ వెళ్లనున్నారు. ఆగస్టు 23న ప్రత్యేక రైలులో సుమారు 10 గంటలు ప్రయాణించి కీవ్ చేరుకుంటారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమై తిరిగి మళ్లీ రైలు మార్గంలోనే పోలెండ్ చేరుకుంటారు. అనంతరం పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగొస్తారు.తన విదేశీ పర్యటన రెండు దేశాలతో విస్తృతమైన సంబంధాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజుల్లో మరింత శక్తివంతమైన బంధాన్ని నెలకొల్పడానికి దోహదపడుతుందని తాను విశ్వసిస్తున్నట్లు భారత్ నుంచి బయలుదేరే సమయంలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ఉక్రెయిన్-రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధం వేళ ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## 'చాందీపురా' కలకలం

**వైరస్‌తో 28 మంది చిన్నారులు మృతి**

**గాంధీనగర్(జనంసాక్షి):** చాందీపురా వైరస్ బారిన పడి ఇప్పటివరకు 28 మంది చిన్నారులు మృతి చెందినట్లు గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్ పటేల్ వెల్లడించారు.తమ రాష్ట్రంలో జులైలో తొలి కేసు నమోదైనప్పటి నుంచి ఈ వైరస్ బారిన పడి ప్రాణాలు కోల్పోయిన వారంతా 14 ఏళ్ల లోపు చిన్నారులేనని తెలిపారు. ఆప్ ఎమ్మెల్యే ఉమేష్ మక్వానా అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు మంత్రి ఇచ్చిన సమాధానంలో ఈ వివరాలను మంత్రి వెల్లడించారు.ఇప్పటివరకు మొత్తంగా 164 మెదడువాపు కేసులు గుర్తించగా.. ఇవన్నీ చాందీపురా వైరస్‌తో పాటు మరికొన్ని వ్యాధికారక వైరస్‌ల వల్ల సంభవించినవేనన్నారు. వీటిలో 61 కేసులు చాందీపురా వైరస్ వల్లే వచ్చాయన్నారు. మెదడువాపు సంబంధిత వైరస్ వల్ల ఇప్పటివరకు 101 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా.. అంతా 14 ఏళ్ల లోపువారే న్నారు. వీరిలో 28మంది ఈ వైరస్ సోకి మృతి చెందినట్లు గుర్తించామని.. మిగతావారి మరణానికి మెదడువాపు, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లే కారణమన్నారు. చాందీపురా వైరస్ సోకినవారిలో 63 మంది చిన్నారులు డిశ్చార్జి అయినట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని.. గత వారం నుంచి కొత్త కేసులు ఏమీ రాలేదన్నారు. గత 12 రోజులుగా మరణాలు సంభవించలేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ వైరస్ నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి క్రిమి సంహారక పౌడర్, లిక్విడ్‌లను పిచికారీ చేయిస్తున్నామన్నారు. గాంధీనగర్‌లోని జీబీఆర్‌సీ ద్వారా మెదడువాపు వ్యాధికి కారణమై చిన్నారుల్ని బలితీసుకున్న చాందీపురా వైరస్ తో పాటు ఇతర వైరస్‌లను గుర్తించేందుకు పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు.

## సెప్టెంబర్ నుంచి దేశంలో జనగణన..!

నెల నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడించాయి.జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని.. 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ అధికారులు తెలిపారు. అయితే.. దీనిపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, గణాంకాల శాఖ నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు.జనగణన, జాతీయ జనాభా నమోదు (ఔఖఖీ) ప్రక్రియ కోసం ఈ సారి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువే. 2021-2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు.ఇక జన గణన ఆలస్యంపై పలువురు నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇతర గణాంక సర్వేల నాణ్యతపై ఇది ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం చాలా వాటికి 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు.ఇక గత ఏడాది ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం.. జనాభా విషయంలో చైనాను భారత్ అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది. 1950లో ఐరాస జనాభా సమాచారాన్ని వెల్లడించడం మొదలుపెట్టిన తర్వాత ప్రపంచ జనాభా జాబితాలో భారత్ తొలిసారిగా ప్రథమ స్థానంలో నిలిచింది.

## పేలిన రియాక్టర్

ఎన్టీఆర్ హాస్పిటల్ కి, స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మధ్యాహ్నం భోజన సమయంలో ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం కాస్త తప్పింది. ఎసెన్సియా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో చల్లపల్లి హారిక (24), పూడి మోహన్ (23), దుర్గా ప్రసాద్, చిన్నారావులు మరణించారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం అనకాపల్లి ఉష ప్రైమ్ ఆసుపత్రికి తరలించి, వారికి చికిత్సను అందిస్తున్నారు. వారిలో చంద్రశేఖర్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక ఘటనా స్థలానికి చేరుకుంది. మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. మరో రియాక్టర్ పేలే అవకాశం ఉందని అధికారులు అనుమానం వ్యక్తం చేయడంతో రెస్క్యూ ఆపరేషన్‌ను మొదలు పెట్టారు. మధ్యాహ్నం భోజన సమయంలో ప్రమాదం జరగడంతో పెనుప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. కాగా, ప్రమాదంపై సమాచారం అందుకున్న అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే చికిత్స అందించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదం కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో చుట్టూ పొగలు అల్లుకున్నాయి. దీంతో ప్రజలు భయాం దోళనలో ఉన్నారు. వెంటనే ఘటన స్థలానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.ఎసెన్సియా కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదంపై హోం మంత్రి వంగలపూడి అనిత కూడా స్పందించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి.. ఫార్మా ప్రమాదంపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని హోం మంత్రి అధికారులను ఆదేశించారు.

## త్వరలో కొత్తపార్టీ

జేఎంఎం నేత చంపయీ సోరెన్ భాజపాలో చేరనున్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా బుధవారం ఆయన కీలక ప్రకటన చేశారు. కొత్త పార్టీని ప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు. రాజకీయాలను వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. "నా ముందున్న మూడు అవకాశాలను ఇదివరకే చెప్పా. రిటైర్మెంట్ తీసుకోవడం, ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేయడం లేదా స్నేహితుడిని వెతుక్కోవడం. కానీ, నేను ఇప్పుడే రిటైర్ అవ్వను. ఎంతోమంది నాకు మద్దతుగా ఉన్నారు. ఇది నా జీవితంలో కొత్త అధ్యాయం. ఓ కొత్త పార్టీని ప్రారంభించి దాన్ని బలోపేతం చేసే ఆలోచనలో ఉన్నా. నా ప్రయాణంలో ఎవరైనా మంచి మిత్రుడు కలిస్తే వారితో కలిసి ముందుకెళ్తా" అని చంపయీ వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే పార్టీని ప్రారంభిస్తానన్న ఆయన.. ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకునే అవకాశాలను ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు.ఇటీవల ఝార్ఖండ్‌లోని అధికార ఝార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీ (ఏఓఓ)లో లుకలుకలు బయటపడిన సంగతి తెలిసిందే. 'ఝార్ఖండ్ టైగర్'గా పేరొందిన చంపయీ సోరెన్.. ఇటీవల సొంత పార్టీ అధినాయకత్వంపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానన్నారు. ఈ పరిణామాలపై సీఎం హేమంత్ సోరెన్ తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ఎమ్మెల్యేల వేట సాగిస్తోందని పరోక్ష విమర్శలు చేశారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల ప్రకటనను ఆలస్యం చేస్తున్నారని కేంద్రాన్ని దుయ్యబట్టారు. భూకుంభకోణం కేసులో జనవరి 31న ఝార్ఖండ్ ముక్తిమోర్చా కార్యనిర్వాహక అధ్యక్షుడైన హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## ప్రతీ రైతు రుణం మాఫీ చేస్తాం

చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువ గా రూ.2లక్షలలోపు రుణాలే ఉన్నాయి. రుణమాఫీ విష యంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులు చూసుకోవాలి' అని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## హైడ్రా నిబంధనలు సమర్పించండి

అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చివేసింది, ప్రతి కూల్చివేతలోనూ నిబంధనలు పాటించారా? దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించారా? అని ప్రశ్నించింది. హైదరాబాద్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఏఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకొని హైడ్రా పనిచేస్తుందన్నారు. స్థానిక సంస్థల ద్వారా నోటీసులు ఇచ్చిన తర్వాతే అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్నామని తెలిపారు. ఈ పిటిషన్‌కు విచారణర్హత లేదని, కొట్టివేయాలని కోరారు. 2014లో జన్వాడలో ఫాంహౌస్ ఏర్పాటు చేశారని, 2019లో ప్రదీప్ ఫామ్‌హౌజ్ కొనుగోలు చేసినట్టు పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు ఫాంహౌస్ ఎందుకు కూల్చాలను కుంటున్నారు? ఇన్నేళ్లుగా అధికారులకు ఎఫ్‌టీఎల్ గుర్తుకు రాలేదా? అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నోటిఫై చేస్తే ఆ వివరాలు ఇవ్వాలని సూచించింది. ప్రాథమికంగా నోటిఫై చేశామని.. తుది నివేదిక రూపొందించే పనిలో ఉన్నామనిఏఏజీ తెలిపారు.

## షేక్ హసీనాను అప్పగించండి

సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే ఆమెను తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ న్యూదిల్లీని డిమాండ్ చేసింది. "మన పొరుగుదేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం. అక్కడినుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. హసీనాను మీరు (భారత్‌ను ఉద్దేశిస్తూ) న్యాయబద్ధంగా బంగ్లాదేశ్‌కు అప్పగించాలి. పలు అభియోగాల్లో ఆమెను విచారించేందుకు మా దేశ ప్రజలు, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆమెను విచారణ ఎదుర్కోనివ్వండి" అని బీఎన్‌పీ పార్టీ సెక్రటరీ జనరల్ మిర్జా ఫఖ్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ పేర్కొన్నారు.రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించాయి.

**శ్రీశైలం, సాగర్‌లను తెలంగాణ, ఆంధ్రాలు**

## కేఆర్ఎంబీకి అప్పగించలేదు

ప్రాజెక్టుల పరిధిలోని అవుట్‌లెట్లను తమకు అప్పగించిన పక్షంలో..ఆయా నిర్మాణాలను కాపాడటానికి భారీ స్థాయిలో నిధులు అవసరమని కేఆర్ఎంబీ ఛైర్మన్ చెప్పారు. మరోవైపు కృష్ణా జలాల పంపిణీ అంశం సహా ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించవద్దని తెలంగాణ అసెంబ్లీ ఈ ఏడాది ఫిబ్రవరి 12న ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ నేపథ్యంలో రెండు జలాశయాల పరిధిలో ఇప్పటివరకు గుర్తించిన 15 ప్రాధాన్య అవుట్‌లెట్లను ఇరురాష్ట్రాలూ కేఆర్ఎంబీకి అప్పగించ లేదు. 2021 జులై 15న జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను అనుసరించి ఇరు రాష్ట్రాలూ రూ.200 కోట్ల చొప్పున కేఆర్ఎంబీకి కేటాయించాల్సి ఉన్నా ఇంతవరకూ కేటాయించలేదు" అని కేంద్ర జలశక్తి శాఖ అఫిడవిట్‌లో పేర్కొంది. విభజన చట్టంలోని సెక్షన్ 87 ప్రకారం శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నిర్వహణ బాధ్యతలను కృష్ణా నదీ యాజమాన్య మండలి(కేఆర్ఎంబీ)కి అప్పగించాలని, ఆలోపు విద్యుత్తు ఉత్పత్తి కోసం ఈ రెండు ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయడానికి తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన జీవోపై స్టే ఇవ్వాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబరు 9వ తేదీకి వాయిదా వేసింది. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు రాగా..ఏపీ ప్రభుత్వం కోరిన మధ్యంతర ఉపశమన(స్టే)విజ్ఞప్తితోపాటు, పిటిషన్ విచారణార్హతను సవాల్ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వ వాదనలపై అదే రోజు విచారణ జరుపుతామని జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. తొలుత ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది జైదీప్‌గుప్త వాదనలు వినిపించారు. "కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణను కేఆర్ఎంబీకి అప్పగించాలని విభజన చట్టంలోని సెక్షన్ 87లో చెప్పారు. ఆ ప్రకారం బోర్డు ఏర్పాటుచేస్తూ నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత రెండు రాష్ట్రాలు తమ పరిధిలోని ప్రాజెక్టులను దానికి అప్పగించాల్సి ఉంటుంది" అని వాదించారు. విభజన చట్టంలోని 87(1)కింద కేఆర్ఎంబీ పరిధిని నిర్దేశిస్తూ నోటిఫికేషన్ జారీచేసినట్లు అడిషనల్ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) ఐశ్వర్యభాటి ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర జల్‌శక్తి మంత్రి నేతృత్వంలోని అపెక్స్ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయం మేరకే ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేలా ఆ నోటిఫికేషన్ జారీచేసిందని, అయితే తెలంగాణ ప్రభుత్వం అందుకు ముందుకురాలేదని తెలిపారు.

## నాకు సొంతంగా ఫామ్‌హౌజ్‌లు లేవు

ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఈ ఫామ్ హౌస్ నిర్మించి ఉంటే.. దానిని కూల్చివేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని కుండ బద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సీనియర్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ తదితరులకు ఫామ్ హౌస్‌లున్నాయన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ ఎక్కడ ఉందో కూడా తాను చూపిస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫామ్ హౌస్.. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. పొంగులేటి సోదరుడు ప్రస్తుతం అదే ఫామ్ హౌస్‌లో ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.. తన ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మించారా? అంటూ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లోని కానీ, ఎఫ్‌టీఎల్‌లో కానీ తనకంటూ ఎలాంటి ఫామ్ హౌజ్ లేదు.. మీరు చెప్తున్న ఆ ఫామ్ హౌజ్ తన స్నేహితుడిది అని కేటీఆర్ స్పష్టం చేశారు. తన స్నేహితుడి ఫామ్ హౌజ్ ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉంటే నేనే దగ్గర్నుండి కూలగొట్టిస్తా. నో ప్రాబ్లం.. మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో మంత్రులు, పెద్ద పెద్ద కాంగ్రెస్ నేతలు కట్టిన రాజభవనాల సంగతి ఏంది..? నా స్నేహితుడి ఫామ్ హౌజ్‌ను మరి జూమ్‌లు పెట్టి తీస్తున్నారు.. అవి సోషల్ మీడియాలో కనబడుతున్నాయి. కానీ చెరువుల్లో కట్టుకున్న మంత్రుల ఫామ్ హౌజ్‌ల సంగతి ఏంది..? చెరువుల్లో కట్టుకున్న బడా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హజ్‌లు కూలగొట్టే దమ్ము హైడ్రాకు లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ వీళ్ళందరి ఫామ్ హౌజ్‌ల దగ్గరికి వెళ్ళి కూలగొడదాం. వీరితో పాటు రేవంత్ రెడ్డిది కూడా ఫామ్ హౌస్ ఉంది. సీఎం ఫామ్ హౌజ్ గురించి శాటిలైట్ మ్యాప్‌లను కూడా మీడియాకు పంపిస్తాను చూసుకోండి. నా పేరు మీద ఫామ్ హౌజ్ం ఉన్నట్లు మీడియాలో ఏవేవో కథనాలు రాస్తున్నారు. కానీ స్పష్టంగా చెబుతున్నా.. నా పేరు మీద ఏ ప్రాపర్టీ లేదు. నేను లీజు మీద ఉన్నాను. ఒక వేళ తప్పు జరిగితే.. దగ్గరుండి కూల్చివేయించేందుకు సహకరిస్తాను. ఇక హైడ్రానో.. అమీబానో ఉంది కదా.. దాని తీసుకొని అక్కడ్నుంచి నేరుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మొదలు పెడుదాం. వాళ్ల తమ్ముడు కూడా అక్కడే ఉన్నాడు. అన్నీ ఒక్కటే రోజు కూలగొడుదాం.. ప్రజలకు పారదర్శకంగా ఉందాం. ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది, అభ్యంతరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.ముందు మంత్రుల ఫామ్ హౌస్‌ల కూల్చివేతతోనే వీటిని ప్రారంభించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

### ఫామ్‌హౌజ్ నీది కాకుంటే నాడు రేవంత్‌పై కేసు ఎందుకు వేశావ్..?

**హైదరాబాద్(జనంసాక్షి):**జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టార్గెట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు.

## రుణమాఫీపై బీఆర్ఎస్ పోరుబాట

కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగ ్డుతూ.. గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించు కోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్ల శిక్షలు పడే కేసులు పెడుతూ మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..లేదా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు

## అమెరికాలో భారత డాక్టర్ అరాచకాలు

అతడు 2018లో మిషిగాన్‌కు మకాం మార్చాడు. ఓ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని పలు ఆసుపత్రుల్లో ఫిజీషియన్‌గా పని చేస్తున్నాడు. అయితే, గత కొన్నేళ్లుగా అతడు లైంగిక దారుణాలకు పాల్పడ్డాడు. తాను పనిచేసే చోట ఆసుపత్రి గదులు, బాత్రూమ్‌లు, చేంజింగ్ ఏరియా వంటి ప్రదేశాల్లో రహస్యంగా కెమెరాలు పెట్టి అనేక మంది మహిళలు, చిన్నారుల నగ్న వీడియోలను రికార్డ్ చేశాడు. మహిళలు స్పృహలో లేనప్పుడు వారిపై అభ్యంతరకరంగా ప్రవర్తించి ఆ దృశ్యాలను రికార్డ్ చేసేవాడు. ఆసుపత్రుల్లో పేషెంట్లను కూడా లైంగిక వేధించేవాడని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల అతడి భార్యకు ఈ విషయం తెలియడంతో ఆ వీడియోలను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆగస్టు 8న పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అనంతరం అతడి ఇంటిని సోదా చేయగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. అతడి నివాసంలో ఓ కంప్యూటర్, ఫోన్లు, 15 ఎక్స్‌టర్నల్ స్టోరేజీ డివైజ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అందులో వేలాదిగా వీడియోలు ఉన్నట్లు గుర్తించారు. ఒక సింగిల్ హార్డ్ డ్రైవ్‌లో 13వేల వీడియోలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. క్లౌడ్ స్టోరేజ్‌లోనూ ఈ దృశ్యాలను అప్‌లోడ్ చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో అతడిపై నేరాభియోగాలు మోపి జైలుకు పంపించారు. అతడి బాధితుల సంఖ్య చాలా ఎక్కువ ఉందని, దీనిపై పూర్తిగా దర్యాప్తు చేసేందుకు కొన్ని నెలలు పట్టొచ్చని అధికారులు చెబుతున్నారు.

## అనాథ శవాలను అమ్ముకున్నాడు

చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. హత్యాచార ఘటన నేపథ్యంలో ఆయన ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వైద్యురాలి ఘటనలో ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆసుపత్రికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడటమే కాకుండా.. బయోమెడికల్ వ్యర్థాలు, వైద్య సమగ్రిని కూడా ఇతర దేశాలకు రవాణా చేసి సొమ్ము చేసుకున్నట్లు ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్ అలీ తాజాగా ఆరోపించారు. సందీప్ ఘోష్ క్లెయిమ్ చేయని మృతదేహాలను విక్రయించడం సహా అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అక్తర్ అలీ గతేడాది వరకూ ఆర్‌జీ కార్ కళాశాలలోనే పనిచేసి ప్రస్తుతం ముర్షిదాబాద్ డిప్యూటీ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నారు. అయితే, సందీప్ ఆగడాలపై ఉన్నతాధికారులకు గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆయన తాజాగా వెల్లడించారు. ఆసుపత్రిలో వినియోగించిన సిరంజ్‌లు, సెలైన్ బాటిల్స్, రబ్బర్ గ్లౌజులు వంటి బయోమెడికల్ వ్యర్థాలు ప్రతీ రెండ్రోజులకు 500 కిలోల వరకూ పోగెయ్యేవని తెలిపారు. వాటిని ఇద్దరు బంగ్లాదేశీవాసుల సాయంతో బంగ్లాదేశ్‌కు రవాణా చేసి రీసైక్లింగ్ చేయించేవాడని పేర్కొన్నారు. సందీప్ చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి రాష్ట్ర విజిలెన్స్, ఏసీబీ, హెల్త్ డిపార్ట్‌మెంట్స్‌కు తాను గతంలోనే ఫిర్యాదు చేసినట్లు అక్తర్ అలీ తెలిపారు. దీంతో మాజీ ప్రిన్సిపల్‌పై విచారణకు కమిటీని ఏర్పాటు చేశారని, అందులో తాను కూడా సభ్యుడినని చెప్పారు. ఈ విచారణలో సందీప్ దోషిగా తేలినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. సందీప్ ఘోష్‌పై రాష్ట్ర ఆరోగ్యశాఖకు విచారణ నివేదికను సమర్పించినట్లు చెప్పారు. అయితే, అదే రోజు తనపై బదిలీ వేటు వేశారని అలీ పేర్కొన్నారు. 'నేను సందీప్‌పై విచారణ నివేదిక సమర్పించాను. ఇక అదే రోజు నన్ను ఆర్‌జీ కార్ ఆసుపత్రి నుంచి బదిలీ చేశారు. ఈ కమిటీలోని మిగిలిన ఇద్దరు సభ్యులను కూడా బదిలీ చేశారు. అతని నుంచి విద్యార్థులను రక్షించేందుకు నేను చేయగలిగినదంతా చేశాను. అయితే, ఆ ప్రయత్నంలో విఫలమయ్యానని అలీ వివరించారు.

**ఒక్క రాత్రిలోనే కలలన్నీ కల్లలుచేశారు**

కోల్‌కతాకు చెందిన వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనతో యావత్ దేశం మరోసారి ఉలిక్కిపడింది. అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి చంపినట్లు వెలుగులోకి వస్తుండటం ప్రతి ఒక్కర్నీ కలచివేస్తోంది. ఈ క్రమంలో బాధితురాలి తల్లిదండ్రుల వేదన కన్నీటిని తెప్పిస్తోంది. ఓ వార్తాసంస్థతో బాధితురాలి తండ్రి మాట్లాడుతూ.. తమది నిరుపేద కుటుంబమని, అయినప్పటికీ డాక్టర్ అయ్యేందుకు తమ కూతురు ఎంతో శ్రమించిందన్నారు. చదువే లోకంగా బతికిందని.. కానీ, చివరకు ఒక్క రాత్రిలోనే కలలన్నీ చెదిరిపోయాయని వాపోవడం హృదయాలను కదిలిస్తోంది.డాక్టర్ అయ్యేందుకు ఆమె ఎంతో కష్టపడింది. చదువే లోకంగా బతికింది. చివరకు ఆమె అనుకున్నది సాధించడంతో ఎంతో సంతోషించాం. వైద్యవృత్తితో ఎంతోమందికి సహాయం చేయవచ్చని తమతో చెప్పింది. కానీ, ఇప్పుడేం జరిగిందో చూడండి. కలలన్నీ ఒక్క రాత్రిలోనే చెదిరిపోయాయి. విధుల నిర్వహణ కోసం ఆమెను పంపిస్తే.. ఆస్పత్రి మాత్రం తమకు విగతజీవిగా అప్పగించింది. మా పని ముగిసిపోయింది. మా అమ్మాయి ఇక తిరిగి రాదు. ఆమె స్వరాన్ని, చిరునవ్వునూ నేనెప్పటికీ వినలేను. మేం ఇప్పుడు చేయగలిగేది ఆమెకు న్యాయం జరిగేలా చూడటమే అని ఓ అంతర్జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైద్య విద్యార్థిని తండ్రి వాపోయారు. మరోవైపు హత్యాచార ఘటనలో నిందితుడైన సంజయ్ రాయ్ వ్యక్తిగత జీవితంలోనూ క్రూరంగా ప్రవర్తించేవాడని తెలుస్తోంది. అతడికి, భార్యకు మధ్య సత్సంబంధాలు లేవని వెల్లడైంది. గర్భందాల్చిన తన కూతురిపై కొంత కాలం క్రితం అతడు చేయి చేసుకున్నాడని, దాంతో ఆమెకు గర్భస్రావమైనట్లు సంజయ్ రాయ్ అత్త వెల్లడించారు. సంజయ్ మంచివాడు కాదని, అతణ్ని ఉరితీసినా ఫర్వాలేదని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

**కోల్‌కతా కేసులో డాక్టర్ల ఆందోళ**

కోల్‌కతా కేసులో డాక్టర్ల ఆందోళ కొనసాగుతోంది. ఆర్జీకర్ ఆస్పత్రి పై అర్ధరాత్రి విధ్వంసం సృష్టించిన ఘటనలో ఇద్దరు ఏసీపీలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలతో వేటు పడింది. ఆస్పత్రిపై విధ్వంసం సృష్టించిన 40 మంది దుండగులు అరెస్టు అయ్యారు. కోల్‌కతా మెడికో హత్యాచార ఘటనకు సంబంధించి డాక్టర్ల ఆందోళన కొనసాగుతోంది. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన కొంతమందిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ ఘటన దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంచాలనం సృష్టించింది.



# రెనే హాస్పిటల్‌లో అరుదైన గుండె శస్త్రచికిత్స

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21 (జనం సాక్షి) :** రెనే కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో కేవలం 900 గ్రాముల బరువు కలిగిన పది రోజుల వయసు కలిగిన శిశువుకు గుండె రంధ్రం కు సంబంధించిన అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ శిశువు స్థానిక ఫ్లోరెట్స్ పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పుట్టుకతోనే గుండెకు రంధ్రం తో బాధపడుతుంది. రెనే హాస్పిటల్ చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డా.రాజా విజయేంద్ర రెడ్డి చికిత్సను అందిస్తున్నారు. మందులతో ఎంత ప్రయత్నం చేసినా ఫలితం అందకపోవడంతో తన సలహా మేరకు రెనే హాస్పిటల్ నందు గురువారం రోజు ఉదయం ఆ శిశువుకు గుండె రంధ్రం మూసకుపోయే విధంగా ఆపరేషను విజయవంతంగా నిర్వహించారు. గతంలో కూడా కేవలం 1200 గ్రాముల బరువు ఉన్న శిశువుకు విజయవంతంగా ఆపరేషను నిర్వహించడం జరిగింది. కరీంనగర్ వైద్య చరిత్రలో కేవలం 900 గ్రాముల బరువు ఉన్న శిశువుకు పిడిఎ క్లోజర్ ( గుండె రంధ్రానికి శస్త్ర చికిత్స) చేయడం ఇదే తొలిసారి అని అన్నారు. ఇంతకాలం ఇలాంటి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్ కు వెళ్ళాల్సి ఉండేది, కానీ ఇప్పుడు కరీంనగర్ రెనే హాస్పిటల్ లో పూర్తి స్థాయి గుండెకు సంబంధించిన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స నిర్వహించిన రెనే కార్డియాలజీ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ శస్త్ర చికిత్స లో గుండె వైద్య నిపుణులు డా. రాజా విజయేంద్ర రెడ్డి, డా.దినకర్ తాటిమట్ల, డా. శ్రావణ్ కుమార్, డా.కృష్ణా రెడ్డి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వారివి వెర్రికూతలు.. మావి అభివృద్ధి బాటలు

- రైతు రుణమాఫీ సహా.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం.
- టీ ఎస్ పీఎస్సీ ని ప్రక్షాళన చేశాం
- జాబ్ కేలెండర్ తో నిరుద్యోగులకు అండగా నిలుస్తాం.
- రైట్ ఛాయిస్- శీనన్న ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి .
- మంత్రి పొంగులేటి సేవాభావం అభినందనీయం: ఎంపీ రఘురాం రెడ్డి







**ఖమ్మం రూరల్, ఆగస్టు 21 (జనం సాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్షం, దానికి తోడైన మరో విపక్షం వెర్రి కూతలు కూస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. బుధవారం రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంపును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా వందలాదిగా హాజరైన నిరుద్యోగ అభ్యర్థులను, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలు మార్పు కోరుకుని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసుకోమని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 45 రోజుల్లోనే టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేశామని, పేపర్ లీకేజీలు లేకుండా నిరుద్యోగుల నమ్మకాన్ని పొందామని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని రూ.31వేల కోట్లతో అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వానికి పేదలు, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోటీ పరీక్షలను రద్దు చేయించి నిరుద్యోగులను రెచ్చగొట్టాలని బీఆర్ఎస్ వారు, వారి తొత్తు పార్టీ చూస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు. నిరుద్యోగుల భవితవ్యానికి భరోసా కల్పించేలా హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ను ప్రారంభించుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు మరో వంద మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని అన్నారు. త్వరలోనే జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.

**నిరుద్యోగులను తీర్చిదిద్దడంలో మెండెం కిరణ్ మేటి..**

2016 నుంచి రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ తనకు తెలుసని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గతంలో నిరుద్యోగుల కోసం పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ను పెట్టగా.. కిరణ్ పర్యవేక్షణలో 300 మందికి ఉద్యోగాలు వచ్చేలా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం తిరిగి గ్రూప్ పరీక్షలు, ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ నిర్వహించబోతుండడం ఆనందంగా ఉందని తెలిపారు. అందరూ కష్టపడి చదివి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు నుంచి పేరు తీసుకురావాలని కోరారు.

**మంత్రి పొంగులేటి సేవాభావం గ్రేట్: ఎంపీ రఘురాం రెడ్డి**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతుంటారని, అందరి బాగోగులు తెలుసుకుంటూ ప్రజా సేవ చేస్తారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యక్తి ఉండడం అరుదని కొనియాడారు. తన విజయంలో ఆయన పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఓ ఎంపీగా జిల్లాలోని నిరుద్యోగుల బాగుకు తప్పకుండా సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రొఫెసర్ చింతా గణేష్, జ్యోతి రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ ముండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భద్రకాళి, హారికా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వంలో మారిన ప్రభుత్వ ఉద్యోగుల వైఖరి


- ప్రజలకు అందుబాటులో ఉండని ప్రభుత్వ ఉద్యోగులు
- జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు వారానికి ఒకటి రెండు రోజులు విధులు
- విధులకు హాజరుకాని ఉద్యోగులపై ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోని జిల్లా అధికారులు
- ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగుల యూనియన్లు రాజ్యమేలుతున్న వైనం



**మర్రిగూడ, ఆగస్టు 21 (జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో మారిన ప్రభుత్వ ఉద్యోగుల వైఖరి, విధులకు హాజరు కారు విధులపై నిర్లక్ష్యం అవినీతికి పాల్పడుతున్న అధికారులు, గత ప్రభుత్వంలో ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారుల తీరు చాలా మారిందని పని చేయమని అడుగుతే సామాన్యులనే బెదిరిస్తున్నారు, అవసరమైతే లేనిపోని కేసులు పెడుతున్నారు, ఎవరి భయం లేదు ఇష్ట రాజ్యాంగ ప్రవర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, వారానికి రెండు రోజులు మాత్రమే ఉద్యోగాలకు హాజరవుతున్నారు. కింది స్థాయి అధికారులు పై స్థాయి అధికారులను బెదిరిస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు దిగజారిందో అర్థం అవుతుంది, ప్రభుత్వ ఉద్యోగుల యూనియన్లు రాజ్యమేలుతున్నాయి. ఎమ్మెల్యే, మంత్రి స్థాయిలో రాజకీయంగా చక్రం తిప్పుతున్న యూనియన్, ప్రత్యక్ష రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్న వైనం, పనిచేయుకున్న పర్వాలేదు యూనియన్ మీటింగ్లకు హాజరైతే చాలు అంతా మేం చూసుకుంటామన్న విధంగా నడుస్తోంది. ఒక అధికారిని ట్రాన్స్ఫర్ చేయాలన్న సస్పెండ్ చేయాలన్న అంతా యూనియన్ చెబితే జిల్లా అధికారులు అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతున్నది. ప్రభుత్వ ఉద్యోగుల తీరు వల్ల సామాన్యునికి ప్రభుత్వ సేవలు అందనంత ఎత్తుకు ఎగబాకుతున్నాయి. ఏ పని చేయాలన్నా అడిగినంత డబ్బు ఇవ్వవలసింది లేకుంటే ఏ పని ముందుకు సాగదు, అధికారులపై ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వరకు కూడా పోయి ఫిర్యాదు చేసిన మీ పని కాదు ఇక్కడ అంతా అధికారి ఇష్టం, అధికారులు చేతికి అందినంత దోచుకున్న ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించిన అధికారులపై ఎలాంటి చర్యలుండవు. అధికారుల తీరు వల్ల ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది, గ్రామాలలో అధికారుల ప్రజలకు అందుబాటు లేకపోవడం, ఉన్న ఉద్యోగుల తీరుపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మేలైన ప్రభుత్వ సేవలు అందుతాయని ఆశపడ్డ ప్రజలకు భంగపాటు తప్పేటట్లు లేదు, ప్రభుత్వం వెంటనే పనిచేయని అధికారులను గుర్తించి వేటు వేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

# స్పీకర్ సాబ్ పంట రుణమాఫీ సొమ్ము వాపస్

- సర్కార్ ఖాతలో జమ చేయడానికి చర్యలు
- జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ వెల్లడి






వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21 (జనం సాక్షి): ఎట్టకేకులకు స్పీకర్ సాబ్ పంట రుణం మాఫీ సొమ్ము వాపస్ కాబోతుంది. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అందలేదు. కానీ స్పీకర్ సాబ్ కు నిబంధనలకు వ్యతిరేకంగా రుణమాఫీ జరిగిందంటూ సోషల్ మీడియాలో ఆడియో వైరల్ అయింది. ఈ విషయమై తెలంగాణ శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించారు. ఈ విషయమై జిల్లా ఉన్న అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వము నుంచి సొమ్ము పొందుతున్న వ్యక్తులు ఎవ్వరైనా సరే రుణ మాఫీ కిందికి వర్తించారని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతిగా పదవిలో ఉన్నందున ఆయన నెలసరి జీతం పొందుతున్న కారణంగా ఆయన పొలానికి వర్తింప చేసిన రుణ మాఫీకి ప్రాధాన్యత సంతరించుకుంది. విషయమై ప్రతిపక్ష పార్టీలు గందరగోళ పరిస్థితికి దారి తీసే అవకాశం ఉందన్న దీనిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తుంది ఈ మేరకు వ్యవసాయ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. వికారాబాద్ జిల్లాలో రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి బ్యాంకు ఖాతా నెంబర్ కు రైతు రుణమాఫీ పథకం క్రింద 1,50,863 రూపాయలు పొరపాటున జమ చేయబడినవని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. డి సి సి బి బ్యాంకు, తాండూర్, వారి టెక్నికల్ సమస్య వలన ఈ అమౌంట్ గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతాలోకి జమ అయినది. ఈ విషయంపై స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందిస్తూ నా బ్యాంకు అకౌంట్ కు పొరపాటున వచ్చిన రూపాయలను తిరిగి అదే బ్యాంక్ ద్వారా ప్రభుత్వానికి వాపసు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# అయ్యో పాపం అమ్మ..

- పట్టించుకోని కన్నకొడుకు....
- చెట్టు కింద పడుకుంటున్న కన్న తల్లి





**ములుగు బ్యూరో, ఆగస్టు21 (జనం సాక్షి):** ములుగు మండలం బండారు పల్లి గ్రామానికి చెందిన కత్తి గట్టక్క అనే వృద్ధురాలు వయస్సు (80 సం.రాలు) అనే వృద్ధురాలకు ఒక కుమారుడు నాలుగురు కుమార్తెలు ఉన్నారు దీంతో ఆమెకు ఉండబడిన ఆస్తి మొత్తం ఒక ఎకరం 10 గుంటల భూమి నివాసముండే ఇల్లు ఇంటి స్థలం ప్లాటు,కులం లో ఆమె భర్త సంపాదించిన కుల కట్టడిలో ఉన్న నాలుగు లక్షల రూపాయలు ఉండగా తన సొంత కుమారుడైన వ్యక్తి తల్లికి ఇల్లు లేదు నీకు ఆస్తి లేదు ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకోమంటూ 80 సంవత్సరాల వృద్ధురాలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్న ఆ వృద్ధురాలు అన్న పానీయాలు లేక జీవనం సాగిస్తుంది అయ్యో పాపం ఆ వృద్ధురాలు కాలుజారి కుడికాలు పక్కటేముక్కలు విరిగి అవస్థలు పడుతున్న కన్న కుమారుడే కసాయిగా మారాడు దీంతో గ్రామస్తులు ఆ వృద్ధురాలని చెట్టు కింద ఉండడం చూసి పలువురు కంటతడి పెడుతున్నారు.ఏది ఏమైనా ఆస్తి ఉన్నప్పటికీ తన బాగోగులు చూసుకునే కొడుకు కాదనటుండడం తో చెట్టు కిందనే బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తుంది దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఆ వృద్ధురాలని తాను ఇంట్లో నివసించే విధంగా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని ఆ వృద్ధురాలు వేరుకుంటుంది. కన్న కుమారుడు అతని భర్త ఆ వృద్ధురాలని నానా హింసలు పెడుతూ కొడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని నలుగురు అక్క చెల్లెలు జనం సాక్షి దినపత్రిక కు తెలిపారు.ఆ వృద్ధురాలకు అధికారులు సహాయ సహకారాలు చేరాలని కోరుకుంటున్నారు.

# ఏఐటీయూసీ నుంచి మడ్డి ఎల్లయ్యను తొలగించండి

- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రీజియన్ కమిటీ వెంగళ కనకయ్య మీర్జా ఫయాజ్ బేగ్

(ప్రత్యేక ప్రతినిధి, జనం సాక్షి)

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం కార్మికులు ఒకటిగా నిలబడి ఏఐటీయూసీని గెలిపిస్తే కార్మికులపై,కార్మిక సోదరి మీద దాడి చేయడం శోచనీయం అని ఒక సంయుక్త ప్రకటనలో సింగరేణి ఉద్యోగుల సంఘం రిజనల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వెంగళ కనకయ్య, మీర్జా ఫయాజ్ బేగ్ లు ఆరోపించారు. వారి ప్రకటన పాఠం ఇలా ఉంది. దళిత మహిళ ఆయన జనగామ స్వప్న పై దాడి చేయడం అంటేనే కార్మిక సోదరి అనే విషయాన్ని పక్కన పెట్టి ఒక నియంత వలె రాత్రి ఆమెపై దాడి చేయడం అంటేనే నాయకత్వ లక్షణాలను మర్చి వీధి పోకిరీల వలె తన నిజస్వరూపాన్ని చలాయించడం నాయకత్వం లక్షణం కాదు కాబట్టి వెంటనే ఏఐటియుసి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తా ఉన్నాము దళిత మహిళ పై జరిగిన దాడి సభ్య సమాజం తలదించుకునే విధంగా పురుషాధిక్యత జులముతో చేయి చేసుకున్నందుకు అదేవిధంగా దళిత మహిళ ను కించపరిచిన అందుకు అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఇలాంటి చర్యలు సింగరేణిలో పునరావృతం కాకుండా చూడా లని కోరుతున్నాం సింగరేణిలో పైరవీలకు తావు లేకుండా చూడాల్సిన సింగరేణి యాజమాన్యం కార్మికులను డిప్యూటేషన్ పేర్లతో గుర్తింపు కార్మిక సంఘానికి వైరవికారిగా చెలాయించే విధానం స్వస్తి చెప్పుటకు సింగరేణి యాజమాన్యం డిప్యూటేషన్లు రద్దుచేసి న్యాయబద్ధంగా సీనియర్లకు రావలసిన గ్రేడ్లను కేటాయించి భర్తీ చేయాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నాం పైరవీలను స్వస్తి పలికి నేరుగా కార్మికులతో మాట్లాడి వారి కష్టనష్టాలను దృష్టిలో పెట్టుకొని వాళ్లకు అవకాశం కల్పించుటకు యాజమాన్యం తోడ్పాటున అందించాలని కోరుతున్నామని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీరాంసాగర్‌కు భారీ వరద

**నిజామాబాద్, ఆగస్ట్21 (జనంసాక్షి):** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్ట్ జలకళను సంతరించుకుంటున్నాయి. తాజాగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి వరద కొనసాగుతున్నది. ప్రాజెక్ట్‌లోకి 10,591 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. కాకతీయ కాలువ ద్వారా 2,465 క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం1082 అడుగులు ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సమార్థ్యం 80.5 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 50.70 టీఎంసీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## వ్యాయామం చేస్తుండగా గుండెపోటు

- ఎఎస్ఐ దత్తాద్రి హఠాన్మరణం

**నిజామాబాద్, ఆగస్ట్ 21 (జనంసాక్షి) :** నిజామాబాద్‌లో ఏఎస్ఐ గుండెపోటుతో మృతిచెందారు. ఒకటో పట్టణ ఠాణాలో ఏఎస్‌గా పనిచేస్తున్న దత్తాద్రి (56) బుధవారం ఉదయం ఇంట్లో వ్యాయామం చేస్తుండగా కుప్పకూలిపోయారు. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దత్తాద్రి గత రెండేళ్లుగా నిజామాబాద్ ఒకటో పట్టణ ఠాణాలో విధులు నిర్వహిస్తున్నారు. ఆర్మూర్‌కు చెందిన ఆయన.. గత 20 ఏళ్లుగా నిజామాబాద్‌లోని గాయత్రి నగర్‌లో నివాసముంటున్నారు.

# అధికారం పోయాక సోయిలేని మాటలు



- నేను చట్టాన్ని ఉల్లంఘించలేదు
- చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్, ఆగస్టు 21 (జనం సాక్షి) :** పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ ప్రోత్సాహంతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దమ్ముంటే నిరూపించాలని కేసీఆర్ కేటీఆర్ లకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సవాల్ విసిరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఏర్పాటు చేస్తే తన కుటుంబ పాలనతో తెలంగాణను దోచుకున్నారని ప్రతి నిత్యము చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న కేసీఆర్ కేటీఆర్ లను వారు అధికారంలో ఉన్నప్పుడు ఎత్తి చూపిన వ్యక్తిని నేనేనని నేనెప్పుడూ చట్టానికి లోబడి ఉంటానని మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టి బదనాం చేశారని అయినా ఏ ఒక్కటి నిరూపించలేదని బిజెపి, బిఆర్ఎస్ ఒకటై అసెంబ్లీ ఎన్నికల్లో ఈడి రైడ్స్ చేయించి ఇప్పటివరకు నిరూపించలేకపోయారని అన్నారు. ఫామ్ హౌస్ నిర్మాణం ఎఫ్ టి ఎల్ రూల్స్ ప్రకారం 30 మీటర్ల దూరంలో నిర్మించడం జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని ఇలాంటి అసత్య ప్రచార ప్రచారాలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను, కేటీఆర్ కెసిఆర్ అధికారం కోల్పోయి ఫ్రస్టేషన్లో ఉండి తప్పుడు వార్తలు రాయిస్తున్నారని వారిపై మండిపడ్డారు.

జనంసాక్షి www.janamsakshi.org
గురువారం
22 ఆగస్ట్ 2024

# సింగరేణిలో.. మహిళలకు అవమానాలు




సింగరేణి కంపెనీలో ఉద్యోగం చేస్తున్న మహిళల కు పలు పని స్థానాల్లో కనీస మర్యాద, గౌరవం లభించడం లేదనే ఆరోపణలు సర్వత్రా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇన్వ్యాలిడేషన్, గనిలో, బయట మరణం కారణంగా పురుషులు లేని చోట మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. ఈ కారణంగా మహిళా ఉద్యోగులు పెరుగుతున్నారు. చదువుకున్న వారికి వారి విద్యార్హత ను బట్టి, ఖాళీలు ఏర్పడినపుడు, క్లరికల్, ఇంజినీర్, ఇతర వెల్ఫర్ ఆఫీసర్, అకౌంట్స్, కంప్యూటర్, ల విభాగంలో ఇలా ఉద్యోగాలు, మజ్దూర్ లుగా ఉద్యోగాలు లభిస్తున్నాయి. పలు కారణాలు, ప్రాధాన్యత, రిజర్వేషన్స్ వల్ల మహిళలకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఈ నేపథ్యం లో మొత్తానికి, మొత్తం కాదు కాని, అడపా, దడపా కొందరు నాయకులుగా చలామణి అయ్యో ఉద్యోగులే మహిళలను వేదించడం లాంటి ఆరోపణలు, పలు సంఘటనల కారణంగా వెలుగు చూసాయి. గొడవలు, క్షమాపణలు, చెప్పు దెబ్బలు లాంటి సంఘటనలు జరిగాయి. కేసులు, పిర్యాదులు, చర్యలు కూడ జరిగాయి. ఇందులో కొందరు గతం లో అధికారులు ఒకరిద్దరు ఉన్నారు. ర్యాలీలు, ధర్నాలు, బదిలీలు కూడ జరిగాయి. ఇటీవల గోదావరి ఖనిలో ఒక మహిళా కార్మికురాలు మీద ఒక యూనియన్ కు చెందిన నేత దాడి చేసిన సంఘటన జరిగింది. అతన్ని యూనియన్ నుంచి తీసేయాలని డిమాండ్ వస్తుంది. అతని ని శిక్షించాలని, దాడిలో గాయపడ్డ ఆ దళిత మహిళ పై దాడి చేసిన అతని మీద అట్రోసిటీ కేసు పెట్టాలని, హెచ్ఎమ్మెస్, ఉద్యోగుల సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆమెకు మహిళా కార్మికుల పూర్తి మద్దతు లభిస్తున్నది. సింగరేణి లో మహిళా ఉద్యోగుల ను కొందరు పోకిరి నేతల తో రక్షణ కల్పించాలని, ఆ యూనియన్స్ కోరుతున్నాయి. సింగరేణి యాజమాన్యం కూడ మహిళా ఉద్యోగుల సేఫ్టీ కోసం పక్కద్బంది చర్యలు చేపట్టాలి. ఏరియా కు ఒక మహిళా అధికారిని ఇందుకోసము ప్రత్యేకంగా నియమించాలి. మహిళా ఉద్యోగులకు ఆ అధికారిని జవాబుదారి గా చేయాలి. విషయం ఏదైనా ముందు ఆ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లే ఏర్పాట్లు, ఆమె ద్వారా వారికి ఇబ్బందులు డ్యూటీ లో ఉండగా జరుగకుండా విజిల్ ఏర్పాటు చేయాలి. యూనియన్స్ కూడ పోకిరి లీడర్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. తమ గౌరవం తో పాటు, సంస్థ గౌరవంగా మహిళా ఉద్యోగులను భావించాలి. వారు మన కంటి రెప్పలు వారిని కాపాడుకోవాలి. ఆ దిశన అందరూ పయనించాలి.

**ఎండి. మునీర్,**
**సీనియర్ జర్నలిస్ట్, 9951865223,**

# ఝార్ఖండ్‌లో కొత్త పార్టీ?



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

ఝార్ఖండ్‌లో మాజీ సీఎం చంపయ్ సోరైన్ నేత్రుత్వంలో కొత్త పార్టీ ఏర్పాటు కానున్నది. జెఎంఎం భావజాలంతోనే ఆ కొత్తపార్టీ ఉండబోతు న్నట్లు తెలుస్తున్నది. ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరైన్ ఇటీవల జైలు పాలు అయ్యోతప్పుడు సీఎం పదవికి రాజీనామా చేసి వెళ్లారు. అప్పుడే పార్టీ సీనియర్ నేత చంపయ్ సోరైన్ సీఎంగా ప్రమాణం చేశారు. ఇండియా కూటమిని రాష్ట్రంలో బలోపేతం చేయడం, బీజేపీని ఎదుర్కోవడంలో, రాష్ట్రంలో కొద్ది నెలలు మంచి పాలనను అందించడంలో మంచి మార్కులు కొట్టేసారు. జైలు నుంచి రాగానే చంపయ్ సోరైన్ రాజీనామా చేసారు, మళ్ళీ హేమంత్ సోరైన్ సీఎం అయిపోయారు. అప్పటి నుంచే చంపయ్ కొంత నారాజ్‌గా ఉంటూ వస్తూ ఇటీవలనే జెఎంఎంలో చీలికకు శ్రీకారం చుట్టారు. మహారాష్ట్ర లో మాదిరి అక్కడి సీఎం షిండే లా చంపయ్ పార్టీని చీలుస్తారని అందరూ అనుకున్నారు. చంపయ్ వెంట జెఎంఎం వదిలి ఎంతమంది వస్తారో కూడ ఇంకా క్లారిటీ లేదు. ఆదివాసీలలో మంచి పేరే ఉన్న చంపయ్ బీజేపీలకు వెళ్లే అవకాశం లేదు అంటున్నారు. బీజేపీ గతంలో కూడ ఒకటికి రెండు సార్లు ఇక్కడ ఇండియా కూటమి ప్రభుత్వం ను కూల్చే ప్రయత్నం చేసి విఫలం అయ్యింది. ప్రత్యేక ఝార్ఖండ్ రాష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో హేమంత్ సోరైన్ తండ్రి, మాజీ సీఎం సిబు సోరైన్ కీలక పాత్ర వహించారు. కొడుకు హేమంత్ సోరైన్ కు కూడ పార్టీ లో గట్టి పట్టు ఉంది.

**కొత్త పార్టీ ప్రభావం ఉంటుందా?**

కొత్తగా చంపయ్ సోరైన్ పార్టీ పెట్టినా, పంజాబ్ లో కాంగ్రెస్ వదిలి పార్టీ పెట్టి, ఎన్నికల్లో బీజేపీ తో పెట్టి, ఆ తర్వాత మాయం అయిపోయిన కెప్టెన్ అమరేందర్ సింగ్ పరిస్థితి, చంపయ్ సోరైన్ పరిస్థితి ఉంటుందని భావిస్తున్నారు. ఆరు నెలలలోపు ఝార్ఖండ్



అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ తరుణంలో జెఎంఎంలో చీలిక ప్రభావం ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. చంపయ్ సోరైన్‌ను హేమంత్ జైలు నుంచి రాగానే సీఎం పదవి నుంచి తొలగించిన తీరు, చాలా అవమానకరంగా ఉందని, చంపయ్, అందుకే పార్టీ నుంచి బయటకు వెళ్లాడని అంటున్నారు. ఒక ఉద్యమ పార్టీలో పదవుల కోసం ఇలా చీలిక ఏర్పడడం, కొత్త పార్టీ ఏర్పాటు, లేదా బీజేపీ లోకి వెళ్లడం ఖాయం అని చెబుతున్నారు. మరో వైపు బీజేపీ తమ స్వార్థం, రాజకీయాల కోసం కుటుంబం లోనూ చిచ్చు పెడుతున్నాదని సీఎం హేమంత్ సోరైన్ అంటున్నారు. బీజేపీ కుట్రలు ఈసారి సాగవనే నమ్మకంతో ఆయన ఉన్నారు.

**హేమంత్ ప్రభుత్వం కూల్చే ప్రయత్నం**

చంపయ్ వెంట ఒకరిద్దరు కూడ బయటకు వెళ్ళరు, అంటుండగా, బీజేపీ చంపయ్ పార్టీ నుంచి ఎమ్మెల్యే లను చీల్చిన సంఖ్యను బట్టి, హేమంత్ ప్రభుత్వం ను కూల్చే పనిలో, చంపయ్‌ని సీఎం చేసి వాడుకునే పనిలో బీజేపీ ఇప్పటికే పావులు కదుపుతున్నది అంటున్నారు. అదే జరిగితే ఇండియా కూటమికి ఝార్ఖండ్‌లో కొంత నష్టం జరిగే పరిస్థితి ఉంటుంది. దేశం అంతా ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన ఉన్న జమ్మూ కాశ్మీర్ సహా హర్యానా, మహారాష్ట్ర లలో ఇండియా కూటమి కి అనుకూల పరిస్థితి ఉన్నది. దీనితో ఝార్ఖండ్ క్రైసెస్‌ను కొంత తగ్గించే ప్రయత్నం ఇండియా కూటమి నేతలు రంగంలో దిగి ప్రయత్నం చేసే పరిస్థితి ఏమేరకు అనుకులుస్తుందో చూడాలి.

**బెంగాల్‌లో డాక్టర్‌పై హత్యాచారం ప్రభావం**

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఆర్‌జీ మెడికల్ కాలేజ్, హాస్పిటల్‌లో ట్రైని లేడి డాక్టర్ మీద అత్యాచారం, హత్య సంఘటన లో ఎఫ్ఐఆర్ జారీ లో గంటల జాప్యం, తల్లి, తండ్రులకు ఆమె శవంను చూపడానికి గంటల తరబడి వెయిట్ చేయించడం, ముందు ఆమె కుటుంబానికి ఆత్మహత్య అని సమాచారం ఇవ్వడం, లాంటి ఎన్నో అనుమానాలు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, డీన్ ల మీద అనుమానాలు, సిబిఐ ఈనెల 22 న సుప్రీం కోర్ట్ ముందు స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించడం, 23 న కేసు విచారణ జరుగనున్న నేపథ్యంలో, అంతా అక్కడి ఇండియా కూటమి భాగస్వామ్యం అయిన సీఎం మమత బెనర్జీ పాలనకు చుట్టుకునే పరిస్థితి పైన కూడా ఆందోళన వ్యక్తం అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం, ఆసుపత్రి వర్గాలు ఎవరినో ముఖ్యమైన వాళ్ళను కాపాడే ప్రయత్నంలో ఉన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ మెడికల్ కాలేజ్, హాస్పిటల్‌లో ఇంకా ఎన్నో తప్పుడు, అక్రమాల,కార్యకలాపాలు గత పది ఎండ్లుగా కొనసాగుతున్న ఆరోపణలు వస్తున్నాయి. సుప్రీం కోర్ట్ దీని అంతటి పైన ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 22న కోర్టులో సబ్మిట్ చేసే సిబిఐ స్టేటస్ రిపోర్ట్ ఎలా ఉంటుందో చూడాలి.




# కృత్రిమ మేధస్సు మాత్రమే.. ప్రజాస్వామిక చట్టాల అమలుకు నమ్మకోదగ్గ పరిష్కారం

తెలంగాణ ఆర్ఓఆర్ బిల్లు - 2024 ముసాయిదా కాపీని పరిశీలించిన తర్వాత, న్యాయ అధికారులతో మరియు బ్యూరోక్రాట్‌లతో వ్యక్తిగత అనుభవాలతో మరియు నాకున్న కొద్దిపాటి జ్ఞానంతో, ఈ బిల్లుపై ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించడానికి నేను ధైర్యం చేస్తున్నాను. భూధార్ ఒక అద్భుతమైన భావన. దీన్ని పరిచయం చేసిన వారిని అభినందిస్తున్నాను.


సెక్షన్ 5 (3)లో: సబ్-సెక్షన్ (1)లో పేర్కొన్న వ్యక్తి నిర్ణీత తేదీ నుండి, దరఖాస్తులతో పాటు నిర్దేశించిన విధంగా సర్వే/సబ్-డివిజన్ల మ్యాప్‌ను కూడా సమర్పించాలి.

ఇక్కడ: సర్వే/సబ్-డివిజన్ మ్యాప్‌ల కోసం ప్రిస్క్రిప్షన్ ఏమిటి? సర్వే ఎవరు నిర్వహించాలి, సబ్ డివిజన్ సర్వే మ్యాప్ ఎవరు సిద్ధం చేయాలి, ఎవరు ఆమోదించాలి? ఎవరైనా భూమిని అమ్మాలనుకుంటే/కొనాలనుకుంటే ఈ సర్వే ఎప్పుడు నిర్వహించాలి?

రాష్ట్రంలోని అన్ని పట్టా భూముల సబ్ డివిజనల్ సర్వేకు సంబంధించిన నిబంధనలను కనీసం ఒక్కసారైనా ఈ చట్టంలోనే రూపొందిస్తే మరింత మెరుగ్గా ఉంటుంది.

సెక్షన్ 8లో: సెక్షన్ 2(13)h నుండి 2(13)s వరకు 2(12)h నుండి 2(12)s లుగా భర్తీ చేయాలి. (ఇది టైపింగ్ లోపం అని నేను నమ్ముతున్నాను)

**సెక్షన్17లో** : ఏదైనా పట్టాదార్‌కు గాయం/వేధింపు/నష్టం కలిగించే దుర్మార్గపు ఉద్దేశ్యంతో ఉద్దేశపూర్వకంగా తప్పు చేసిన ఏ అధికారినైనా కఠినంగా శిక్షించేందుకు మరో నిబంధన ఉండాలి. ఇలాంటి నేరాలను ఎదుర్కోవడానికి ఇతర చర్యలు ఉన్నప్పటికీ ఏ



అధికారి కూడా పేద ప్రజలకు అనుకూలంగా పని చేయడు. న్యాయమూర్తులు వారిని BNS (లేదా పూర్వపు IPC) కింద శిక్షించడం లేదు. డిపార్ట్‌మెంటల్ సస్పెన్షన్‌లు ఇలాంటి క్రిమినల్ అధికారులకు సెలవు ఇచ్చినట్లే ఉన్నాయి. క్రిమినల్ ఆఫీసర్లు తప్పనిసరిగా సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగించబడాలి లేదా జీవితకాల కఠిన కారాగార శిక్ష లేదా అలాంటి అధికారి వలన జరిగిన నష్టాన్ని రికవరీ చేయడంతో పాటు రెండూ ఉండాలి. ఇంకా, అన్ని కేసులు మరియు అప్పీళ్లకు అన్ని అధికారులు మరియు రెవెన్యూ కోర్టుల ప్రతీ విధికి కూడా సమయ పరిమితి ఉండాలి.

అన్ని కార్యనిర్వాహక అధికారులను మానవ అధికారులకు బదులుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో భర్తీ చేస్తే ఈ చట్టం మరింత మెరుగ్గా ఉంటుంది. ఎందుకంటే మనకు అద్భుతమైన మంచి రాజ్యాంగం ఉన్నది ఇంకా అనేక అద్భుతమైన మంచి చట్టాలు ఉన్నాయి, కానీ ఇప్పటికీ ప్రజాస్వామ్య ఫలాలు పేద భారతీయులకు అందని ద్రాక్షలాగే ఉన్నాయి. కోర్టులే బడుగు బలహీన వర్గాల మధ్య కోర్టులపై అవిశ్వాసం సృష్టించాయి. అందువల్ల, ఏదైనా ప్రజాస్వామ్య చట్టానికి AI (కృత్రిమ మేధస్సు) మాత్రమే ఆశాజనక కార్యనిర్వాహక పరిష్కారం అని నేను నమ్ముతున్నాను. లంచగొండుతనం నుండి మరియు నేపోటిజం నుండి AI మాత్రమే పేద ప్రజలకు రక్షణ కల్పించగలదు. ఈ చట్టం యొక్క కీలక పాత్రదార్లు దీని గురించి శాసనసభ్యులను ఒప్పించగలిగితే నేను సంతోషిస్తాను. శాసనసభ్యులే స్వయంగా ఒప్పుకుంటే అది అంతకంటే ఎక్కువ. ఈ చట్టాన్ని ఖరారు చేసేటప్పుడు పైన పేర్కొన్న నా అభ్యంతరాలను దయచేసి పరిశీలించవలసిందిగా ఈ చట్టంలో కీలక పాత్ర పోషించేవారిని నేను అభ్యర్థిస్తున్నాను. విశ్వం యొక్క అన్ని దిశల నుండి మనకు మంచి ఆలోచనలు వచ్చుగాక.



**రాంబాబు మోకటి**
**అసిస్టెంట్ ప్రొఫెసర్, మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, 7799080866**

# సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ

కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ అకాడమీ అఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉపాధి అవకాశాలుగల వివిధ సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో ఆన్‌లైన్‌లో శిక్షణకై రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులనుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.



**కోర్సులు:** సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్. కోర్సు ఫీజులో 50% తగ్గింపు. శిక్షణ అనంతరం కేంద్రప్రభుత్వ సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడును.

సైబర్ సెక్యూరిటీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాలలో విస్తృత ఉపాధి అవకాశాలు గలవు. సైబర్ సెక్యూరిటీ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ఐటీ, సాఫ్ట్ వేర్ రంగంలో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్ మొదలగు ఉద్యోగావకాశాలు గలవు. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు

సైబర్ క్రైమ్ మ్యాగజైన్ ఆర్టికల్ ప్రకారం, బిగ్ టెక్నాలజీ, సాఫ్ట్వేర్, ఐటి కంపెనీస్ కి సైబర్ సెక్యూరిటీలో అమెరికాలో స్కిల్ కొరత ఉంది, 2025 చివరి నాటికీ సైబర్ సెక్యూరిటీలో 3.5 మిలియన్ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్ : www.nacsindia.org

ధరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేదీ: 30 /08/2024

ఇతర వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 7893141797

**విమలా రెడ్డి**
**(డైరెక్టర్) నేషనల్ అకాడమీ అఫ్ సైబర్ సెక్యూరిటీ**

# పువ్వులు



వృధతో
రాలిన పువ్వు
ముఖం వాడే
మదిలో ప్రశ్నలు
ఎన్నో
కింద పైన
ఆలోచించిన
జవాబు శూన్యం
తను
రెమ్మ రెమ్మలో
నవ్వుతూ వున్నా
ఓర్వ లేని విధి
కింద చూపే స్థానం
నేలపై వున్నా
చేతులలో
పాదాలలో నలిగి
ధూళిలో కలసే
ఆ గుండె బాధకు
జవాబుగా నిలిచే
మరి
కొన్నిటికే
దైవ ప్రాప్తం
లభించేను..

**తెలుగు శ్రీ**
**తుమ్మా రాజా**
**కోదాడ**

# ప్రభుత్వ పనితీరుపై ప్రజల దృష్టి మళ్ళితే..
# ఇన్‌స్టంట్ రాజకీయాలు పనికిరావు


**(నిన్నటి తరువాయి భాగం)**

**భారతదేశంలో ప్రజాస్వామ్యం :** భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం అతిపెద్దది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు నాంది పలికింది. ఎన్నికల ద్వారా ప్రతినిధులను ఎన్నుకోవడం కోసం, భారతదేశం లోని ప్రతి పౌరుడికి ఏ మతంతో సంబంధం లేకుండా ఎలాంటి వివక్ష లేకుండా ఓటు వేసే హక్కు ఉందని ప్రజాస్వామ్య భారతదేశం వెల్లడించింది. కులం, మతం, ప్రాంతం మరియు లింగం. భారతదేశం యొక్క ప్రజాస్వామ్య ప్రభుత్వం ఆధారపడిన సూత్రాలు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం , న్యాయం. భారతదేశంలో, రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం ఉన్నాయి అంటే అది సమాఖ్య ప్రభుత్వం. ప్రభుత్వం అంటే కేంద్రంలో ,రాష్ట్రం వరుసగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అనుసరి స్తాయి. పార్లమెంటు యొక్క రెండు సభలు - రాజ్యసభ ,లోక్‌సభ. దేశ అధ్యక్షుడిని (అధికారిక అధిపతి) రెండు ప్రభుత్వాలు అంటే కేంద్ర , రాష్ట్రాలు ఎన్నుకుంటాయి. ప్రజల ఓట్లతో తొలి ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడిందో మరింత ప్రముఖంగా చెప్పాలంటే తొలిసారి ఎన్నికలు జరిగినప్పుడేప్రజాస్వామ్య వ్యవస్థకు నాంది పలికింది. ప్రపంచ ప్రజా స్వామ్యంలో అతిపెద్ద ప్రయోగా లలో ఒకటిగా భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఎన్నికలు గుర్తించబడ్డాయి. సార్వత్రిక వయోజన ఫ్రాంచైజీ ఆధారంగా ఎన్నికలు నిర్వహించబడ్డాయి, సార్వత్రిక వయోజన ఫ్రాంచైజీ ప్రకారం, 18 సంవత్సరాలు లేదా 18 సంవత్సరాలు పైబడిన భారత పౌరులు తమ మతం, సంస్కృతి, మతం, లింగం, ప్రాంతంతో సంబంధం లేకుండా ఓటు వేయడానికి , ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి హక్కును కలిగి ఉంటారు. , మరియు కులం. ఇది భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు నాంది అయినందున, ఎన్నికల విధానం పౌరులతో పాటు దానిని నిర్వహించే వారికి కూడా కొత్తది. అక్టోబర్ 25, 1951 నుండి ఫిబ్రవరి 21, 1952 వరకు నాలుగు నెలల పాటు ఎన్నికల ప్రక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలతో పాటు 14 జాతీయ పార్టీలు (63) పోటీ చేశాయి , పలువురు అభ్యర్థులు స్వతంత్రులు. మెజారిటీ ఓట్లు , మెజారిటీ సీట్లను పొందడం ద్వారా, నేషనల్ కాంగ్రెస్ పార్టీ భారతదేశంలో మొదటిసారిగా ఎన్నికల్లో విజయం సాధించింది. భారతదేశంలో ప్రజా స్వామ్య ప్రభుత్వం యొక్క లక్షణాలు, భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రారంభం నుండి భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం యొక్క లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి.

సమిష్టి బాధ్యత:భారతదేశంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వంలో, కేంద్రం , రాష్ట్రం రెండూ, తమ తమ శాసనసభలకు మంత్రి మండలి సమిష్టిగా బాధ్యత వహిస్తాయి. ప్రభుత్వం చేసే ఏ చర్యకైనా మండలిలోని మొత్తం మంత్రులదే బాధ్యత తప్ప ఒక్క మంత్రి కూడా కాదు. మెజారిటీ నియమాలు మెజారిటీ పాలన భారత ప్రజాస్వామ్యం యొక్క ప్రధాన లక్షణాలలో ఒకటి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పార్టీకి ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు రావాలి. ఇది మెజారిటీ నియమం, దేశంలోని ప్రతి పౌరుడు పౌరుల నుండి ఎక్కువ సంఖ్యలో ఓట్లను పొందిన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి , ఆమోదించాలి.

**మైనారిటీల అభిప్రాయాలను గౌరవిస్తారు**

భారత ప్రజాస్వామ్యంలో మెజారిటీ నియమాల లక్షణం ఉన్నప్పటికీ మైనారిటీల అభిప్రాయాలు కూడా పరిగణించబడతాయి. మైనార్టీలు కూడా ఏ రంగంలోనైనా తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. భారత ప్రజాస్వామ్యం అనేది అధికార పార్టీతో పాటు ఇతర పార్టీల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకునే ప్రభుత్వ రూపం. ఇది ఒక రకంగా రాజీపడి సర్దుకుపోయే ప్రభుత్వం. స్వతంత్ర న్యాయ వ్యవస్థ స్వతంత్ర న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య ప్రభుత్వం యొక్క మరొక లక్షణం. స్వతంత్ర న్యాయవ్యవస్థ అంటే ప్రజా స్వామ్య ప్రభుత్వంలో న్యాయవ్య వస్థ శాసనసభ లేదా కార్యనిర్వా హక వ్యవస్థపై ఆధారపడవలసిన అవసరం లేదు.




**రాజకీయ సమానత్వం :** ప్రజాస్వామ్యం రాజకీయ సమానత్వంపై ఆధారపడింది, అంటే భారతదేశంలోని ప్రతి పౌరుడు చట్టం ముందు సమానం , తరగతి, మతం, కులం, జాతి, లింగం , మతంతో సంబంధం లేకుండా ఓటు వేసే హక్కును కలిగి ఉంటాడు. ప్రజాస్వామ్యం అనేది పాలక పక్షాన్ని దేశ ప్రజలచే ఎన్నుకునే ప్రభుత్వ రూపమని నిర్ధారించాలి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల పార్టీ తప్పనిసరిగా ఎన్నికల్లో మెజారిటీ ఓట్లను పొందాలి ఎన్నికలు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలలో ప్రజలు ఒక్కసారి తమ మనసును మార్చుకుంటే తిరిగి ఇనిస్టెంట్ గా ఎన్ని రాజకీయాలు చేసినా ప్రజలు మారకుండా ఉంటారు. కాబట్టి ప్రభుత్వాలు కేవలం నామమాత్రపు పరిపాలన వ్యవస్థను కొనసాగించడం, ప్రజలను మోసం చేయడం ఎన్నికలలో ఇచ్చిన హామీలను కేవలం తూతూ మంత్రంగా అమలు చేయడం రాజకీయ పార్టీలకు మంచిది కాదు. రాజకీయ పార్టీలు ఎన్నికల అప్పుడు ఊక నప్పుడు ఉపన్యాసాలు ఇచ్చి గ్యారంటీ ల పేరుతో, పథకాల పేరుతో ప్రజలను మోసం చేయలేరు. వందకు వంద శాతం ప్రజలు రాజకీయ పార్టీలను నమ్మి మోసపోతున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఒక ఉదాహరణమైన సంఘటన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో అప్పటి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్లో మూడు రాజధానులు అన్న నినాదంతో ఐదు సంవత్సరాలు పరిపాలించి అట్టడుగు వర్గాలకు ఎన్ని అభివృద్ధి పథకాలు తీసుకువచ్చిన అధికారం చేపట్టిన వెంటనే రాజధాని విషయంలో తీసుకున్న నిర్ణయం ప్రజలలో నాటుకు పోయింది కాబట్టి మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు పథకాలు నూటికి నూరు శాతం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అమలు చేయాలి తప్ప ఒకటి రెండు చేసి చేతులు దులుపుకుంటే ప్రజల దృష్టి మల్లితే చరిత్రలో చూసుకోవలసిన పరిస్థితులు దాపురిస్తాయి.

**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# తల్లిదండ్రులే.. న్యాయమూర్తులైతే?

ఈ కామాంధుల
రాబందుల రాజ్యంలో
చట్టాలు రాక్షస
రాజకీయ నాయకుల
చుట్టాలౌతున్నాయిజి
వారి అండతోనే
ఈ అకృత్యాలు...
ఈ అఘాయిత్యాలు...
మహిళలపై ఈ మానభంగాలు...
కోర్టుకేసులెందుకు ఈ
రాక్షసులకు..?
న్యాయవిచారణ ఎందుకు ఈ
నీచులకు..?

పవిత్ర దేవాలయం లాంటి
ఆసుపత్రిలో సామూహిక
అత్యాచారానికి బలై...
అతి క్రూరంగా...
అతి కిరాతకంగా...
అతి భయంకరంగా...
అనేక చిత్రహింసలకు గురిచేసి
కళ్లకు నరకాన్ని చూపించి
మానభంగం చేసి ప్రాణదేవత
ప్రాణాలనే బలి తీసుకున్న
ఆ కీచకులకు...ఏశిక్ష
విధించాలి..?
ప్రభుత్వాలు చట్టసభలే
నిర్ణయించాలి...

బాధితుల తల్లిదండ్రులే
న్యాయమూర్తులుగా...
వారి ఇల్లే ప్రజాకోర్టుగా...
వారిచ్చిందే తుదితీర్పుగా...
వారికి నచ్చిన శిక్ష విధించేలా...
ప్రజల సమక్షంలో ప్రజా కోర్టులో
బహిరంగంగా గరుడ
పురాణంలోని
శిక్షలన్ని ఏకకాలంలో అమలు
చేసేలా
తక్షణమే కొత్త చట్టాలను
చేయాలి....

సలసల కాగే నూనెలో వేసి
మలమల మాడిపోయేలా
చేయాలి...
మగతనాన్ని మంటల్లో
కాల్చివేయాలి...

ఇట్టి కామాంధుల్ని
ఒక్కసారి చంపరాదు
బాధితులు ఎంతగా నరకాన్ని
అనుభవించారో అదే నరకాన్ని
వారనుభవిస్తూ...అనుభవిస్తూ...
చేసిన నేరానికి...నీచకృత్యానికి...
పశ్చాత్తాప పడుతూ...పడుతూ...
కుమిలిపోతూ...కుమిలిపోతూ...
కుక్కచావు చావాలి...
కారణం వారిది
కుక్కజన్మ...గనుక...

**"కవిరత్న"**
**"సహస్రకవి"**
**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ ...హైదరాబాద్**
**9110 784502**

# అక్రమ మైనింగ్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం

- పథకాల అమలులో అలసత్వం తగదు
- బాధ్యతగా అధికారులు పనిచేయాలి
- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరాలి
- అక్రమాలకు తావివ్వద్దు
- జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలి
- రెండు నెలలకోసారి సమీక్షా సమావేశాలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 21(జనంసాక్షి)**

అధికారులు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటుచేసిన క్యాంటీన్‌ను రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరా మహిళా శక్తి రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లాలో ఆరు గ్యారెంటీలా అమలు, వివిధ శాఖల పనితీరుపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాలం పూర్తయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నాలుగు నెలలకి పార్లమెంట్ ఎన్నికలు రావడంతో అభివృద్ధి , సంక్షేమ పథకాల అమలులో కొంత జాప్యం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనింగ్, ఇరిగేషన్, ఎక్సైజ్, రెవిన్యూ, విద్యుత్ తదితర శాఖలకు సుపీరియల్ పవర్స్ ఇచ్చిందన్నారు. ఆయా శాఖలలో అక్రమాల కు తావు లేకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ మైనింగ్ పై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, విద్యా, వైద్యం, సీజనల్ వ్యాధులు, త్రాగునీరు, రుణమాఫీ , నూతన రుణాల పంపిణీ, చేనేత కార్మికుల సమస్యలు , గృహ జ్యోతి పథకం ఆర్టిసి విద్యాశాఖ మున్సిపల్ ఎక్సైజ్ పంచాయతీరాజ్ మిషన్ భగీరథ దేవాదాయశాఖ వనమహోత్సవం , నిమ్జ్ భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి ఏడు మాసాలు అయ్యిందని, ఏడు మాసాల నుంచి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందించాలని, అధికారులు ఆదిశగా కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన వెంటనే ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలుకు అధికారులు ప్రతి నెల లేదా రెండు నెలలకోసారి సమీక్ష నిర్వహించుకుని ప్రభుత్వం నుంచి ప్రజలకు ఏమేమి అందిస్తున్నామని, ఇంకా ఏమేమి అందించాలని శాఖల వారీగా మినిట్స్ రాసుకుని అమలు చేయాలని సూచించారు. అంతే కాకుండా అక్రమ మైనింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని దాని కోసం జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి దామోదర పేర్కొన్నారు. అక్రమ మైనింగ్ తో పాటు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పనితీరుపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

### అక్రమాలకు తావివ్వద్దు: మంత్రి కొండా

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేవాలయ భూములలో దేవాలయాల ఉపయోగపడే విధంగా అవసరమైన మొక్కలను పంపిణీ చేసి నాటించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవాదాయ శాఖకు చెందిన భూములు ఆక్రమణలకు కాకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దేవాదాయ భూములను సర్వే జరిపి హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లే బాధ్యత అధికారులదని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అర్హులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు పాటించాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోటీజీఐడీసీ చైర్మన్ నిర్మాలా జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మానిక్ రావు, సంజీవరెడ్డి, డీసీసీబీ అధ్యక్షుడు చిట్టి దేవేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేక్ అకౌంట్‌ల పట్ల జాగ్రత్త వహించండి

- అకతాయిల అటలు అరికట్టేందుకు 181,100లకు పోన్ చేయాలి
- బాల్యవివాహాలు అరికట్టేందుకు యువత ముందుకు రావి
- డిఎస్పీ బాలకృష్ణా రెడ్డి

**తాండూరు అగస్టు 21 (జనంసాక్షి)**

అకతాయిల అటలు అరికట్టేందుకు 181,100లకు పోన్ చేయాలని డిఎస్పీ బాలకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అదేశాలు మేరకు మంగళవారం తెలంగాణ రెసిడెన్షియల్ మరియు ప్రభుత్వ వసతుగృహంలో విద్యార్థిని విద్యార్థులకు నేటి సమాజంలో అపరిచిత ఫోన్ కాల్స్ మరియు ఫేక్ ఐడి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యవివాలను అరికట్టేందుకు యువత ముందుకు రావాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థు చదువుతో పాటు సమాజంలో నెలకొన్న సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.పోక్సో యాక్ట్ మరియు నిర్భయ యాక్ట్ గురించి సోషల్ మీడియా వ్యక్తిగత విషయాలు షేర్ చేసుకోవద్దని వాటి మాయలో పడొద్దన్నారు. సోషల్ మీడియా అకౌంట్స్‌ను సెప్టీగా ఉంచుకోవాలని తెలిపారు. బాల్యవివాహాలు జరుగుతుంటే 1098కి కాల్ చేయాలనీ విద్యార్థులు రక్షణ గురించి, రక్షణచట్టాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ అశోక్ కుమార్, సీటీం ఇంచార్జీ శేఖర్, మమతా పోలీస్ కళాజాత బృందం అశోక్ మరియు సిబ్బంది. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా రాక కోసం ఎదురు చూపులు

- ఫిరంగి నాలాలప్తె నిర్మాణాలు చేపట్టిన వైనం
- నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో నిలిచిపోయిన నీరు
- రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు



**శంషాబాద్, ఆగస్టు 21 (జనంసాక్షి)**

ఫిరంగి నాలాల ప్తె నిర్మాణ సంస్థలు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. ఫిరంగి నాళాలను కుదించి వాటిపై నిర్మాణాలు జరుపుతున్న పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ , మున్సిపల్ అధికారులు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శాతాంరాయి నేషనల్ హైవే 44 లో 32 ఫీట్లు గల వెడల్పులో ఫిరంగి నాలాల ద్వారా మూసిలో వర్షపు నీరు కలుస్తుంది. శాతం రాయి రెవెన్యూ పరిధి నుండి గగన్ పహాడ్, కిస్మత్పూర్, వయా వర్షపు నీరు మూసీ నదిలో కలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో నాలాలపై నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూములలో ఉన్న ఫిరంగి నాళాలప్తె నిర్మాణాలు చేపట్టారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములు చెరువులను కుంటలను ఫిరంగి నాళాలను పరిరక్షించడం కోసం కొత్తగా హైడ్రా కమిటీని ఏర్పాటు చేశారు. హైడ్రా కమిటీ దూకుడు పెంచడంతో హైదరాబాదులో అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తున్నారు. ప్రభుత్వ భూములలో చెరువులలో కుంటలలో ఫిరంగి నాళాలలో నిర్మాణాలు చేపడితే ఎంతటి వారివైన వదిలిపెట్టకుండా హైడ్రా కూల్చివేతలను వేగవంతం చేసింది. కానీ శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శాతాంరాయి రెవెన్యూ పరిధిలో 32 ఫీట్ల గల ఫిరంగి నాలాల ప్తె నిర్మాణాలు జరుపుతున్న పట్టించుకోని మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు. ఫిరంగి నాలాలు కబ్జాకు గురి కావడంతో భారీ వర్షాల నేపథ్యంలో నేషనల్ హైవే 44 సర్వీస్ రోడ్లు ఫిరంగినాళా ద్వారా వెళ్ళవలసిన నీరు రోడ్లపై నిలిచిపోయాయి. సర్వీస్ రోడ్ మధ్య నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిపోయిన వర్షపు నీరు శాతం రాయి గ్రామాల్లోకి వెళుతున్నాయి. బస్తీలలోకి మురుగు నీరు రావడంతో అక్కడ ప్రజలు డెంగు మలేరియా సీజనల్ వ్యాధులకు గురవుతున్నారు. గత సంవత్సరం కాలంలో ఫిరంగినాల ప్తె నిర్మాణాలు చేపడుతున్నారని ఎన్నో సార్లు పలు శాఖల అధికారులకు ఫిర్యాదులు చేసిన ప్రయోజనం లేదని స్థానికులు వాపోయారు. హైడ్రా ప్రభుత్వ భూములలో చెరువు కుంటలలో ఫిరంగి నాళాలపై నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిటీలో చైర్మెన్ గా ఉన్న హైడ్రా ప్తె ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాల నేపథ్యంలో గొలుసు కట్టు చెరువుల ద్వారా ఫిరంగినాలాల ద్వారా భారీ వర్షాలు పడ్డ స్థానిక గ్రామాలకు వరద రాకుండా ఫిరంగి నాళాల ద్వారా మూసిలో కలిసిపోతాయి. నేడు గొలుసు కట్టు చెరువులు ఫిరంగి నాళాలు ధ్వంసం కావడంతో స్థానిక గ్రామాల్లోకి బస్తీలోకి వర్షపు నీరు వెళుతున్నాయి. అలా వెళ్లడంతోనే అనేక అనారోగ్య సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. స్థానికులు హైడ్రా కమిటీ ఇప్పటికైనా నిర్మాణాలపై దృష్టి సారించి ఫిరంగి నాళాలను కాపాడాలన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

**డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యం**

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్ బ్యూరో, ఆగస్టు 21( జనం సాక్షి):**

జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్‌ల పరిదిలో డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై బుధవారం అవగాహన కార్యక్రమాలను నిరహహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారని అరికట్టడానికి పోలీసులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరా,వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే యువత రాబోవు రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలనుకుంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాల నిర్మూలణ కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మెదక్ జిల్లా పోలీసుల అధ్వర్యంలో డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు దూరంగా వుండాలని, మత్తు పదార్థాలు వినియోగించిన, విక్రయించిన నేరమవుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై వుందని, డ్రగ్స్ ఫ్రీ మెదక్ జిల్లా మనందరి లక్ష్యమని అన్నారు. మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకోని మత్తుకు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు, మత్తు పదార్థాలను సేవించే వారిని తక్కువ చేసి చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాల నుండి దూరం చేసేందుకు మనమందరం ప్రయత్నించాలని తెలిపారు.

## బ్రౌన్ బేర్ బేకరీపై పోలీసులకు ఫిర్యాదు

**నిబంధనలను గాలికి వదిలేసిన మల్కాజిగిరిలోని బేకరీలు**

**పట్టించుకోని జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**మల్కాజిగిరి, ఆగస్టు21(జనంసాక్షి)**



కుళ్ళిపోయిన ఆహార పదార్థాలను వినియోగదారులకు సరఫరా చేస్తున్న మల్కాజిగిరిలోని బ్రౌన్ బేర్ బేకరీ నిర్వాహకులు. బర్గర్‌లో కుళ్ళిపోయిన చికెన్ వేసి వేడి చేసి కస్టమర్లకు పంపిణీ చేస్తున్నట్టు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బేకరీలలో చిన్నపిల్లలు, యువకులు ఎక్కువగా తింటుంటారు.కానీ డబ్బుల కోసం కొంతమంది రెస్టారెంట్లు, బేకరీ లలో సరైన నాణ్యత లేని పాడై పోయిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అమ్ముతున్నారు. వీటిని పట్టించుకోవాల్సిన జిహెచ్ఎంసి అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో హెూటల్లు, బేకరీలు, రెస్టారెంట్లు వారికి నచ్చినట్లుగా నిబంధనలు గాలికి వదిలి కుళ్ళి పోయిన ఆహార పదార్థాలు ప్రజలకు అమ్ముతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో ఇటువంటి ఆహార పదార్థాలు తిన్న ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఇటువంటి హెూటల్లు, బేకరీలు, రెస్టారెంట్లపై దాడులు జరిపి వాటిని సీజ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## వైద్యులు ఉంటేనే సేవలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బంది
- చికిత్స కోసం వెళితే రోగితో వాదిస్తున్నారు
- ఉదయం నుండి ఏం చేశారు? చికిత్స కోసం ఇప్పుడు వచ్చారు అంటున్న నర్సు




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21(జనం సాక్షి):**

యాచారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. వైద్యులు ఉన్న సమయంలో రోగులు వెళితే చికిత్స చేస్తున్నారు. కానీ సాయంత్రం నాలుగు తర్వాత ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. బుధవారం రోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత యాచారం పట్టణానికి చెందిన ఒక వ్యక్తి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది రోగితో ఆరోగ్యం బాగోలేకపోతే ఉదయం నుండి ఏం పని చేశావని ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది. ఉదయం నుండి నీరసంగా ఉండటంతో సాయంత్రం నాలుగు గంటల తరువాత ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆసుపత్రి సిబ్బందితో తన ఆరోగ్య విషయాన్ని వివరించాడు. నీరసంగా ఉండటంతో తనకు సెలైన్ బాటిల్ పెట్టాలని కోరగా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మాత్రలు ఇస్తాము ఇష్టముంటే తీసుకోండి లేదంటే లేదు అన్నట్లుగా వ్యవహరించారు. ఇదే విషయాన్ని మండల వైద్యాధికారి రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లి ఫోన్ లో సంభాషించగా వైద్యాధికారితో మాట్లాడేందుకు కూడా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. చిన్న వయసులో ఉద్యోగాలు సంపాదిస్తూ, ఎంతో భవిష్యత్తు ఉన్న నర్సులు ఈ విధంగా రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చికిత్స చేయకుండా ఉండటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స తీసుకుంటే తమ ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రజలు ప్రభుత్వాసుపత్రి వైపు మొగ్గు చూపిస్తూ చికిత్స కోసం వస్తున్నారు. కానీ ఆసుపత్రి సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోగులను చిన్నచూపు చూస్తూ తమ ఇష్టానుసారంగా మాట్లాడుతూ చికిత్స పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తుంటే ఇలాంటి నిర్లక్ష్యపు వైద్య సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆసుపత్రికి చెడ్డ పేరుని తీసుకొని వస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని రోగులు మండల ప్రజలు కోరుతున్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**తాండూరు అగస్టు 21(జనంసాక్షి)**



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులు నాణ్యతాయుతంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు.బుధవారం తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, ఆంతారం గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద జరుగుతున్న వివిధ పనులను ఆకస్మి కంగా తనిఖీ చేశారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో ఒకే మరుగుదొడ్డి ఉండడం వల్ల విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని, అదనంగా మరుగుదొడ్డి నిర్మాణలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు సూచించారు. మరుగుదొడ్లకు బిగించిన ప్లైవుడ్ డోర్లను తొలగించి వాటి స్థానంలో వేరే వాటిని బిగించాలని ఆయన తెలిపారు. మరుగుదొడ్లకు నీటి సరఫరా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీలలో చేపడుతున్న పనుల్లో భాగంగా పెయింటింగ్, లైట్లు, ఫ్యానులు, బోర్డు సౌకర్యాలను కచ్చితంగా కల్పించాలని అధికారులకు సూచించారు. డిఎంఎఫ్‌టి నిధులతో వేసిన బోర్ వెల్, సీసీ రోడ్లను ఆయన పరిశీలించారు.

## పోలీసు లాఠీ ప్రతాపం.. ఆటోవాలా విలవిల

- మండిపడ్డ జనం..ఫ్రెండ్లీ అంటే ఇదేనా
- ఎన్టీఆర్ చౌరస్తాలో ఘటన

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 21 (జనం సాక్షి):**



పట్టణంలోకి ఎవరైనా వీఐపీలు వస్తే చాలు... ఎవరో ఒకరు పోలీస్ చేతుల దెబ్బలు తినవలసిందే. పోలీసులు అతి ఉత్సవం ప్రదర్శించి బూతులు తిట్టడం ఎవరో ఒకరిపై చేయి చేసుకోవడం సర్వసాధారణం అయిపోయింది. ఇలాంటి సంఘటన వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బుధవారం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్ర శాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ పట్టణంలోని మేకల గండిలో వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ కార్యక్రమానికి భూమి పూజ నిర్వహించారు. దీంతో పట్టణంలోని ప్రధాన కూడలిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాసనసభ స్పీకర్ మేకల గండి నుంచి క్యాంపు కార్యాలయానికి వెళ్ళవలసి ఉంది అదే కార్యక్రమంలో ఒక ఆటోవాలా రైతులను ఎక్కించుకొని ఎన్టీఆర్ చౌరస్తాలో రోడ్డు పక్కన ఆపి వారిని దింపేస్తున్నారు. ఇదే క్రమంలో పెట్రోల్లింగ్ లో ఉన్న పోలీసులు ఆటోవాలాపై లాఠీ ప్రయోగించారు ఆటో డ్రైవర్ ను లాఠితో బలంగా కొట్టిన కారణంగా విలవిలలాడాడు తన చెయ్యి విరిగిపోయిందని పనిచేయడంలోని లేదని రోదించాడు అలాగే లాఠితో గట్టిగా కడుపులో పొడవడంతో స్వల్ప గాయమైంది. పోలీసులు కొట్టిన లాఠి దెబ్బలకు ఆటోవాలా విలవిల రావడంతో జనం మండిపడ్డారు. కారణం లేకుండానే ఆటో డ్రైవర్ ను కొట్టడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ విషయమై పోలీసులను నిలదీయడానికి రెడీ అయ్యారు. అంతకుముందు ఆటో డ్రైవర్ కు ప్రాథమిక చికిత్స అందించడానికి ఆస్పత్రికి తరలించారు ఈ విషయమై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది ఫ్రెండ్ పోలీస్ అంటే ఇదేనా అంటూ సంఘటనచోట కొందరు ప్రశ్నించడం కనిపించింది.

## బ్లూ ప్రింట్ ప్రకారం పార్కు స్థలాన్ని కమ్యూనిటీ వాసులకే ఇవ్వాలి

**విబిసిటి గేటెడ్ కమ్యూనిటీ వాసుల ఆందోళన**

**అల్వాల్, ఆగష్టు 21 (జనంసాక్షి)**



బ్లూ ప్రింట్ ప్రకారం కేటాయించిన పార్కు స్థలాన్ని పార్కుకే విడిచి పెట్టాలని వీబిసిటీ గేటెడ్ కమ్యూనిటీ వాసులు బుధవారం ఆందోళనకు దిగారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు నిర్మాణ పనులు మొదలు పెట్టడం తో అపార్మెంట్ వాసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. మచ్చ బొల్లారంలో గల విబిసిటీ గేటెడ్ కమ్యూనిటీ 3%తీ౫% ఫేస్ లో 2018 లో ఫ్లాట్ లను కొనుగోలు చేశారు. పక్కనగల 613 గజాల స్థలాన్ని కమ్యూనిటీ అవసరాల నిమిత్తం కేటాయించారు. ఆ స్థలాన్ని బిల్డర్ సోమా జగన్ మోహన్ రెడ్డి కమ్యూనిటీ వాసుల అనుమతి లేకుండా ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ కోసం గిఫ్ట్ డీడ్ చేయడం శోచనీయమన్నారు. కాలని వాసులకు సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కమ్యూనిటీకి కేటాయించిన స్థలాన్ని గిఫ్ట్ డీడ్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. గతం లోకూడా వీబీసీసీ సంస్థ పై అపార్ట్ మెంట్ వాసులు కోర్ట్ ను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. కమ్యూనిటీ లోపల సబ్ స్టేషన్ ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 1040 ఫ్లాట్‌లకు సంబంధించిన వారి పిల్లలు ఆహ్లాదంగా గడపడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. పార్కు కోసం కేటాయించిన స్థలంలో పార్కునే ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, తమకు మోసం చేసి ఇబ్బంది పెడుతున్న బిల్డర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఉపాధ్యాయుల సంక్షేమమే తపస్ అంతిమ లక్ష్యం

### తపస్ సభ్యత్వ అభియాన్‌లో షేర్ కృష్ణారెడ్డి నరసింహ

**కృష్ణ ఆగస్టు 21 (జనం సాక్షి)**

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి వాళ్ల సంక్షేమమే అంతిమ లక్ష్యంగా కృషి చేస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ డిమాండ్ చేశారు. ఉమ్మడి మాగనూరు, కృష్ణ మండలం యందు రాంమోహన్ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ అభియాన్‌లో భాగంగా వాళ్లు ఉపాధ్యాయులను కలిసి మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు ఎన్నో సంవత్సరాలుగా అనేక చిక్కులతో ఉన్నప్పుడు అప్పటి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడ ద్వారా పరిష్కారం కోసం తపస్ చేసిన కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారీ చేసింది.కానీ అప్పటి ప్రభుత్వం తగిన చొరవ తీసుకోనందున ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు నోచుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తగు చొరవ తీసుకొని అమలు చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.పెండింగ్ లో ఉన్న డిఏ లు విడుదల చేయాలని, నూతన పీఆర్సీ ఇవ్వాలని, జీఓ 317 బాధితుల సమస్య త్వరగా పరిష్కరించాలని, ఈ సభ్యత్వంలో భాగంగా నేరడ్గం, వర్కూర్, మాగనూర్, కొత్తపల్లి, కున్సి,కృష్ణ, గుడెబల్లూరు, ముడుమాల్ బడులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ గణేష్ సింగ్, శంకరాచారి, గురు రాజారావు, సంతోషి, కిషోర్ కుమార్ తపస్ నాయకులు నరసింహ, భీంరెడ్డి, నర్సింలు, నర్మద, చంద్రశేఖర్, జమ్మన్న, బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- పిల్లలమర్రి అభివృద్ధికి 5 కోట్లు
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాష్ట్రంలో పర్యాటక రంగంతోపాటు, అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద, అత్యంత ప్రాముఖ్యత కలిగిన మహబూబ్ నగర్ పిల్లల మర్రి వృక్షాన్ని బుధవారం మంత్రి ప్రారంభించి సందర్శకులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పిల్లలమర్రిలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ టూరిజం అభివృద్ధి ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని మధ్య ఆషియా దేశాలలో సైతం పర్యాటక రంగం ద్వారా జాతీయ ఆదాయాన్ని పొందుతున్నారని, జీవన ప్రమాణాలు సైతం బాగున్నాయని, అలాంటిది ప్రత్యేకించి భారతదేశం లాంటి చారిత్రక, సాంస్కృతిక , వారసత్వ కట్టడాలు, ప్రదేశాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్న దేశంలో, తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకించి మహబూబ్ నగర్ జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వీటన్నిటి పై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందులో భాగంగా టూరిజం ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించడంతోపాటు, టూరిజంకు మార్కెట్ చేయాల్సి ఉందని అన్నారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో వారానికి ఒక రోజు కనీసం ఆహ్లాద వాతావరణాన్ని పొందాల్సి ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత పెడదారి పట్టకుండా టూరిజం ద్వారా వారికి ఉపాధి, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు మంచి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మహబూబ్ నగర్ సమీపంలోని పిల్లల మర్రి మహావృక్షం మొదలు ఎక్కడుందో ఇప్పటివరకు ఎవరూ గుర్తుపట్టలేదని అన్నారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రాంతాలలో సౌకర్యాలను కల్పిస్తామని , ముఖ్యంగా పిల్లల మర్రి వద్ద రెస్టారెంట్ ,లాండ్స్కేప్ టాయిలెట్స్, పర్యాటకులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధిలో భాగంగా మొదటి విడతన మహబూబ్ నగర్ నుండి వసతుల కల్పన కు శ్రీకారం చుట్టనున్నామని, ఇందులో భాగంగా తక్షణమే 5 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నల్లమల అభయారణ్యం, మల్లెల తీర్థం, సోమశిల, ఫర్హాబాద్ వ్యూ పాయింట్ వంటి అనేక ప్రాంతాలు ఉన్నాయని, అంతేగాక సరళా సాగర్, కోయిల్ సాగర్, మన్నెంకొండ ,కురుమూర్తి వంటి దేవాలయాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయని, వీటన్నిటిని కలిపే విధంగా టూరిజం సర్క్యూట్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వీటితోపాటు జిల్లాలో 150 కిలోమీటర్ల నిడివి కలిగిన కృష్ణ నది ఉందని, కృష్ణ జలాలలో వాటర్ స్పోర్ట్స్ తో పాటు , బోటింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి టూరిజం ద్వారా ఆదాయాన్ని పొందేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రాంతాలు చారిత్రక కట్టడాలు ఉన్నాయని రామప్ప, పాండవుల గుట్ట, గోల్కొండ కోట వంటి ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వీటన్నింటిలో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంతోపాటు, రాష్ట్రంలో టెంపుల్ టూరిజాన్ని ఎకో టూరిజాన్ని సైతం అభివృద్ధి చేస్తామని, అవసరమైతే ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో టూరిజం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని టూరిజం లో ఉన్న నిరర్థక ఆస్తులు అన్నింటిని అందుబాటులో తీసుకొస్తామని, టూరిజం ఆదాయాన్ని పెంచుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, పర్యాటకశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్, జిల్లా పర్యాటక ఇంచార్జ్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అటవీశాఖ అధికారి సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తాం

### పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు నర్సింహ రెడ్డి

**మద్దూరు ఆగస్టు 21 జనం సాక్షి**

పిఆర్‌టియుటిఎస్ సభ్యత్వ పక్షోత్సవాల్లో భాగంగా ఈరోజు జిల్లా అధ్యక్షులు నర్సింహ రెడ్డి కొత్తపల్లి మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడిజింత, భూనీడ్,కిషన్ నగర్, కొత్తపల్లి, నందిగామ,దుప్పటిగట్టు, ఉర్దూ మీడియంలలో సభ్యత్వం చేసారు. త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధింపబడతాయని ముఖ్యమంత్రి అధికారులను సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన గైడ్లైన్స్ సిద్ధం చేయాలని ఆదేశించారని, దీని ద్వారా ఉపాధ్యాయులు, జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా, ఎంఈఓలుగా, డిప్యూటీ ఈవోలుగా, డీఈవోలుగా ఏడీలుగా పదోన్నతి పొందడానికి మార్గం సుగమవుతుందని ఉపాధ్యాయుల చిరకాల కోరిక నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పంచాయతీరాజ్



ఉపాధ్యాయులతో పాటు అన్ని యాజమాన్యాల మరియు గురుకుల సొసైటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు మరియు బదిలీలు ఇప్పించిన ఘనత పిఆర్టియు టి యస్ సంఘానికి దక్కుతుందని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు కేవలం పిఆర్‌టియు సంఘంతోనే సాధ్యమవుతుందని, ఏ సమయంలోనైనా సంఘపరంగా సేవలను అందించడానికి జిల్లా శాఖ మండలంలో ముందుంటుందని ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పాటుపడే సంఘం మనదే అని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల నియామకం, ఉచిత విద్యుత్తు మరియు పెండింగ్ బిల్లుల మంజూరి విషయంలో సానుకూల నిర్ణయాన్ని తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పెండింగ్లో ఉన్న 5 డిఏ లను మరియు పిఆర్సి పై తగిన ఉత్తర్వులు త్వరలోనే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు నగదు రహిత చికిత్స అందించే విధంగా నూతన హెల్త్ స్కీమ్ త్వరలోనే ముఖ్యమంత్రి చేత ఉత్తర్వులు ఇప్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు మరియు బదిలీలు కల్పించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కొత్తపల్లి మండలం అధ్యక్షులువెంకట్ రెడ్డి, కె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, జిల్లా సహా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ లాజర్, ఆంజనేయ రెడ్డి, హన్మంతు, పిఆర్‌టియు నాయకులు సుభాస్, నర్సింహా రెడ్డి, వెంకటప్ నాయక్, ఆయా పాఠశాల ల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఊరిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళపథకం

### అసెంబ్లీ నియోజక వర్గానికి 3500..!

### కొత్త కార్డుల్లేకుండా ఎంపిక ఎలా..?

**వనపర్తి,ఆగస్టు21(జనంసాక్షి):**

పేదోడికి సొంతింటి కలను నిజం చేయడానికి ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామని ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదన్న సమాచారం వెలువడుతున్న నేపథ్యంలో దరఖాస్తుదారులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తొలి దినాల్లో తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తుల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కూడా ఉండడంతో మరింత ప్రాధాన్యత ఏర్పడింది. సొంత గ్రామాల్లో ఉన్న వారే కాకుండా సుదూర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారు సైతం ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టిస్తామని మొదటగా సొంత స్థలాలు ఉన్న ఎస్సీ ఎస్టీలకు రూ.6లక్షలు, జనరల్ క్యాటగిరీ కులాల వాళ్ళకు రూ.5లక్షలు మంజూరు చేసస్తామని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ సొంత ఇల్లు లేని వారిలో ఆశలు చిగురించాయి .6 గ్యారెంటీల లబ్ది పొందడానికి తెల్ల రేషన్ కార్డే ప్రామాణికం అయినప్పటికీ కొత్తకార్డులు ఇస్తారన్న ఆశతో అర్జీలు పెట్టుకున్నారు.కాని ఇప్పటి దాకా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనందున పేదలకు సొంత ఇల్లు కల సాకారమయ్యే సూచనలు కనిపించడం లేదు.



### ఇందిరమ్మ ఇండ్లకు 55లక్షల దరఖాస్తులు..

ప్రజా పాలన దరఖాస్తులో భాగంగా ప్రభుత్వానికి 55లక్షల ఇందిరమ్మ ఇండ్లకు అప్లికేషన్లు వచ్చాయి. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అంటూ పాలకులు ప్రకటించినందున అర్జీదారుల సంఖ్య మరింత పెరుగనుంది. దసరా నాటికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాలని భావిస్తోంది. లబ్దిదారుల ఎంపిక, ఇందుకోసం ఎన్ని నిధులు అవసరం అవుతాయి అనే విషయంపై అధికారుల కసరత్తు తుది దశకు చేరుకుంది. దీనిపై అధికారులతో మరోసారి సీఎం చర్చించి ఈ హామీని దసరా నాటికీ అమలు చేయాలని అనుకుంటున్నట్లు సమాచారం.

### నియోజక వర్గానికి 3500 ఇండ్లతో ప్రయోజనమెంత..?

ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లకు రూ. 5 లక్షల ఆర్థిక సాయంకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ స్కీమ్ కింద రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ఈ ఆర్థిక సంవత్సరంలో 4. 50లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకుంది. అయితే, వాటి పరిశీలనకు గ్రీన్ సిగ్నల్ రాగానే గ్రామ సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయన్నారు. ఇక, సొంత జాగా లేని వాళ్లకు ఇంటి స్థలంతోపాటు 5 లక్షలు.. ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల చొప్పున సర్కార్ సాయం చేయనుంది.అయితే ప్రభుత్వం నియోజక వర్గానికి 3500 మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పరిమితి విధించడం వల్ల గ్రామానికి ఎంత మందికి కేటాయిస్తారనే ప్రశ్న తలెత్తుతున్నది. అడిగిన వాళ్ళందరికి ఇండ్లు ఇప్పిస్తామని నమ్మబలికి ప్రజలతో ఓట్లు వేయించామని, తీరా ప్రభుత్వం చేసిన నిర్ణయం తమను ఆందోళనకు గురిచేస్తున్నదని అధికార కాంగ్రెస్ కు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో సగటున వందకు పైగా గ్రామ పంచాయతీలు ,నాలుగైదు మున్సిపాలిటీలు ఉన్నాయి మరి ఈ పరిస్థితుల్లో గ్రామానికి 20 ఇండ్లు కూడా వచ్చే అవకాశం ఉండదని నిరాశ, నిస్పృహలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న వేళ ఇందిరమ్మ ఇండ్లను అరకొరగా మంజూరీ చేస్తే, తేనె తుట్టను కదిలించినట్లేనని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతుండడం గమనార్హం.



## ఆయుష్ వైద్య శిబిరం విజయవంతం

### జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్

**ఉప్పునుంతల ఆగస్టు 21 (జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్రంలో బుధవారం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆయుర్వేద డిస్పెన్సరీ ఆవరణలో నేషనల్ ఆయుష్ మిషన్ తరపున జీరియాట్రిక్ వయో వృద్ధుల వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలు పైబడిన వారి ఆరోగ్య సమస్యలను పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని వారన్నారు అదేవిధంగా 100 మందికి పైగా వయోజనులు వైద్యసేవలను ఉపయోగించుకున్నారు అని వారు తెలిపారు కార్యక్రమంలో వారితోపాటు డాక్టర్ మంజుల డాక్టర్ అజహర్ అహ్మద్ ఫార్మసిస్టులు వెంకట స్వామి, గోవిందు, భాస్కర్ జహంగీర్, రహీం స్థానిక ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,ఆగస్టు21(జనంసాక్షి):**

ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని కోరుతూ రైతులకు మద్దతుగా నేడు (గురువారం) చేసే ధర్నా విజయవంతం చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన నివాసంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణ మాఫీ రైతులందరికీ చేయాలని ఉదయం 10.00గంటలకు జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 40శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ కాలేదని అన్నారు. సిఎం రుణ మాఫీ పూర్తయిందని చెబుతుంటే, మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్రప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అందరికీ వెంటనే రుణ మాఫీ చేయాలని, అప్పటిదాక ప్రభుత్వంపై పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. అగష్టు 15 వ తేదీననే రెండు లక్షల వరకు రుణ మాఫీపూర్తి చేశామని సీఎం అంటుంటే, మంత్రులు మాత్రం ఇంకా రుణ మాఫీ కార్యక్రమం



కొనసాగుతుందని చెబుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు రుణ మాఫీ అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిందని గుర్తుచేశారు. ఎన్నికలు కాగానే రుణ మాఫీ కోసం రూ.40వేల కోట్లు అవసరమని సి.ఎం చెప్పారని ,కానీ క్యాబినెట్ మాత్రం కేవలం రూ.31 వేల కోట్లకు మాత్రమే అనుమతి ఇచ్చిందన్నారు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లు కేటాయించి కేవలం 18వేల కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, కాబట్టి ధర్నా ద్వారా ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని అన్నారు.ఈ సమావేశంబీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు నాయకులు బి.లక్ష్మయ్య, విజయ్ కుమార్, రఘువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ఆంక్షలు లేకుండా అమలు చేయాలనీ ధర్నా

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రైతుల అప్పులను ఆంక్షలు లేకుండా మాఫీ చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట కోటకొండ బ్యాంకుల ముందు రైతులతో ధర్నా నిర్వహించారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నారాయణపేట కోటకొండ బ్యాంకు మేనేజర్లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు,బి నారాయణ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు విజయలక్ష్మి పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి మాట్లాడుతూ..ఒకే రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని, టెక్నికల్ ప్రాబ్లమ్స్ పరిష్కరించి రైతుల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్యాలయాలను, జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘాం కార్యదర్శి ప్రశాంత్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి బి నరసింహ,టౌన్ కార్యదర్శి కెంచనారాయణ, పార్టీ డివిజన్ నాయకులు టి రాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, జిల్లా సహాయ కార్యదర్శి హాజీ మలాంగ్,రైతు సంఘం జిల్లా నాయకులు ఏ



రాములు, మండల నాయకులు కొత్త కుంట వెంకటప్ప, కొత్త కృష్ణల, రాము, గంగప్ప, హనుమంతు, తోపాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## రైతు పండించిన పంటల వివరాలను వెంటనే నమోదు చేయాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వీపనగండ్ల, ఆగస్టు 21 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో బుధవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకస్మికంగా పర్యటించారు. వర్షాలు అధికంగా కురవడంతో భీమా కాల్వకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలుసుకున్న కలెక్టర్ కల్వరాల గ్రామం దగ్గర బీమా కాలువను పరిశీలించి భీమా కాల్వకు ప్రమాదం ఎక్కడ ఉందో తెలుసుకొని వెంటనే మరమ్మతులు చేయించాలని బీమా ఎస్.ఈ సత్య శీలా రెడ్డి తో చరవాణి ద్వారా మాట్లాడి వెంటనే మరమ్మతులు చేయాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా రైతులు పండించిన పంటలను పరిశీలించిన తర్వాత ప్రతి పంటను ఆన్లైన్లో నమోదు చేయాలని రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరించి సాంకేతికత లోపం వలన జరిగిన తప్పులను సరిచేసి పంపించాలని ఏ.డి.ఏ చంద్రశేఖర్ కు తెలిపారు. వీపనగండ్ల మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాలను కొత్తకోట కు తరలించగా ఆ పాఠశాలను తిరిగి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, మాందాపురం రాజు, మీసాల నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది, ఇన్చార్జి తహసిల్దార్ కృష్ణమూర్తి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, ఆర్.ఐ కురుమూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజన సమస్యను పరిష్కరించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 21(జనంసాక్షి)**

మండలంలోని ఏర్దనూర్, ఏర్దనూర్ తాండా, ఇప్పలగడ్డ తాండా ప్రాథమిక పాఠశాలలకు అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు సోమ శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను సందర్శించిన టీపీటీఎఫ్ నాయకుల పలు సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేశారు. కంది మండలంలోని ఇప్పలగడ్డా తండా, ఎర్దనూర్ మరియు ఎర్థనూర్ తండా ప్రాథమిక పాఠశాలలకు తప్ప అన్ని పాఠశాలలకు అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. కానీ ఈ మూడు పాఠశాలలకు ప్రస్తుతం గ్రామంలోని ఏజెన్సీలు భోజనం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. ఈ ఏజెన్సీలు ప్రస్తుతం మధ్యాహ్న భోజనం అందించుటకు నిరాకరిస్తున్నందున అక్షయ పాత్ర ద్వారా ఈ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం అందించేలా జిల్లా విద్యా శాఖ అధికారులను కోరుతున్నామని అన్నారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాలల్లో గత ప్రభుత్వ హయంలో శాంక్షన్ చేసిన పీఎస్‌హెచ్‌టం పోస్టులను పాఠశాలలకు కేటాయించి ఎస్‌జీటీ లకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని అన్నిరకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్‌రాష్ట్ర కౌన్సిలర్లు, సంజీవయ్య, కమ్రొద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ భాస్కర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జనార్ధన్, సిద్దేశ్వర్, నాయకులు యాదగిరి, నర్సింలు, వసీం తదితరులు పాల్గొన్నారు.

వి.శాంతి ప్రబోధ

చ్చో చ్చో .. పాపం. ఆ పెద్దవ్వకు చూత్తే పానం కలకల ఐయితాంది. ముత్యాలసొంటి ముగ్గురు కొడుకులని మురిసిన తల్లి గాచారం గిట్ల కాలబడే అంటూ లోనికి వెళ్ళిపోయింది యాదమ్మ. యాదమ్మ ఎప్పుడూ ఇంతే. చెప్పేదేదో సరిగ్గా చెప్పదు. చేట చీపురుతో వచ్చిన యాదమ్మను చూస్తూ సస్పెన్స్ సీరియల్‌లా కాకుండా చెప్పేదేదో సరిగ్గా చెప్పి చావొచ్చుగా కసిరింది మా అత్త గారు."ప్చ్..పాపం. ఆ తల్లి గాచారం అట్లా కాలబడ్డది. పిస్స పిస్స అయిపోయింది. కొడుకుల కోడళ్ల యాదిల ఉండరట. దిమాక్ లేని మాటలకు ఒక్క కోడలు దగ్గర రానియ్యదట. కొడుకులకు తల్లి మీద పానమున్న వాళ్ళేం జేత్తరు తల్లికి? కొడుకులు మనిషిని పెట్టి ఊర్లనే ఉంచిన్రట.



## ఆమెను చిత్తడి చేస్తున్న

# చిత్తవైకల్యం

మాధవి మేడం తల్లి పోయి అక్కకు అర్సుకుంటడట. నిన్న మాధవి మేడం తల్లికి, ఆమె అక్కకు తెచ్చుకున్నది." అంటూ వాకిలి శుభ్రం చేయడానికి వెళ్ళిపోయింది యాదమ్మ.ఆడపిల్లలు లేని ఆవిడ మాధవిని సొంత కూతురులా ప్రేమిస్తుందని తెలుసు. అప్పుడ ప్పుడు వచ్చి వెళుతుంది. ఈ రెండేళ్ల క్రితం ఆవిడ భర్త ఆక్సిడెంటులో పోయారు. ఆ సంఘటన, ఒంటరితనం ఆమెను బాగా కుంగ దీసింది. కళ్ళేదుట ఉన్న కొడుకుల్ని గుర్తించ లేకపోవడం, పేర్లు మరచిపోవడం, బాత్‌రూమ్ ఏదో, బెడ్‌రూమ్ ఏదో గుర్తించ లేకపోవడం వంటి గందరగోళ పరిస్థితి లోకి వెళ్ళింది. ఒక్కోసారి తనలో తానే ఏదేదో మాట్లాడటం చూసి కొడుకులు ఆసుపత్రిలో చూపిస్తే డిమెన్షియా అని చెప్పారని, ఆవిడ సంరక్షణ భారం మోయడానికి కొడుకులు, కోడళ్ళు చాలా ఇబ్బంది పడుతున్నారని, రోజు రోజుకి డిమెన్షియా లక్షణాలు పెరిగి అల్జీమర్స్ కూడా తోడయిందని ఈ మధ్య మాధవి బాధపడటం గుర్తొచ్చింది.అయ్యో పాపం. మా మేనత్త కూతురు వకుళ కూడా అలాగే చిత్తవైకల్యంతో బాధ పడుతున్నది. ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియదు. ఒక్కోసారి అందరిపై కోపంగా ఉంటే ఇంకోసారి ఎప్పుడో చిన్నతనంలోకి వెళ్ళిపోతుంది. ఒక్కోసారి మలమూత్రాలు వచ్చేది కూడా తెలియదు. వయసు పెరిగి మతిస్థిమితం పోయిందనుకున్నారు కానీ, అది చిత్తవైకల్యం అని తెలి సింది. పాపం దాన్ని కాపాడుకోవడానికి తిప్పలు పడ్తాంది బిడ్డ. ఉద్యోగం కూడా సెలవు పెట్టేసింది. ఇట్లాంటి వాళ్ళని చూసుకోవటం ఎంత కష్టమో? పగవాళ్ళకి కూడా ఆ కష్టం వద్దుస్వగతంలో మా అత్తగారు మాధవి వాళ్ళ పెద్దమ్మ, మా అత్తగారి కజిన్ మాత్రమేనా! మనదేశంలో 60 ఏళ్ళు పైబడిన వారిలో దాదాపు కోటి ఎనిమిది లక్షల మంది డిమెన్షియా బాధితులే. అంటే 8.44% బాధపడుతున్నారని ఓ అధ్యయనం చెబుతున్నది. డిమెన్షియా వచ్చిన వారిలో దాదాపు 60-70 శాతం మందికి అల్జీమర్స్ ఉందని చిఊూ లెక్కలు చెబుతున్నాయి. పట్టణ ప్రాంతం (5.3) కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే (8.4) ఎక్కువ అని తెలుస్తున్నది. అదే స్త్రీ పురుషులలో చూసినప్పుడు మహిళల్లో 9.0% ఉంటే పురుషుల్లో 5.8% మాత్రమే. బహుశా గతంలో కంటే ఇప్పుడు మనిషి జీవితకాలం పెరగడం, అందులోనూ పురుషుల కంటే మహిళల జీవిత కాలం మరింత ఎక్కువగా ఉండడం, మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా అనిపిస్తున్నదేమో! ఆమె మానసిక స్థితిలో మార్పు, వ్యక్తిత్వంలో మార్పు రావడం వెనుక ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్‌కి ఏమైనా సంబంధం ఉందా? జన్యుపరమైన కారణాలు ఉన్నాయేమో! అదీకాక గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టే వరకు వాడే రకరకాల మందుల ప్రభావం వంటి వాటిపై పరిశోధన అవసరం. పురుషులతో పోల్చుకున్నప్పుడు మహిళల్లో క్రమబద్ధమైన వ్యాయామం చేసే అవకాశం తక్కువ. మెదడు చురుకుగా ఉండే కార్యకలాపాలు తక్కువ, సరైన ఆహారం తక్కువ.బయటి ప్రపంచంతో సంబంధాలు తక్కువ. అవన్నీ కూడా ఆమె చిత్తవైకల్యానికి దారి తీస్తున్నాయి కావచ్చు. ఏదేమైనా చిత్తవైకల్యం పెరగడానికి, లింగ వ్యత్యాసాలకు కారణమేంటో పరిశోధనలు జరగాలి. కొత్త విశ్లేషణలు, తగిన వైద్యం అందాల్సిన అవసరం మాత్రం ఉంది.మాధవి పెద్దమ్మ విషయంలో ఆమె కొడుకులు కోడళ్లను సమాజం దోషులుగా చూస్తున్నది కానీ వాళ్ళ పరిమితులు వాళ్లవి. అత్తయ్య అన్నట్లు చిత్తవైకల్యంతో ఉన్న వారి సంరక్షణ సామాన్య విషయం కాదు. ఖరీదైనది. చిత్తవైకల్యం ఉన్న వ్యక్తుల వ్యక్తిగత సంరక్షణ అవసరం. ప్రత్యేకంగా శిక్షణ పొందిన వైద్యుడు, సామాజిక కార్యకర్త, నర్సు, సంరక్షకులు వగైరా వగైరాలతో 15 మందితో కూడిన బృందం అవసరం. ఇది మన దేశంలో సాధ్యమా? మనదేశంలో చిత్తవైకల్యంతో ఉన్న రోగులకు సహాయం అందించే ప్రభుత్వ సంస్థలున్నాయా? కేరళలో ఒక సంస్థ మినహా ఎక్కడా లేవు. మన రాష్ట్ర విషయానికి వస్తే, ప్రైవేటు వ్యక్తులు లేదా సంస్థలు నిర్వహించే డిమెన్షియా ఆశ్రమాలు లేదా కేర్ సెంటర్స్ హైదరాబాద్ నగరంలో ఉన్నాయి. నెలకు 70 వేలకు పైగా వసూలు చేసే ఆ సెంటర్స్ చేరుకో గలిగేది ఎంతమంది? ఎగువ మధ్య తరగతి, మధ్యతరగతి, అల్పా దాయ వర్గాల డిమెన్షియా బాధితులకు అందని ద్రాక్షే కదా..! మామూలు ఓల్డేజ్ హోమ్స్, నర్సు సహాయంతో ఇంటి వద్దే సంరక్షణ అందించడం ప్రభావవంతంగా ఉండదు. అందుకే ప్రైవేటు సంస్థలు డిమాండ్ చేసే మొత్తం ఎక్కువ. క్రమంగా పెరిగిపోతున్న చిత్తవైకల్యం దృష్టిలో పెట్టుకుని ఈ మానసిక స్థితిలోని వారి కోసం పసిపిల్లలకు డే కేర్ సెంటర్స్ లా డిమెన్షి యా డే కేర్ సెంటర్స్, వృద్ధాశ్రమాలు ఉన్నట్లు గా చిత్తవైకల్యంతో బాధపడే వారి సంరక్షణ కోసం ఆశ్రమాలు ప్రభుత్వం నిర్వహించాల్సిన అవసరం ఉంది. డిమెన్షియాని ఎదుర్కోవడం కోసం క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అదే విధంగా చిత్తవైకల్యం గలవారితో సంరక్షకులు ఎలా ప్రవర్తించాలో తెలిపే శిక్షణ అవసరం కూడా ఉంది.మనదేశంలో ఈ డిమెన్షియా పట్ల అవగా హన చాలా తక్కువ. ఈ సమస్య ఆరోగ్య ప్రాధా న్యతగా గుర్తించి కృషి చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై దృష్టి పెట్టి నేషనల్ డిమెన్షియా యాక్షన్ ప్లాన్ రూపొందించాలి. మారుతున్న జీవన శైలి, జీవన ప్రమాణం, సామాజిక సాంస్కృతిక పరిస్థితుల్లో మహిళను చిత్తడి చేస్తున్నది చిత్తవైకల్యం. ఆ దాడిని ఆపడం లేదా నయం చేయడం సాధ్యం కాకపోవచ్చు కానీ దానిని నెమ్మదింప చేయవచ్చు. ఆ దిశగా ప్రభుత్వ అడుగులు పడాలని కోరుకుందాం.



## అధికారం పోవడంతో ఆందోళనలో కేటిఆర్

- ఆయనకు ఆత్మన్యూనత వ్యాధి సోకింది
- ఋణమాఫీపై ఏముఖం పెట్టుకొని ధర్నాలు చేస్తున్నారు
- మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టినందుకు ఏసిపికి ఫిర్యాదు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి) :** అధికారం పోవడంతో కేటిఆర్ ఆత్మ న్యూనతతో బాధ పడుతున్నాడనీ అప్పుడప్పుడు తుపాకి రామునిలా మాట్లా డుతున్నాడని అది ఎక్కువైతే అమెరికా అధ్యక్షున్ని అవుతా నని ప్రపంచానికి రాజుని నేనే అనే ప్రమాదం ఉందని సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ...మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని అనడం అందులో భాగమే అని నరేందర్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే డిస్కో డ్యాన్సులు, బ్రేక్ డ్యాన్సులు చేసుకోండని అనడం, ఎంతో ప్రజాదరణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చీప్ ముఖ్యమంత్రి అని, కాంగ్రెస్ నాయకులు డిల్లీ గులాములు అని ఎక్స్ లో పోస్టు పెట్టడం వీటన్నిటి వల్ల ఎంతో మంది మనోభావాలు దెబ్బతిన్నాయని వెంటనే కేటిఆర్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు విషయంలో వివాదాస్పద వాఖ్యలు చేయడాన్ని ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని తరిమి కొడు తారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. పది సంవ త్సరాలు అధికారంలో ఉండి ఒకే ఒక్క సారి ఇరవై అయి దు వేల రుణమాఫీ చేసిన వాళ్ళు ఏ ముఖం పెట్టుకొని రుణమాఫీ పై ధర్నాలు చేస్తారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎండి తాజ్, సమద్ నవాబ్, కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, పోచయ్య, ఎండి చాంద్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, లయక్, రమేష్, షబానా మహమ్మద్, మెరాజ్, సుదర్శన్, శిరీష్, ప్రభాకర్, కాంతయ్య, కవిత, తిరుమల, మహాలక్ష్మి, హసీనా, జ్యోతి రెడ్డి, రజితా రెడ్డి, అష్రఫ్, ఖలీల్, రాజ్ కుమార్, పెద్దిగారి తిరుపతి, షేహెన్షా, బషీర్, జిలకర రమేష్, ఆంజనేయులు, ఇమ్రాన్, యోన, హనీఫ్, బషీర్, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- 'మన ఇసుక వాహనము' యాప్ ద్వారానే రవాణా చేయాలి
- ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన



**రాయికల్, ఆగస్టు 21(జనంసాక్షి):** రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఇసుక ట్రాక్టర్ల జె సి బి యజమానులు ఇసుక మీటింగ్ ఏర్పాటు చేసి వారికి దిశ నిర్దేశం చేశారు మండల కేంద్రంలోని పలు ఇసుక రీచ్ లో నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపణలు రావడంతో వాటిపై కఠిన చర్యలు తీసుకుంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేం కు మండల కేంద్రంలో ఇసుక రవాణా చేస్తే అట్టి దానిని మన ఇసుక వాహనము యాప్ ద్వారా అప్లికేషన్ చేసు కొని ఇసుక రవాణా చేయవలసిందిగా వారు కోరారు అలా ఇసుక వాహనము ద్వారా అప్లికేషన్ లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు ఒకవేళ ఇసుక అక్రమ రవాణా చేస్తూ ట్రాక్టర్ పట్టుబడితే మొదటిసారిగా 25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు అదే టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే ఒక లక్ష రూపాయలు జరిమానా విధించబడును అని తెలియజేశారు ఒకవేళ జరిమానా విధించబడిన ట్రాక్టర్లు, టిప్పర్లు రెండవసారి అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే అట్టి వాహ నమును సీజ్ చేసి సంబంధిత ఆర్టీవో అధికారులకు అప్పజెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ త్రవ్వకాలు జరిపుతూ జే సీ బి లు పట్టుబడితే మొద టిసారి రెండు లక్షల రూపాయల జరిమానా తదుపరి వాహనం సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు మన ఇసుక వాహనము ద్వారా దరఖాస్తు చేసుకొని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు మరియు టిప్పర్ల యజమానులకు సాయంత్రం 6 గంటలలోపు మాత్రమే ఇసుక రవాణా చేయుటకు అనుమతులు ఉన్నాయని ఒకవేళ సాయంత్రం 6 గంటల తరువాత ఇసుక రవాణా చేస్తే అట్టివాహనములను పట్టుకొని వాటికి కూడా జరిమానా విధించబడును అని హెచ్చరించారు రాయికల్ మండలంలోని ఇటిక్యాల, జగన్నాథ్ పూర్ గ్రామాలలోని ఇసుక రీచులలో ఇసుక లభ్యత లేనందున సంబంధిత మైనింగ్ అధికారులకు వేరే చోట ఇసుక లభ్యత ఉన్న ప్రదేశాలను గుర్తించి ప్రభుత్వానికి తెలియజేయాలని వారు కోరారు.




## హెల్త్ క్యాంపులు

**జమ్మికుంట, ఆగస్టు 21 (జనం సాక్షి)** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామములో డాక్టర్ హిమభిందు , జమ్మికుంట 5వ వార్డులో డాక్టర్ చందన ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ వైద్య శిబిరములు నిర్వహించడం జరిగినది. వెంకటేశ్వర్లపల్లి గ్రామములో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అదేవిదంగా జమ్మికుంట 5వ వా ర్డులో ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి వారి నుండి రక్త పూతల నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించనైనది. అలాగే గ్రామస్తులకి సీజనల్ వ్యాధుల గురించి, రక్త హీనత గురించి, ఫోషకాహారం గురించి వ్యక్తి గత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి డాక్టర్ హిమబిందు, డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగాహన కల్పించినారు. డాక్టర్ హిమబిందు, డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్స్ సదానందం, రత్నకుమారి, 5వ వార్డ్ కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్, ఏఎన్ఎం రజిత, ఆశాలు సువర్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు కాశ్మీర్ ఎన్నికల బాధ్యతలు

జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమిం చారని.. నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మాధవ్ 2014-20 కాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూ కశ్మీర్, అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల రాజకీయ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనది. సెప్టెం బర్ 26, 2020న పునర్వ్యవస్థీకరణలో భాగంగా బీజేపీ ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించింది.

## ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా రాకెట్ల వర్షం

ఇటీవల వైమానిక దాడులు జరిపింది. ఇందుకు ప్రతీకారంగానే రాకెట్లతో దాడులు చేసినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. మంగళవారం ఒక్కరోజే 200 రాకెట్లతో దాడి చేశామని తెలిపింది. ఇలా దాదాపు 10నెలలుగా ఇరుపక్షాల మధ్య జరుగుతోన్న దాడుల్లో 500 మంది లెబనాన్ వాసులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. వీరిలో ఎక్కువమంది మిలిటెంట్లు ఉండగా.. 100 మందికిపైగా సామాన్య పౌరులు, 23 మంది సైనికులు ఉన్నారు.మరోవైపు ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ కోసం యత్నిస్తోన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చేపట్టిన ఈజిప్టు పర్యటన ముగిసింది. కాల్పుల విరమణ, బందీల విడుదలకు అడ్డంకిగా మారిన విభేదాలను పరిష్కరించుకునే ఒక ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ఆమోదం తెలిపిందని, హమాస్ కూడా దీనికి సమ్మతి తెలపాలని ఆయన కోరారు. కానీ, ఇజ్రాయెల్ కొత్త డిమాండ్లపై హమాస్ విమర్శలు గుప్పించింది.




## స్థానికులకు పని కల్పించాలి

- కార్మిక నాయకుడు కోడం రమణ

**సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి):** సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమలలో స్థానిక నేత కార్మికులకు పని కల్పించాలని, వలస కార్మికులను పనిలో పెట్టుకుని స్థానిక కార్మికుల ఉపాధి దెబ్బతీస్తున్న యజమానులపై చేనేత జౌళి శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా పవర్ లూం వర్కర్స్ యూనియన్ నాయకులు మూషం రమేష్, కోడం రమణలు కోరారు. సిరిసిల్ల చేనేత జౌళి శాఖ అధికారి ఏడి సాగర్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కార్మికులకు పని కల్పించని యజమానులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వకుండా బ్లాక్ లిస్టులో పెట్టి విద్యుత్ ఇతర సబ్సిడీలను తొలగించి ప్రభుత్వపరంగా ఎలాంటి లబ్ధి చేకూర్చవద్దని కోరారు. కార్యక్రమంలో ఎలిగేటి రాజశేఖర్ అన్నల్దాస్ గణేష్, నక్క దేవదాస్ కే రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎంపీడివో



**ముత్తారం (జనంసాక్షి):** ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో మండల అభివృద్ధి అధికా రిగా విధులు నిర్వహించిన లలిత కమాన్ పూర్ బదిలీ కాగా వారి సా ్థనంలో కమాన్ పూర్ మండలంలో అభివృద్ధి అధికారిగా విధులు నిర్వ హించిన ఏం సురేష్ ను ముత్తారం మండలానికి నియమింగా బుదవా రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు అందు బాటులో ఉంటూ విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు.

## 18 నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ముస్తాబాద్ (జనంసాక్షి):** మండల కేంద్రంలోని బిఎల్ వో లతో సమావేశంలో తహసిల్దార్ సురేష్ 18 సంవత్సరాలు నిండిన వారు క్రొత్తగా ఓటరుగా నమోదు చేయాలి, చనిపో యిన వారిని తొలగించాలి, మార్పులు చేర్పులు చేయాలి, ఇట్టి విషయములు స్పెషల్ సమ్మరి రివిజన్ యందు చేయాలి అని బిఎల్ వో లకు వివరించడము జరిగింది. బిఎల్ఓ లు మీకు ఇచ్చినటువంటి పోలింగ్ కేంద్రంలో ఉండే వీధులు నిర్వహించి పూర్తి చేయాలని తాసిల్దారులు సూచించారు డిటి భూమేష్, శ్యామ్ సదర్, వివిధ గ్రామాల బిఎల్వోలు పాల్గొన్నారు




## ఆస్పత్రి విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా తక్షణమే రిపోర్టు చేయాలి • ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ చైతన్య సదస్సు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనంసాక్షి):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో పశ్చిమ బెంగాల్ లో జరిగిన సంఘటనని దృష్టి లో ఉంచుకొని పని చేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులపై బుధవారం న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి అయిన హాజరయినారు . ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం రెండు నిమిషా లు మౌనం పాటించి ప్రారంచించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిధి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మెడికల్ స్టాఫ్ , ప్రొఫెస్సార్స్ స్వాగతం పలికారు.న్యాయ సేవాధికార సంస్థ యొక్క పని తీరుని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన ముందుగా రిపోర్ట్ చేయాలనీ కోరారు. పశ్చిమ బెంగాల్ లో జరిగిన సంఘటన లో సుప్రీమ్ కోర్ట్ సుమోట గా తీస్కొని టాస్క్ ఫోర్స్ కమిటీ ని ఏర్పాటు చేసిందన్నారు.పనిచేసే ప్రదేశాలలో రక్షణ కమిటీ ఏర్పాటు చేయాలనీ ఆసుపత్రి సూపరింటెండెంట్ కి సూచించారు అలంటి కమిటీ లకు చట్ట బద్ధత ఉంటుంది అని అన్నారు. అలాగే వైద్యులు లో మరియు ఇతర విషయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్త లు, వైద్యులకు వర్తించే చట్టాలను వివరించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు సూపరింటెండెంట్ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి రామ్ సింగ్ డిప్యూటీ సూపరింటెండెంట్ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి బన్సీలాల్ , ఆర్ ఎం ఓ యాదగిరి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి మరియు ఆఫీస్ అసిస్టెంట్ సాయి ప్రణీత్, వైద్యులు , నర్స్ లు, మెడికల్ ప్రొఫెసర్స్ ఇతరులు పాల్గొన్నారు.




## యువ న్యాయవాది మానవత్వం

ప్లేట్ లెట్స్ దానం చేసిన బోల్లె రమేష్

**రాయిక ఆగస్టు 21(జనంసాక్షి):** రాయికల్ పట్టణంలో ఒ ప్రయి వేట్ హాస్పిటల్ లో డెంగ్యూ జ్వరం తో బాధపడుతున్న సాగర్ కు రక్తకణాలు తక్కువ కావడం తో ఓ పాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం కాగా వారి కుంటింబికులు చెలిమెల మల్లేశం ను సంప్రదించగా రాయికల్ పట్టణానికి చెందిన యువ న్యాయ వాది బొల్లే రమేష్ అదే గ్రూప్ కావడం చరవని ద్వారా సంప్రదించగా వెంటనే స్పందించిమానవత్వాన్ని చాటుకున్న యువ న్యాయవాది రమేష్, సాగర్ కుటుంబ సభ్యులు రమేష్ ను అభినందించారు.

ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా

## ఆర్‌బిఐ గవర్నర్


వరుసగా రెండోసారి ఎంపికైన శక్తికాంత్‌దాస్

అభినందించిన ప్రధాని మోదీ

చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్‌జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్రస్థానం దక్కింది. గ్లోబల్ ్గ÷నాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బీఐ వెల్లడించింది. ఏ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏ? రేటింగ్ పొందిన కేంద్ర బ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామ్సన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.

## వర్గీకరణ పేరుతో దళితులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

- క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలి.
- ఎస్సీల రిజర్వేషన్లను 15 నుంచి 25 శాతానికి పెంచాలి
- మాల మహానాడు ర్యాలీ




**శంకరపట్నం ఆగస్టు 21 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో మాల మహానాడు మండలాధ్యక్షుడు కత్తెరమల్ల కిష్టస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఇచ్చిన పిలుపుమేరకు వర్గీకరణకు వ్యతిరేకంగా దేశవ్యా ప్తంగా నిర్వహిస్తున్న భారత్ బంద్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. దళితులను ఏబిసిడి వర్గీకరణ పేరుతో విడగొట్టి వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక ఎదుగుదలను తుంచి వేసే ప్రయత్నం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని అన్నారు. వర్గీకరణ పేరుతో దళితులకు అన్ని రంగాల్లో పెంచాల్సిన రిజర్వేషన్ శాతాన్ని పెంచకుండా కంటి చూపు చర్యగా వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు ద్వారా మోడీ తన ఆలోచనలను అమలయ్యే విధంగా తీర్పు వచ్చేలా ప్రోత్సహించారని అసహనం వ్యక్తం చేశారు. మాల మాదిగలు ఐక్యంగా ఉంటే రాజ్యాధి కారం వైపు దూసుకెళ్తారని విభజించు పాలించు అన్న ఆంగ్లేయుల నానుడిని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని, ఇప్పటికైనా దళితులు ఐక్యంగా ఉండి అగ్రవర్ణాలకు దీటుగా రాజకీయ సామాజిక ఆర్థిక చైతన్యం పెంపొందిం చుకోవాలని అభిలాషించారు. వర్గీకరణ పేరుతో క్రిమిలే యర్ విధానాన్ని తీసుకువచ్చి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న దళితులందర్నీ అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని,, దళితులు వారి పన్నాగలను తిప్పి కొట్టాలని పిలుపునిస్తూ భారత్ బంద్‌కు మద్దతుగా మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మాల మహానాడు మండల నాయకులు ప్రభాకర్, అనిల్, ఐలయ్య, రాజు, రమేష్, సంపత్, బక్కి అశోక్, అంజి, రాజకుమార్, సత్యనారాయణ, రమేష్, సదయ్య, జలపతి, సతీష్, కొమురయ్య, గాజుల అరుణ్, మొగురం శంకర్, మామిడి కొమురయ్య, మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా శానిటేషన్, ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రే చేయాలి
- లార్వా గుర్తించిన ఇంటిని సందర్శించిన కలెక్టర్
- డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే వివరాలను పరిశీలించిన కలెక్టర్
- రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్ నగర్, ఆగస్టు 21 (జనంసాక్షి):**
గ్రామాలలో, పట్టణాలలో సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా ఫాగింగ్, యాంటీ లార్వా స్ప్రే, శానిటేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం లింగగిరి పి హెచ్ సి, హుజుర్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణం లో జరుగుతున్న పలు మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయి. పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లింగగిరి పి హెచ్ సి పరిధిలో ఆశ కార్యకర్తలచే చేపట్టిన డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే ని, ఎ.యన్.సి. చెకప్ వివరాలను రిజిస్టర్ నందు పరిశీలించారు. అనంతరం గ్రామంలో క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా లార్వా గుర్తించిన వీరబాబు ఇంటిని సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వ్యాపించకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అలాగే పి. హెచ్. సి కి వచ్చే వారికి డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తే ర్యాపిడ్ టెస్ట్ తో పాటు ఎలిజ టెస్ట్ కొరకు టిహబ్ కి రక్త నమూనాలను పంపాలని కలెక్టర్ అన్నారు. అనంతరం హుజుర్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను సందర్శించి జ్వరంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఎలిజ టెస్ట్ కొరకు రక్త నమూనాలను టి హబ్ కి పంపించాలని, వైద్యులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎవరికైనా డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఆందోళన పడకుండా వెంటనే హాస్పిటల్ లో అడ్మిన్ అయితే వారికి మెరుగైన చికిత్స అందిస్తారని అలాగే వారి ఇంటికి పరిసరాల ప్రాంతాలలో శానిటేషన్ చేయాలని సూచించారు. అనంతరం హుజూర్ నగర్ లోని పలు వీధులలో పర్యటించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం హుజూర్ నగర్ ఆర్.డి.ఓ. కార్యాలయంలో ఆర్వో.ఎఫ్.ఆర్. ధరఖాస్తుల పై ట్రైబల్, అటవీ, రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయుటకు సరిపడు కూలీలను నియమించుకోవాలని, నిర్మాణ సామాగ్రిలో నాణ్యత పాటించాలని, పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, పనుల పురోగతిలో వేగం పెంచాలని హౌజింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్, డి.యం.హెచ్.ఓ.కోటాచలం, డిప్యూటీ డి.యం.హెచ్.ఓ.నిరంజన్, హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ సూపరిటీడెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ నాజియా, లింగగిరి పి.హెచ్.సి డాక్టర్ కళ్యాణి, డి.టి.డి.ఓ. శంకర్, తహసీల్దార్లు జ్యోతి, మంగ, సురేందర్ రెడ్డి, కమలాకర్, అటవీ శాఖ అధికారులు, హౌజింగ్ డి ఈ విజయ్ సింగ్, ఆశ కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డ ఎంపీఓ ,కార్యదర్శి

- లంచం తీసుకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- ఏసీబీ డీఎస్పి రమేష్



**ఆళ్లపల్లి, ఆగష్టు 21 (జనంసాక్షి):**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న, ఎంపీఓ బత్తిన శ్రీనివాస్, మర్కోడు కార్యదర్శి తాటి నాగరాజు మండల పరిషత్ కార్యాలయం లో 15000 లంచం తీసుకుంటుండగా పట్టుబడినట్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పి రమేష్ తెలిపారు. బుధవారం మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మర్కోడు మాజీ ఉపసర్పంచ్ కాంట్రాక్టర్ వివిధ పనుల నిమిత్తం పర్సంటేజ్ డబ్బులు ఇస్తుండగా సరైన సమాచారంతో ,అక్కడికి చేరుకోని మీడియేటర్ తో దాడులు జరిపి రెడ్డి హండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. ఎవరైన అధికారులు లంచం అడుగుతే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు సమాచారం ఇవ్వాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిబీ సిఐలు రాజ శేఖర్, మల్లేష్ ,రాజు, ఆళ్లపల్లి ఎస్సై రతీష్, ఏఎస్ఐ వెంకట్ రేడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా రక్షణలో షి టీమ్ బృందాలు

మహిళలు ఆకతాయిల వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712670235 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలి : జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండటౌన్, ఆగష్టు 21 (జనంసాక్షి):**
జిల్లాలో మహిళలను, బాలిక లను ఎవరైనా ఆకతాయిల వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం లో మహిళల భద్రతా కొరకు 8712670235 ఫోన్ నంబర్ గల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా షి టీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ ఆకతాయిల ఆట కట్టిస్తున్నారని అన్నారు. మహిళలు, విద్యార్థు నుల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగుతుందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా షిటీమ్స్ ఆధ్వర్యంలో జన సమూహాలు ఎక్కువ గా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ వద్ద నిఘా ఉంచుతూ కళాశాలల్లో పాఠశాలలో విద్యార్థినీలు, మహిళలకు అవగా హన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు. మహిళలను, యువ తులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని,మైనర్ బాలికల పై ఎవరైనా అఘా యిత్యాలు చేస్తే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరిం చారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ వారిని సంప్ర దించాలని, నేరుగా సంప్రదించలేని వారు నల్గొండ షీ టీమ్ నంబర్ 8712670235 డయల్ 100 ద్వారా పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్దతిలో, వాట్స్ అప్ లాంటి నెంబర్లకు నేరుగా పిర్యాదు చేయవచ్చునని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.

## గృహ జ్యోతి దరఖాస్తు దారులకు మరో అవకాశం..

ఎస్. భాస్కర్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ దేవరకొండ



**దేవరకొండ ఆగష్టు 21 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు దరఖాస్తులలో తప్పిదములను సరి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మరో అవకాశాన్ని దేవరకొండ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి తెలిపారు. గృహజ్యోతి దరఖాస్తుల్లో తప్పిదాలు జీరో కరెంట్ బిల్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారుల కోసం ప్రజాపాలన దరఖాస్తులను మార్పుల విధానమును తీసుకువచ్చారని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు గృహ జ్యోతి పథకం దరఖాస్తులో తప్పిదాలను పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి సవరించుకోవాలని పట్టణ ప్రజలకు సూచించారు. తెల్ల రేషన్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగి ఉండి కిరాయి ఇళ్లల్లో ఉండే వాళ్ళు కూడా, కిరాయికి ఉంటున్న కరెంట్ బిల్లును జీరో చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంఅండ్ హెచ్ఓ పుట్ల శ్రీనివాస్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 21 ( జనంసాక్షి ) :**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు సీజనల్ వ్యాధులతో గ్రామం, పట్టణం అని తేడా లేకుండా ప్రజలు మంచం పడుతున్నారని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు బెంబేలెత్తిస్తున్నా యని అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లు, కాలనీలు, మురికి కాలువలు నీటి నిల్వతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయన్నారు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శు భ్రత పాటించాలని వైద్యులకు సూచించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలతో నిత్యం ప్రజలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు ఇదే అదునుగా తీసుకున్న ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి సీజనల్ వ్యాధులను గుర్తించి నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు.

**సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు:**
సీజనల్ వ్యాధుల భయాన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్ఎంపీ డాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారు జ్వరం వస్తే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పేర్లు చెప్పి అనవసర పరీక్షలు నిర్వహించి దోపిడీకి పాల్పడుతున్నాయి సాధారణ జ్వరంతో ఆస్పత్రికి వెళ్లిన ప్రాణాంతక వ్యాధి లక్షణాలు ఉన్నాయంటూ భయాందోళనకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తప్పని పరిస్థితులలో ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ల ఆరాచకాలకు బలవుతున్నారన్నారు ప్రైవేట్ క్లినిక్ ల మోసాలపై ఆధారాలతో ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వాటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు వారి వెంట డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ రవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, సిహెచ్ఓ సుగుణబాయి, సూపర్వైజర్ రాణి, ఫార్మసిస్ట్ లక్ష్మయ్య, స్టాఫ్ నర్స్ అనసూయ, డాటా ఎంట్రీ ఆపరేటర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పదివి అంటే రబ్బర్ స్టాంప్ కాదు..

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంధానకర్తగా పనిచేయడమే గవర్నర్ బాధ్యత
- ఈ ప్రాంత వాసిగా సన్మానం పొందినందుకు ఆనందంగా ఉంది..
- ఈ ప్రాంత సమస్యలపై స్పందిస్తా..
- నరేంద్ర మోడీ నాయకత్వంలోనే గవర్నర్లకు ప్రత్యేక గుర్తింపు..
- త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి..




**తుంగతుర్తి ఆగస్టు 21 (జనంసాక్షి):**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనుసంధాన కర్తగా పనిచేయడమే గవర్నర్ బాధ్యత అని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ మేరకు ఆయనను ఘనంగా శాలువాలతో గజమాలతో సత్కరించి సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తాను ఈ ప్రాంత వాసిగా ఉన్నందుకు గర్విస్తున్నానని అన్నారు. చిన్నతనంలోనే తన తల్లిదండ్రులు తనను హైదరాబాద్కు పంపిం చారని అక్కడే చదువు పూర్తి చేసి బిజెపి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానని అన్నారు. తనను తన గ్రామ ప్రజలు ఎన్నడు కూడా రాజకీయ నాయ కుడిగా ఎమ్మెల్యేగా తనను చూడలేదని అన్నారు. గవర్నర్ బాధ్యత అంటే కేవలం మంత్రి మండలి సిఫారసు చేసిన దానిపై సంతకం పెట్టడం మాత్రమే కాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యలో ప్రజలను అనుసంధానం చేసేటటువంటి వ్యవస్థ గవర్నర్ వ్యవస్థ అని అన్నారు. గడిచిన 40 సంవత్సరాలకు పైగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర జాతీయ నాయకుల స్థాయికి ఎదిగానని తెలిపారు. గతంలో మూడుసార్లు హైదరాబాదులో ఎమ్మెల్యేగా పనిచేసినట్లు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వన ప్రస్తుతం త్రిపుర గవర్నర్ గా పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. త్రిపురలో 60 శాతం పైగా అడవులు ఉంటా యని, గ్రీన్ ఏరియా కనబడుతున్నాయి అన్నా రు. 32 శాతం ట్రావెల్స్ ఉంటారని ప్రత్యేకంగా వారికి పాఠశాలలు, ట్రైబల్స్ ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. మూడు వైపులా బంగ్లాదేశ్ ఉంటుందని, ఎల్లవేళలా వారికి మనకు ఎటువంటి ఇబ్బందులు లేకుం డా చూసుకోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ కర్తగా ఉంటూ అధికారులతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందని అన్నారు రాష్ట్రాల సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత వాసి కాబట్టి ఈ ప్రాంతానికి మొట్టమొదటిసారిగా గవర్నర్ హోదాలో వచ్చానని చాలా సంతోషంగా ఉందని మీరందరూ చూపెట్టిన ప్రేమ అనురాగాలు జీవితాంతం మర్చిపోలేని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంద్రసేనారెడ్డి తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం పనిచేశారని దాంతో ఆయన సేవలను గుర్తించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయనను గవర్నర్ పదవికి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలోనే తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని అన్నారు. ఈ ప్రాంతంలోని పేద పిల్లల కోసం కేంద్రీయ విద్యాలయాన్ని స్థాపించేందుకు కృషి చేయాలని అందుకోసం ఈ విషయాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లి కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. అంతకుముందు సిరి ఫంక్షన్ హాల్ లో పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు. డీఎస్పీ రవి. సీఐ శ్రీను నాయక్ ఎస్ఐ ఏడుకొండలు తోపాటు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు, జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ నియోజకవర్గ అధ్యక్షులు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, జిల్లా నాయకులు కాపు రవి, మండల అధ్యక్షులు గాజుల మహేందర్ వివిధ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతుల నుండి రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

**పెన్ పహాడ్ ఆగస్ట్ 21 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మూడు విడతల ల్లో చేపట్టిన రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ పథకంలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకుగాను మంగళవారం నుంచి పది రోజులపాటు అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల ద్వారా వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా ఇందులో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ కాని రైతుల నుండి దరఖాస్తులను బుధవారం మండల వ్యవసాయ అధికారి బాణోతు అనిల్ నాయక్ ఆధ్వర్యంలో ఏ ఈ ఓ లు స్వీకరించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన మూడు దఫాల జాబితాలో రుణమాఫీ కాని రైతులు వారి ఆధార్, రేషన్,పట్టా పాస్ పుస్తకం, బ్యాంకు లోన్ స్టేట్మెంట్, తదితర జిరాక్స్ ప్రతులను ప్రభుత్వం రూపొందించిన అప్లికేషన్ కు జత చేసి ఏఈఓ లకు అందజేయాలని కోరారు గత



రెండు రోజులుగా మండలంలోని 29 గ్రామాలకు చెందిన 231 మంది రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు కారింగుల గోపి, కోడి మురళి, సిహెచ్ శ్రావణి, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రస్తుత సీజనల్లో పశువులకు సోకే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

**తుంగతుర్తి ఆగస్టు 21 (జనంసాక్షి) :**
ప్రస్తుత సీజన్లో పశువులకు సీజనల్ వ్యాధుల పట్ల రైతుల అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు,. బుధవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యశాలలోని రికార్డ్స్లు, మందులను పరిశీలించి మాట్లాడారు. వచ్చేనెల సెప్టెంబరు మొదటి వారం నుంచి డిసెంబర్ చివరి వరకు పశువుల గణన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. జీవాలకు సంబంధించిన అన్ని రకాల మందులు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, పశువుల పచ్చి గడ్డి కోసం విత్తనాలు అందుబాటులో ఉండడంతో పాటు సబ్సిడీపై జొన్నలు అందజేయున్నట్లు తెలిపారు. అనంతరం తిరుమలగిరి,, పనిగిరి ,అర్వపల్లి, నూతనకల్ మండలాల్లోని పశు వైద్యశాలను సందర్శించారు . ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ రవి ప్రసాద్, సిబ్బంది మహేష్, శ్రీనివాస్ ,నరేష్ బాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



**రామన్నపేట, ఆగస్టు 21 (జనంసాక్షి) :**
పట్టణ కేంద్రంలోని స్థానిక కోర్టు ఆవరణలో మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.వృద్ధులు వృద్ధుల చట్టాలను వినియోగించుకోవాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ చందన లు అన్నారు. బుధవారంఅంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతరం జరిగిన సభలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్ అడిషనల్ జూనియర్ సివిల్ ఎస్ చందన లు మాట్లాడుతూసీనియర్ సిటిజన్ ఆక్ట్ రావడం జరిగిందని ఆ చట్టాన్ని వృద్ధులందరూ వినియోగించుకోవాలని, ఇక్కడకి వచ్చిన వృద్ధులు అందరూ కూడా మిగతా వృద్ధులకు వివరించి చెప్పాలని వారు కోరారు.తల్లిదండ్రులను పోషించని కొడుకు కూతురులను చట్టపరంగా కేసు వేసుకుని మెయింటెనెన్స్ గాని, గృహవసతి గాని, వైద్య ఖర్చులను తీసుకొనుటకు కోర్టును ఆశ్రయించి తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ సిటిజనులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ వ్యాపార కృష్ణారెడ్డి, దుశర్ల నరేంద్ర రావు, బార్ ప్రెసిడెంట్ ఎండి మజీద్ రిటైనర్ లాయర్స్ మామిడి వెంకటరెడ్డి, సత్తయ్య, డేవిడ్, జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, పాల్వంచ జగతయ్య, డేవిడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మొగులయ్య, స్వామి, కోర్టు సూపరిండెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన ఉల్లి ధర.. కిలో రూ.70..!

**న్యూఢిల్లీ, ఆగస్టు 21 (జనంసాక్షి) :** దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. గత 10 రోజుల్లో కిలో ఉల్లి రూ.30 నుంచి రూ.40 పెరిగింది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్ లో కిలో ఉల్లి రూ.60 నుంచి రూ.70 పలుకుతోంది. ఉల్లి ధర రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ అధికారులు అంచనా వేస్తున్నారు. డిమాండ్ కు తగ్గ సరఫరా లేకపోవడంతో ఉల్లి ధరలు పెరిగినట్లు చెబుతున్నారు. హైదరాబాద్ లోని మలక్ పేట ఉల్లి మార్కెట్ కు ఏపీలోని కర్నూల్ జిల్లా, మహారాష్ట్రలోని రైతులు ఉల్లి తీసుకొస్తుంటారు.



ఉల్లి సాగు తగ్గడంతోనే ధరలు పెరిగినట్లు వారు చెబుతున్నారు. తమకు కిలోకు రూ. 40 నుంచి రూ.50 పడుతుందని చెబుతున్నారు. అయితే ఈ ధర ఎప్పుడు ఉండదని.. సంవత్సరానికి ఒకటి రెండు సార్లు ఇలాంటి ధరలు ఉంటాయని పేర్కొంటున్నారు. మహారాష్ట్రలో ఉల్లిపంట దెబ్బ తినడంతో పాటు దిగుమతి కూడా తగ్గింది. కర్నూలు జిల్లాలో ఉల్లి ఎక్కువగా సాగు చేస్తుంటారు. కానీ సంవత్సరం తొమ్మిది వేల హెక్టార్లకే ఉల్లి సాగు పరిమితమైంది.

మే నెలలో క్వింటాల్ ఉల్లి ధర కనిష్ఠంగా రూ.316 ఉంటే.. గరిష్ఠంగా రూ.1,617 ఉండేది. ఇప్పుడు క్వింటాల్ రూ.4000కు పెరిగింది. సెప్టెంబరులో ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.4,500–రూ.5 వేల పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. గతంలో ఉల్లి ధరలు పెరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించింది. అయితే కొద్ది రోజుల క్రితం ఉల్లి ఎగుమతులపై నిబంధనలు సడలించింది. మరోవైపు ప్రభుత్వం వద్ద బఫర్ స్టాక్ లో కొంత భాగం విడుదల చేసే అవకాశం ఉంది. గతంలో కూడా ఉల్లి ధరలు పెరిగాయి. 2019 ఉల్లి ధర క్వింటాల్ రూ.13,010 పలికిన సందర్భాలు ఉన్నాయి.

ఉల్లి ధరలు భారీగా ఉండడంతో చాలా మంది ఉల్లి వాడకాన్ని తగ్గించారు. పానీ పూరి, మిర్చి బండి వద్ద ఉల్లిపాయ వాడకం కూడా తగ్గించారు. బిర్యానీ సెంటర్ లో కూడా సలాడ్ లో ఉల్లి తగ్గించేశారు. కొన్ని ఉల్లికి బదులుగా కీర దోస, క్యారెట్ ఇస్తున్నారు. త్వరలోనే కిలో ఉల్లి రూ.100 చేరే అవకాశం ఉంది. ఉల్లి ధర పెరిగితే ఆహార ద్రవ్యోల్బణం కూడా పెరిగే అవకాశం ఉంది.




## ఎన్ఎండీసీలో మిలియన్ టన్ను ఉత్పత్తి



హైదరాబాద్, ఆగస్టు 20 (జనంసాక్షి) : ఎన్ఎండిసి స్టీల్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) తన ఉత్పత్తి సామర్థ్యాలలో మైలురాయిని సాధించినట్లు సగర్వంగా ప్రకటించింది. ఈ అల్ట్రా–ఆధునిక, అత్యాధునిక ప్లాంట్ విజయవంతంగా మిలియన్ టన్ను హాట్ రోల్డ్ కాయిల్ (హెచ్ఆర్సీ)ని ఉత్పత్తి చేసింది. హెచ్ఆర్ కాయిల్ ఉత్పత్తిని ప్రారంభించిన మొదటి వార్షికోత్సవానికి నాలుగు రోజుల ముందు ఈ మైలురాయిని చేరుకుంది. ఈ విజయం పరిశ్రమలో అత్యంత వేగవంతమైన మరియు అత్యంత సమర్థవంతమైన ప్లాంట్‌లలో ఒకటిగా ఎన్ఎస్ఎల్ స్థానాన్ని నొక్కిచెప్పింది. దాని విశేషమైన స్ఫూర్తి, పనితీరు, అత్యాధునిక సాంకేతికత ద్వారా వర్గీకరించబడింది.

ఈ ముఖ్యమైన సాధన 2024లో ఎన్ఎస్ఎల్ మునుపటి విజయాలపై ఆధారపడింది. జూలై 21, 2024న, కంపెనీ తన బ్లాస్ట్ ఫర్నేస్ నుండి 1.5 మిలియన్ టన్ హాట్ మెటల్ ఉత్పత్తిని సాధించింది. ఆగస్ట్ 11, 2024న, ఇది స్టీల్ నుండి 1 మిలియన్ టన్ లిక్విడ్ స్టీల్‌ను ఉత్పత్తి చేసింది. మేకింగ్ షాప్ పరిశ్రమలో పనితీరు కోసం కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తూ, ఉత్పత్తి ప్రారంభించిన ఒక సంవత్సరం లోపు రెండు మైలురాళ్లను చేరుకుంది. ఈ విజయాలు కార్యాచరణ నైపుణ్యం, ఆవిష్కరణల పట్ల ఎన్ఎస్ఎల్ నిబద్ధతను హైలైట్ చేస్తాయి. ఈ అల్ట్రా–ఆధునిక 3 ఎంటీపీఏ స్టీల్ ప్లాంట్ రూ. పెట్టుబడితో ఏర్పాటు చేయబడింది. 22,900 కోట్ల గృహాలు భారతదేశంలోని అత్యంత విశాలమైన హాట్ స్ట్రిప్ మిల్స్‌లో ఒకటి, 900 ఎంఎం నుండి 1650 ఎంఎం వెడల్పు గల హెచ్ఆర్ కాయిల్స్‌ను 1 ఎంఎం నుండి 16 ఎంఎం మందంతో రోలింగ్ చేయగలవు. సీఎండీ అమితవ ముఖర్జీ ఎన్ఎండీసీ, ఎన్ఎఎల్ విజయంపై వ్యాఖ్యానిస్తూ ఎన్ఎల్ఎల్ తన ఉత్పత్తి ప్రయాణంలో ఈ ప్రారంభంలో ఈ ముఖ్యమైన మైలురాయిని చేరుకుందని పంచుకోవడానికి నేను చాలా గర్వపడుతున్నాను. మిలియన్ టన్ హాట్ రోల్డ్ కాయిల్ (హెచ్ఆర్సీ) సాధించడం) షెడ్యూల్ కంటే ముందు మా అంకితభావం, నైపుణ్యం మరియు కృషికి ఈ విజయం పీఎస్‌యూ రంగంలో కొత్త ప్రమాణాన్ని సెట్ చేయడమే కాకుండా, ఈ వేగాన్ని కొనసాగించడంపై మేము దృష్టి సారిస్తాం. నాణ్యత మరియు సమర్థతతో నాయకత్వం వహించడం కొనసాగుతుందని తెలిపారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 452 | ₹ 54 |
| వరంగల్ | ₹ 452 | ₹54 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

₹73,200 (24 క్యారెట్లు) | ₹67,100 (22 క్యారెట్లు)

చెన్నై

₹67,100 (22 క్యారెట్లు) | ₹73,200 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 92,000

# అదుపులోకి రాని బంగారం ధరలు

- యధావిధిగా ధరల పెరుగదల



**న్యూఢిల్లీ, ఆగస్ట్21 (జనంసాక్షి) :** దేశంలో బంగారం ధరలు దూసుకుపోతున్నాయి. పెరిగేప్పుడు తారాజువ్వలా పెరుగతూ..తగ్గినప్పుడు తాబేలు నడకలా తగ్గుతున్నాయి. మొత్తంగా ట్యాక్స్ తగ్గినప్పుడు అమాంతంగా తగ్గినట్లు తగ్గినా పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దీంతో బంగారం సామాన్యులకు అందుబాటులో లేదనే చెప్పాలి. ఇప్పటికే 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72వేలు దాటేసింది. అయితే గతకొన్ని రోజుల క్రితం తులం బంగారం ధర ఏకంగా రూ. 80 వేలమార్క్‌కు చేరువై దడ పుట్టిచ్చిన విషయం తెలిసిందే. ఒకానొక సమయంలో తులం బంగారం ధర రూ. లక్ష దాటడం ఖాయం అంటూ వార్తలు కూడా వచ్చాయి. అయితే దానికి భిన్నంగా బంగారం ధర క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా బుధవారం బంగారం ధరలో తగ్గుముఖం కనిపించింది. దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్ తగ్గింది. దేశరాజధాని ఢిల్లీలో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 66,7400కాగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,790వద్ద కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నైలో ఈరోజు 22 క్యారెట్ల బంగారం ధర రూ. 66,590, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640గా ఉంది. బెంగళూరు విషయానికొస్తే ఇక్కడ 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరల విషయానికొస్తే హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 66,590గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 72,640 వద్ద కొనసాగుతోంది. అలాగే విజయవాడతో పాటు విశాఖపట్నంలోనూను ఇవే ధరలు కొనసాగు తున్నాయి. ంగారం ధర తగ్గితే.. వెండి ధరలో మాత్రం పెరుగుదల కనిపించింది. బుధవారం కిలో వెండిపై రూ. 100 వరకు పెరిగింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీతో పాటు.. కోల్‌కతా, జైపూర్ వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 87,100గా ఉంది. ఇక ముంబయి, పుణెలో కూడా కిలో వెండి రూ. 87,100 వద్ద కొనసాగుతోంది. అయితే.. చెన్నైతోపాటు హైదరాబాద్, విజయవాడ, విశాఖలో కిలో వెండి ధర గరిష్ఠంగా రూ. 92,100 వద్ద కొనసాగుతోంది.




# భర్త వీర్య సేకరణకు అనుమతి

- కేరళలో అరుదైన తీర్పునిచ్చిన కోర్టు

**తిరువనంతపురం, ఆగస్ట్21 (జనంసాక్షి) :** భర్త వీర్యాన్ని భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరుచుకోవచ్చని కేరళ హైకోర్టు ఓ కేసు విచారణ సందర్భంగా సంచలన తీర్పునిచ్చింది. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తన భర్త విషయంలో ఓ భార్య అభ్యర్థన మేరకు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. కేరళలో కొన్ని రోజుల క్రితం భర్త తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. భర్త ఆరోగ్యంపట్ల కలత చెందిన భార్య.. సంతానానికీ నోచుకోలేదని బాధపడేది. ఈ క్రమంలో భర్త ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. భర్త ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన భర్త నుంచి సంతానాన్ని పొందేందుకు ఆయన వీర్య కణాలు భద్రపరచాలని ఆమె నిర్ణయించుకుంది. అయితే దానికి న్యాయస్థానం అనుమతి తప్పనిసరి అని తెలియడంతో కోర్టులో పిటిషన్ వేసింది. భార్య పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం బుధవారం తీర్పు వెలువరించింది. కేసు విచారణ సందర్భంగా భార్య మాట్లాడుతూ.. తన భర్త పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం ఆయన స్పృహలో లేరని అందుకే రాతపూర్వక సమ్మతి తీసుకురాలేదని కోర్టుకి తెలిపింది. తనకు ఇప్పటివరకు సంతానం కలగలేదని.. భవిష్యత్తులోనైనా పొందేందుకు తన భర్త వీర్యాన్ని భద్రపరచడానికి అనుమతించాలని కోర్టును కోరింది. చావుబతుకుల మధ్య ఆయన కొట్టుమిట్టాడుతున్నాడని.. ఆలస్యం చేస్తే పరిస్థితి మరింత దిగజారి అతను మరణించే ప్రమాదముందని.. వెంటనే న్యాయం చేయాలని కోర్టు ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె పిటిషన్‌పై విచారించిన జస్టిస్ వి.జి.అరుణ్‌తో కూడిన ధర్మాసనం సానుకూల తీర్పు వెలువరించింది. భర్త నుంచి వీర్యం సేకరించి, భద్రపరచడానికి వైద్యులకు అనుమతించింది. అయితే వీర్యం సేకరణ మినహా వేరే ఏదీ చేయవద్దని వైద్యులకు సూచించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

# దేశంలో జనగణనకు రంగం సిద్ధం

- వచ్చే నెలలోనే ప్రారంభించే అవకాశం

**న్యూఢిల్లీ, ఆగస్ట్21 (జనంసాక్షి) :** దేశంలో సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం. పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే.. అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడింది. అప్పటి నుంచి పలు కారణాలతో జన గణన వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే నెల నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడించాయి. జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని.. 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ అధికారులు తెలిపారు. అయితే.. దీనిపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, గణాంకాల శాఖ నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు. జనగణన, జాతీయ జనాభా నమోదు పక్రియ కోసం ఈసారి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువే. 2021–2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ఇక జన గణన ఆలస్యంపై పలువురు నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇతర గణాంక సర్వేల నాణ్యతపై ఇది ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం చాలా వాటికి 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. జనాభా విషయంలో చైనాను భారత్ అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది.

# మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్లకు గట్టి షాక్

- రాజకీయ కక్షల కోసం కోర్టులను వేదికగా చేసుకోరాదు
- ఓటుకు నోటు కేసులో ఘాటుగా స్పందించన సుప్రీం
- చంద్రబాబును కేసులో చేర్చాలన్న పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, ఆగస్ట్21 (జనంసాక్షి) :** రాజకీయ కక్షలు తీర్చుకునేందుకు కోర్టులను వేదికగా చేసుకోవడంపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణలోని ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టుకు వెళ్లిన మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణా రెడ్డికి గట్టి షాక్ తగిలింది. ఆయన వేసిన రెండు పిటిషన్లను ధర్మాసనం కొట్టేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్రపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ.. ఆళ్ల రామక్రిష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను ధర్మాసనం కొట్టేయడమే కాకుండా ఆళ్ల రామక్రిష్ణా రెడ్డిని కూడా మందలించింది. ఆ విషయంలో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించింది. ఓటుకు నోటు కేసులో వైకాపా నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో ఇప్పటికే రెండు ఛార్జిషీట్లు దాఖలయ్యాయని, జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు లేవని పేర్కొంటూ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. వాదనల సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కోర్టులను వేదిక చేసుకోవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. ఆధార రహిత అంశాలను తీసుకొచ్చి కోర్టుతో ఆటలాడుకోవద్దని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్‌కు రాజకీయాలతో ఉన్న అనుబంధంపై ఆరా తీసింది. పిటిషనర్ 2014 నుంచి ఇటీవల ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని చంద్రబాబు తరపు న్యాయవాదులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ప్రతిపక్షంలో ఉందని, పిటిషన్ దాఖలు చేసిన సమయంలో కూడా ప్రతిపక్షంలోనే ఉందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. కావాలంటే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ధర్మాసనం సూచించింది. ఓటుకు నోటు వ్యవహారంపై సుప్రీంకోర్టులో వేరే కేసులు కూడా ఉన్నాయని రామకృష్ణారెడ్డి తరఫు న్యాయవాది జాబితా ఇచ్చారు. ఆ కేసులకు, ఇప్పుడు వాదనలు జరుగుతున్న కేసులకు సంబంధం లేదని లూథ్రా తెలిపారు. కేసుల జాబితా చూశాక.. పిటిషనర్‌పై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఎన్నోసార్లు విచారణ జరిపి వాయిదా వేస్తూ వచ్చింది. తాజాగా వాటిని కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు భారీ ఊరట లభించింది.

# గజ్జల ఉదయ్ కుమార్‌కు షరతులతో బెయిల్

- వివేకా హత్య కేసులో కీలక మలుపు

**హైదరాబాద్, ఆగస్ట్21 (జనంసాక్షి) :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో అరెస్ట్ అయిన గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఉదయ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ క్రమంలో వివేకా హత్య కేసులో ఎ6 నిందితుడిగా ఉన్న ఉదయ్ కుమార్ రెడ్డికి హైకోర్టు ధర్మాసనం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతీవారం పులివెందుల పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయాలిని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. గత విచారణలో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి.. సాక్షులను ప్రభావితం చేయడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడ్డాడని తెలంగాణ హైకోర్టుకు సీబీఐ స్పష్టం చేసింది. అదీకాక ఇదే హత్య కేసులో దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సునీత తరుపు న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. ఇటువంటి పరిస్థితుల్లో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దని హైకోర్టను వైఎస్ సునీతతోపాటు సీబీఐ అభ్యర్థించింది. అలాగే ఉదయ్ కుమార్ పిటిషన్‌లో వైఎస్ సునీత రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. ఈ బెయిల్ పిటిషన్‌పై ఇరు వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇక ఈ కేసులో నిందితులు ఎ–6 ఉదయ్ కుమార్ రెడ్డికి, ఎ–7 భాస్కర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కోర్టు దృష్టికి సీబీఐ తరుపు న్యాయవాది తీసుకు వెళ్లారు. ఇప్పటికే పిటిషనర్ మూడు సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేస్తే.. న్యాయస్థానం మూడుసార్లు తిరస్కరించిందని సీబీఐ న్యాయవాది ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు విచారణలో ఉదయ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా.. వివేకా హత్య కేసులో వైఎస్ అవినాశ్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని గత ఏడాది ఏప్రిల్‌లో సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రికి ఎదురుగా జగన్ క్యాంపు కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు.. ఉదయ్‌ను కడప సెంట్రల్ జైలులోని అతిథిగృహానికి తీసుకెళ్లి.. ఆయన, తండ్రి న్యాయవాది సమక్షంలో అరెస్ట్ చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. హత్యకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయడంలో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉందని సీబీఐ పేర్కొంది.

# అభయం ఇస్తూ.. ఆశీర్వదించేలా..
# హ్యూస్టన్ హనుమత్ విగ్రహం



**హ్యూస్టన్, ఆగస్ట్21 (జనంసాక్షి) :** అమెరికాలోని హ్యూస్టన్ నగరం..దివ్య సాకేతంగా మారింది. ఆంజనేయ నామ స్మరణతో మారుమోగింది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో..హ్యూస్టన్ నగరంలోని దివ్య అష్టలక్ష్మి ఆలయంలో భవ్యమైన అభయ హనుమాన్ విగ్రహం ఆవిష్కృతమైంది. స్టాట్యూ ఆఫ్ యూనియన్‌గా వ్యవహరిస్తున్న 90 అడుగుల అభయ హనుమాన్ విగ్రహం.. అమెరికాలో మూడో అతిపెద్ద విగ్రహంగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పుడీ విగ్రహం దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఈశ్వర చైతన్యం రాముడి రూపంలో పరమాత్మగా ఆవిష్కారమైతే.. ఆ దైవీగుణ సంపన్నతను లోకానికి చాటి చెప్పడానికి హనుమంతుడు అవతరించాడని జీయర్ స్వామి ఉపదేశించారు.. వేద హృదయమై రామాయణం భాసిల్లితే.. ఆ వేద ధర్మాన్ని ప్రతిఫలింపజేయడానికి వేదమూర్తిగా వాయు పుత్రుడు వ్యక్తమయ్యాడు. ఇప్పుడు పవనసుతుడు హ్యూస్టన్ నగరంలో 90 అడుగుల మహా విగ్రహమై భాసిల్లుతున్నాడు. అగ్రరాజ్యం నుంచి సనాతన భారత ఆధ్యాత్మిక వైభవాన్ని లోకానికి చాటుతున్నాడు. హ్యూస్టన్ వేదికగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా ఆవిష్కృతమైన అభయ హనుమాన్ విగ్రహం కూడా.. చైతన్య రూపమై.. వేద హృదయమై..వేద ధర్మన్ని అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది. భక్తి భావన, కార్యసాధన, ఆత్మశోధన, నిరుపమాన స్వామి ఆరాధనలకు సాకార రూపం.. ఆంజనేయుడు! రామ కార్య నిర్వహణలో నిబద్ధతను చాటినవాడు హనుమంతుడు. సీతా శోకాన్ని నివారించి, ఆమెకు ఆనందాన్ని అందించిన ప్రసన్న మూర్తిగా ఆంజనేయుడు వర్ధిల్లాడు. భక్తి తత్పరతకు ప్రతిరూపంగా మారుతి కొలువు దీరాడు. హ్యూస్టన్ అష్టలక్ష్మి ఆలయ వేదికగా..90 అడుగుల ఎత్తులో.. యావత్ లోకానికి హనుమం తుడు అభయహస్తం ఇస్తున్నట్టుగా ఉంది ఆ దివ్య తేజస్సు! సకల గుణ సమన్వయ రూపధారిగా, అఖిల దేవతా శక్తుల ఏకీకృత వజ్రాంగ దేహుడిగా రామాయణంలో హనుమను వాల్మీకి మహర్షి దర్శించాడు. శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి అమృత హస్తాలతో లోకార్పణ కావించిన 90 అడుగుల స్టాట్యూ ఆఫ్ యూనియన్ కూడా.. యావత్ ప్రపంచాన్ని ఏకం చేసే సనాతన చైతన్యంతో.. పంచభూతాల తేజస్సుతో..భారతీయ వసుధైక కుటుంబ భావనకు ప్రతీకగా భాసిల్లుతోంది. పంచ మహా శక్తుల సమన్వయంతో ఆంజనేయుడు పరిఢవిల్లుతున్నాడు.

# అధికారుల, నాయకుల కుమ్మక్కు!



● నోటీసులు జారీ చేశామంటూ బుకాయింపు.. ● అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం..






**ఆర్మూర్, ఆగస్ట్ 21 (జనంసాక్షి):**
మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై డోంట్ కేర్ అన్నట్టు వ్యవహరిస్తుండడం అధికారుల, నాయకులు కుమ్మక్కై అండగా నిలుస్తున్నారని ఆర్మూర్ మున్సిపాలిటీ కార్యాలయం సాక్షిగా జనాలు కోడైకొస్తున్నారు.ఆర్మూర్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో అక్రమ కట్టడాలపై కూల్చివేతలతో జులుం చూపిస్తే, ఆర్మూర్ మున్సిపాలిటీ మాత్రం నాయకుల అండ, అధికారుల కుమ్మక్కుతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు, అనుమతి ఉన్న అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు పుట్టగొడుగుల నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు వాటిపై కన్నెత్తి చూడడం లేదు. ఆయా వార్డుల స్థానిక నాయకుల సిఫార్సులకు ప్రాధాన్యత ఇస్తూ అధికారులు అక్రమ నిర్మాణలను తొలగించడంలో వెనుకడుగు వేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకొస్తున్న ప్రాథమిక దశలోనే అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన అధికారులే చోద్యం చూస్తున్నారు. మున్సిపాలిటీలోని 3,9,19 వార్డులలో అక్రమ నిర్మాణాలు భారీ ఎత్తున జరుగుతున్నాయి. అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిన మున్సిపల్ అధికారులు నోటీసుల పేరుతో కాలయాపన చేస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుంది. అక్రమార్కులు ఇష్టరాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్న అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం నిద్రమత్తులో మునిగిపోతున్నారని ఆర్మూర్ మున్సిపాలిటీ పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆర్మూర్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అసలు ఉందా అనే ప్రశ్న మెదులుతోంది. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు చొరవ తీసుకొని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నిర్మాణాలు పై కఠిన చర్యలు తీసుకుంటారా అని చూడాల్సిందే.

**నోటీసులు, పెనాల్టీలతోనే సరి..**
ఎన్ఫోర్స్మెంట్ టీం పేరుతో నెల క్రితం ఐదు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్నమని మున్సిపల్ అధికారులు నానా హంగామా చేశారు. భారీ నిర్మాణాలైనా మూడు బహుళ అంతస్తులకు వరుసగా 12 లక్షలు,లక్షా నలభై వేలు, ఒక లక్ష 50వేల రూపాయలు పెనాల్టీలను విధించారు. 19 వ వార్డు మహాలక్ష్మి కాలనీలో ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పర్యవేక్షణలో వెళ్లిన రెండు బహుళ అంతస్తులకు పెనాల్టీ ఎందుకు విధించలేదని ప్రశ్నగా మారింది. అధికారులు, నాయకులు కాసుల కక్కుర్తికి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేరని ఊహాగానాలు వుపందుకున్నాయి. అంతేకాకుండా చిన్నపాటి ఇంటి నిర్మాణానికి సెట్ బ్యాక్, ఇంటి నిర్మాణం పేరు చెప్పుతో కమర్షియల్ షేడ్ల పై మున్సిపల్ అధికారుల బాధ్యతారాహిత్యం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. మామూళ్లకు అలవాటు పడి వాటిని పట్టించుకోవడంలేదని విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి.

## మెడికో విద్యార్థి ఆత్మ శాంతికై ఐఎంఏ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనం సాక్షి):**
ఈనెల 9న కొంతమంది దుండగులచే హింసించబడి హత్య చేయబడ్డ మెడికల్ వద్యార్థిని ఆత్మ శాంతికై ఐఎంఏ, కామారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నాయకులు మాట్లాడుతూ ఇప్పుడు న్యాయం జరగకపోతె ఎప్పుడు జరగదని, వెంటనే విచారణ చేసి దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా అవి పని చేయడం లేదని, ఇంకా కఠినతరమైన చట్టాలను తీసుకురావాలన్నారు. విచారణ పేరుతో జాప్యం చేయవద్దన్నారు. అనంతరం కామారెడ్డి బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్లను దేవతల తర్వాత దేవతలుగా కొలిచే ఆచారం ఉందని అలాంటి వారికి దేశంలో రక్షణ లేకుండా పోతే దేశాన్ని ఎవరు రక్షిస్తారన్నారు. అనంతరం అంబేద్కర్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు మాట్లాడుతూ పవిత్రమైన వృత్తిలో ఉన్న మహిళను హింసించి చంపడం లో ఆ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ పై సైతం అనుమానాలు ఉన్నాయనీ, ఆమె కుటుంబ సభ్యులకు ఫోంచేసి మీ అమ్మాయి ఆత్మహత్య చేసుకుందని చెప్పడంలోనే అనుమానం ఉందన్నారు.నిజమైన నిందితులకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నామన్నారు.ఆ దుండగులను బహిరంగంగా ఉరితీయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ, కార్యదర్శి డాక్టర్ అరవింద్ గౌడ్, డాక్టర్ పుట్ట మల్లికార్జున్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షుడు చింతల గోపి, జగన్నాథం క్యాతం సిద్ధ రాములు, అమృతారావు ఎస్ కే సలీం, శ్యాం గోపాల్ రావు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, బామ్ సేఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

**ఆర్మూర్, ఆగస్ట్ 21 ( జనంసాక్షి):**
ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సి,ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, శాంతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్రకో-కన్వీనర్ అంగరి ప్రదీప్, మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగ వ్యతిరేక, మనువాదా మోదీ ప్రభుత్వ తీర్పు అని మండిపడ్డారు.ఎస్సీ ఎస్టీలపై తీర్పులో పేర్కొన్న క్రిమిలేయర్ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశీలించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టుతీర్పు ముమ్మాటికీ బీజేపీ కుటిల రాజకీయాలకు నిదర్శనం అని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మనువాదా బీజేపీ ప్రభుత్వానికి మాలల సత్తాను చూపుతామన్నారు. అనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముగా ప్రభాకర్, కౌన్సిలర్ కొంతం మురళీధర్ లు మాట్లాడుతూ, రిజర్వేషన్ల వర్గీకరణ క్రిమిలేయర్ అంటూ రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రకు బీజేపీ తెర లేపుతుందని, బిజెపి ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలన్నారు,బీఎస్పీ నాయకులు మార్ల ప్రభాకర్, నాగ్ సేన్ మాల, కొమిరె సుధాకర్ లు మాట్లాడుతూ, దళిత వ్యతిరేక చర్యలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడడం శోచనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా దళితులను ఏకతాటిపైకి తీసుకొచ్చి మనువాద ప్రభుత్వాల మెడలు వంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోమన్ పల్లి రాజన్న, సీనియర్ అంబేద్కర్ వాదులు శేట్పల్లి నారాయణ, టీచర్ పెద్ద భోజన్న, టీచర్ కోటేశ్వరరావు, మునారాబాద్ గంగాధర్, బత్తుల లింగం, మాజీ సర్పంచులు మిర్తాపల్లి మధువర్మ, గగ్గుపల్లి ప్రదీప్, రాంపూర్ దయానంద్, పింజ సుదర్శన్, పార్థెం సంజీవ్, గోలి పురుషోత్తం, సూరిబాబు, కొంతం పూర్ణచందర్, వివిధ గ్రామాల మాల యువజన సంఘం సభ్యులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహాత్ బాజ్ పాయ్

నూతన కమీషనర్ కు బాధ్యతలు అప్పగించి.. శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్..



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 21 (జనంసాక్షి) :**
కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ కు పూల మొక్కలు ఇచ్చి .. శుభాకాంక్షలు తెలిపిన అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, పలు సెక్షన్ల అధికారులు నగర పాలక సంస్థ సెక్షన్ల అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్మార్ట్ సిటీ అభివృద్ధి, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెడతామని మీడియాకు వివరించిన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నగర ప్రజలకు అందేలా ప్రత్యేక చర్యలు తీస్కుంటామని కరీంనగర్ నగరపాలక సంస్థ నూతన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ (ఐఏఎస్) అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం రోజు ఉదయం కమీషనర్ గా పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఇంచార్జ్ కమీషనర్ గా పని చేసిన అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ నూతన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ కి బాధ్యతలు అప్పగించడంతో ఫైల్ సంతకం చేసి కమీషనర్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ప్రఫూల్ దేశాయ్ నూతన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ కి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ కు నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఇంజనీరింగ్ సెక్షన్ ఈఈ యాదగిరి, డీఈవో, ఏఈలు, రెవెన్యూ సెక్షన్ ఆర్వో ఆంజనేయులు, గణేష్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఇంచార్జ్ డీసీపీ వేణు, టీపిబివో లు, పలువురు ఉద్యోగులు పూల మొక్కలు, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులతో మాట్లాడుతూ... వివిధ సెక్షన్ల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీస్కుంటామని తెలిపారు. నగరంలో స్మార్ట్ సిటీ మరియు ఇతర గ్రాంట్స్ అభివృద్ధి పనుల పై ప్రత్యేక దృష్టి పెడతామని పెండింగ్ అభివృద్ధి కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీస్కుంటామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేసి నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రధాన నగర ప్రజలకు కావల్సిన త్రాగు నీటి సరఫరా, పారిశుధ్యం మెరుగు పరచడంలో ప్రత్యేక చొరవ చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఈఈ యాదగిరి, డీఈలు, ఏఈలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ విభాగం అధికారులు పలు సెక్షన్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి: కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనంసాక్షి):**
రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల నమోదు పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిఎల్వో లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. ఓటర్ జాబితాలో ప్రముఖులు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ పేర్లు ఉండే విధంగా చూడవలసిన బాధ్యత రాజకీయ పార్టీల ప్రతినిధులదని చెప్పారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన యువతి, యువకులు ఓటర్ గా నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు చూడాలని కోరారు. యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు ఇందిరా ప్రియదర్శిని, అనిల్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్, కాసిం, వెంకట్ గౌడ్, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పోస్టులు పెడితే.. చర్యలు.. తప్పవు

### గాంధారి ఎస్ ఐ ఆంజనేయులు




**గాంధారి ఆగస్టు21 (జనంసాక్షి):**
కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని వాట్సప్ గ్రూపులలో సోషల్ మీడియా లో తప్పుడు పోస్టులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గాంధారి ఎస్ ఐ ఆంజనేయులు పేర్కొన్నారు. సంబంధించిన విషయాలను ఏదో ఒక వర్గాన్ని రెచ్చగొట్టి విధంగా లేక అవమానపరిచే విధంగా ఏదో ఒక వ్యక్తిని టార్గెట్ చేసి విధంగా కొంతమంది వ్యక్తులు వారి యొక్క వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ మొదలగు సోషల్ మీడియాలలో మెసేజ్లను ఫోటోలను వీడియోలను పోస్టు చేస్తున్నారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా సోషల్ మీడియా నందు కుల మతాలను కించపరిచే విధంగా గాని వ్యక్తుల యొక్క ఆత్మ గౌరవాలను దెబ్బతీస్తే విధంగా గానీ లేక వ్యవస్థను నష్టపరిచే విధంగా గానీ లేక ఏదో ఒక వర్గాన్ని రెచ్చగొట్టి విధముగా గాని ఎలాంటి పోస్టులను పోటులను వీడియోలను పెట్టకూడదని హెచ్చరించారు. ఒకవేళ అలా పెట్టిన యెడల వారిపై ఆ గ్రూప్ అడ్మిన్ పై చట్ట రిత్యా. చర్య తీసుకొన పడుతుందని అన్నారు. అంతే కాకుండా ఆ గ్రూపులో ఆ విషయాలపై, మెసేజ్లు చేసిన వారందరి పైన కూడా చట్ట ప్రకారంగా చర్యలు తీసుకో బడతాయని అన్నారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లో వారి గ్రూపులో ఏం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పరిశీలించి, ఎవరైనా పై విధంగా తెలిపినట్లుగా, మెసేజ్ లు చేస్తే వెంటనే, ఆ గ్రూపును మ్యూట్ చేస్తూ, డిలీట్ చేయాలని సూచించారు, అలా చేయని చట్ట రిత్యా, తగిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన బంద్ విజయవంతం..

### రిజర్వేషన్లు ప్రాతిపదికతన ప్రకారమే వర్గీకరణ చేపట్టాలి..

**తంగళ్ళపల్లి ఆగస్టు 21 (జనం సాక్షి).**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఐక్యవేదిక దేశ బంద్ పిలుపులో భాగంగా తంగళ్ళపల్లి మండలంలో ప్రశాంతంగా కొనసాగింది. ఒకరోజు ముందే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు బంద్ కు సహకరించాలని వాణిజ్య, వ్యాపార సంస్థలతో పాటు హెూటల్స్ ఇతర యాజమాన్లను కోరారు. దీంతో బుధవారం ఉదయం నుండి దుకాణాలు పలు వ్యాపార సంస్థలు మూసివేశారు. మండలంలో బంద్ విజయవంతంగా కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లింగాల జలంధర్ మాట్లాడుతూ కేవలం దళితుల మధ్య చిచ్చు రేపడం కోసమే వర్గీకరణ బిల్లును ఆమోదించారని వెల్లడించారు. రిజర్వేషన్ల ప్రతిపాదికన ప్రకారమే వర్గీకరణ చేయాలి తప్ప కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల కోసమే ఇట్టి వర్గీకరణ చేపట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మాలలు, మాలల ఉపకులాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని వెల్లడించారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఒక్కరోజు బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.





## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**ముత్తారం (జనంసాక్షి):**
ముత్తారం మండల కేంద్రంలో ప్రభత్వ జూనియర్ కళాశాలలో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ముత్తారం ఎస్సై నరేష్ పోలీసుల బృందం కలసి విద్యార్థులకు సైబర్ మోసాలు మత్తుపదార్థాల వినియోగం వాడకంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కలలను విద్యాభ్యాసం ద్వారా కలలను సాకారం చేసుకోవాలని ద్వారా తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తూ పేరు తెచ్చుకోవాలని మత్తుపదార్థాలు సైబర్ మోసాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ముత్తారం ఎస్సై నరేష్ అన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యాన్ని గుల్ల చేసుకోవడంతో పాటు కెరీర్ దెబ్బతింటుందని అన్నారు.తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను మంచిగా చదువు నేర్పించాలని, ఉద్యోగాలు సంపాదించి ఉన్నత స్థాయిలో ఎదగాలనే ఆకాంక్షతో ఉంటారని అన్నారు. సెల్ ఫోన్ వినియోగిస్తూ సైబర్ మోసాలకు గురి కావద్దని తద్వారా ఆర్థిక నష్టాలతో ఇబ్బందులు పడతారని కేవలం చదువుపైనే దృష్టి పెడుతూ అలవాట్లు ఉన్న మార్చుకొని సుఖమైన జీవితం గడపాలని చదువుపై దృష్టి పెట్టాలని ఎస్ఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ మధునయ్య, కానిస్టేబుల్స్ అశోక్,రమేష్, ఇన్చార్జి ప్రిన్సిపల్ జీ ఎల్ ఎన్ రావు, ఎన్ సి సి కోఆర్డినేటర్ జంగాపెల్లి రాజేశం, జయ, రుక్మ, లింగమూర్తి బన్సీలాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వినేశ్ బ్రాండ్ విలువ నాలుగింతలు

## ఒక్క ప్రకటనకు ఎంతంటే..?

పారిస్ ఒలింపిక్స్‌తో సంచలనంగా మారిన భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ బ్రాండ్ వాల్యూ నాలుగింతలు పెరిగింది. ఇంతకుముందు అంబాసిడర్‌గా రూ.25 లక్షలు తీసుకునే ఆమె విశ్వ క్రీడల తర్వాత ఏకంగా కోటి రూపాయలు డిమాండ్ చేస్తోందట. ఈ విషయాన్ని బుధవారం ఎకనామిక్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. 'పారిస్ వెళ్లడానికి ముందు వినేశ్ ఒక బ్రాండ్ ప్రకటనలో నటించేందుకు రూ. 25 లక్షలు అడిగేది. ఇప్పుడు ఆమె తన ఫీజును రూ.75 లక్షల నుంచి రూ.1 కోటికి పెంచింది' అని తెలిపింది. పారిస్‌లో రజతంతో మెరిసిన నీరజ్ చోప్రా బ్రాండ్ ధర కూడా 30 నుంచి 40 శాతానికి పెరిగింది. ప్రస్తుతం అంబాసిడర్‌గా అతడు రూ.330 కోట్లు ఆర్జిస్తున్నాడు.

### నీరజ్ చోప్రా, మను భాకర్

విశ్వ క్రీడల్లో రెండు కాంస్యాలతో చరిత్ర సృష్టించన మను భాకర్ సైతం పలు ప్రకటనలకు ఓకే చెప్పింది. ఆమె ఒక్కో యాడ్‌కు రూ.25 లక్షలు డిమాండ్ చేస్తోందని సమాచారం. ఒలింపిక్స్‌లో పతకం పోయిన బాధతో స్వదేశం వచ్చిన వినేశ్ వీడ్కోలుపై



పునరాలోచన చేయనుంది. లాస్ ఏంజెల్స్‌లో పతకమే లక్ష్యంగా ఆమె బరిలోకి దిగే అవకాశముంది. అయితే.. వినేశ్ త్వరలోనే రాజకీయాల్లోకి రానుందనే వార్తలు జోరందుకున్నాయి.

### సోదరిపై పోటీకి సై..!

పారిస్ ప్రదర్శనతో కోట్లాది మంది మనసులు గెలిచిన వినేశ్.. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వినేశ్ పోటీ చేయనుందని టాక్. తన సోదరి బబితా ఫొగాట్‌పై వినేశ్ పోటీ చేస్తుందని మీడియా కథనాలు చెబుతున్నాయి. అయితే.. పొలిటికల్ ఎంట్రీపై ఆమె ఎలాంటి ప్రకటన చేయలేదు.

### వినేశ్ ఫొగాట్, బబితా ఫొగాట్

కెరీర్‌లో మూడో ఒలింపిక్స్ బరిలో నిలిచిన వినేశ్ పతకంపై ఎన్నో ఆశలు పెట్టుకుంది. 50 కిలోల విభాగంలో అదరగొట్టిన ఆమె అలవోకగా ఫైనల్లో అడుగుపెట్టింది. అయితే.. అనూహ్యంగా ఫైనల్ ఫైట్‌కు ముందు 100 గ్రాముల అదనపు బరువుతో అనర్హతకు గురైంది. ఆ బాధలోనే రెజ్లింగ్‌కు వీడ్కోలు కూడా చెప్పిన వినేశ్ తనపై వేటు సవాల్ చేస్తూ అర్బిట్రేషన్ కోర్టులో అప్పీల్ చేసింది. క్యూబా బాక్సర్‌తో పాటు సంయుక్తంగా తనకు రజతం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసింది. కానీ, ఆమె డిమాండ్‌ను కాస్ తోసిపుచ్చింది. విభాగానికి సరిపోయేంత బరువు ఉండడం అనేది అథ్లెట్ల బాధ్యత అని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ మినహాయింపులు ఉండవని కాస్ చెప్పింది. వినేశ్ ఫొగాట్ విషయంలోనూ తాము అదే నియమాన్ని అనుసరించామ'ని అర్బిట్రేషన్ కోర్టు తన 24 పేజీల తీర్పులో తెలిపింది.

# ఫొటోగ్రాఫర్లకు షాకిచ్చిన సచిన్



భారత లెజెండరీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ ఆటకు వీడ్కోలు పలికి 11 ఏండ్లు గడుస్తున్నా.. అతడి ఆకర్షణ మాత్రం ఇసుమంత కూడా తగ్గలేదు. సచిన్ ఎక్కడ కంటపడినా ఫొటోగ్రాఫర్లు తమ కెమెరాలకు పని చెబుతూనే ఉన్నారు. అలాంటిది ఈ దిగ్గజ ఆటగాడు ఫొటోగ్రాఫర్లకు ఊహించని షాకిచ్చాడు. అసలేం జరిగిందంటే..? తాజాగా బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ ఎకా లఖానీ ఎంగేజ్‌మెంట్‌కు సచిన్ కుటుంబసమేతంగా వెళ్లాడు. భార్య అంజలి, కూతురు సారా టెండూల్కతో కలిసి ఆ వేడుకకు హాజరయ్యాడు. అక్కడ మాస్టర్ బ్లాస్టర్ ఫ్యామిలీతో పాటు కెమెరాలకు ఫోజిచ్చాడు. ఆ తర్వాత ఫొటోగ్రాఫర్లు సారా సోలో ఫొటో తీయాలనుకున్నారు. అయితే.. సచిన్ మాత్రం వాళ్ల ఆశలపై నీళ్లు చల్లాడు. కూతురు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో 'నో' అని చెప్పాడు. ఇప్పటికైతే ఆమెను వదిలేయండి' అని అంటూ అక్కడి నుంచి అంజలి, సారాను తీసుకొని లోపలికి వెళ్లాడు. ఆ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఆ వీడియోలో సచిన్ సమయస్ఫూర్తి కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 'పిల్లల ప్రైవసీని కాపాడే తండ్రిగా సచిన్ వ్యహరించిన తీరు సూపర్' అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో మేటి బ్యాటర్ అయిన సచిన్ పరుగుల వీరుడిగా పేరొందాడు. టెస్టులు, వన్డేల్లో నూరు శతకాలతో తిరుగులేని రికార్డు నెలకొల్పాడు. వన్డేల్లో డబుల్ సెంచరీతో చరిత్ర సృష్టించిన మాస్టర్ బ్లాస్టర్ 2011లో వరల్డ్ కప్ కలను నిజం చేసుకున్నాడు.

# హాకీ లెజెండ్‌కు 2 కోట్లు



### కేరళ ప్రభుత్వ నిర్ణయం

ఒలింపిక్ విజేతగా హాకీకి వీడ్కోలు పలికిన పీఆర్ శ్రీజేష్‌పై కాసుల వర్షం కురుస్తోంది. ఇప్పటికే హాకీ ఇండియా రూ.5 లక్షలు ప్రకటించగా.. కేరళ ప్రభుత్వం ఏకంగా రూ.2 కోట్లు ఇస్తామని చెప్పింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోనే జరిగిన కాబినెట్ భేటీలో శ్రీజేష్‌కు రూ.2 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 'పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుపొందిన భారత హాకీ జట్టులో సభ్యుడైన పీఆర్ శ్రీజేష్‌కు రూ.2 కోట్ల క్యాష్ రివార్డు ఇవ్వనున్నాం' అని కేరళ ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. నాలుగేండ్ల క్రితం టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించాక శ్రీజేష్‌కు కేరళ గవర్నమెంట్ రూ.2 కోట్లు ఇచ్చింది. ఇప్పుడు మళ్లీ అతడిని అంతే ప్రైజ్‌మనీతో సత్కరించనుంది.

### శ్రీజేష్‌ను భుజాలపై మోస్తున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్

భారత హాకీ లెజెండ్‌గా పేరొందని శ్రీజేష్ పారిస్ ఒలింపిక్స్ తర్వాత సుదీర్ఘ కెరీర్‌ను ముగించిన విషయం తెలిసిందే. హాకీకి వీడ్కోలు పలికిన శ్రీజేష్ కోచ్‌గా దర్శనయమివ్వనున్నాడు. అయితే.. 2-3 నెలల విరామం తర్వాత భారత పురుషుల జూనియర్ హాకీ జట్టుకు కోచ్‌గా అతడు బాధ్యతలు స్వీకరించనున్నాడు. ప్రపంచస్థాయి గోల్‌కీపర్‌గా ఎదిగిన శ్రీజేష్ కేరళలోని ఓ రైతు కుటుంబంలో జన్మించాడు. ఆర్థిక కష్టాలు అనుభవిస్తున్నా సరే హాకీ ఆడాలనే కల కన్నాడు. అలా 2006లో హాకీలో అరంగేట్రం చేసిన శ్రీజేష్ తన 18 ఏండ్ల కెరీర్‌లో భారత జట్టు ఎన్నో చిరస్మణీయ విజయాల్లో భాగమయ్యాడు. ఆస్ట్రేలియాపై తొలి మ్యాచ్ ఆడిన అతడు.. ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోలేదు. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకంతో శ్రీజేష్ కల నిజం చేసుకున్నాడు.

### ఆవును అమ్మి..

రిటైర్మెంట్ ప్రకటన సందర్భంగా శ్రీజేష్ తన తండ్రి త్యాగాన్ని గుర్తు చేసుకున్నాడు. 'మా నాన్న ఆవును అమ్మేసి నాకు మొదటి హాకీ కిట్ కొనిచ్చాడు. ఆ విషయాన్ని నేను ఇంకా మర్చిపోలేదు. ఆయన త్యాగం నాలో విజయ కాంక్షను రగిల్చింది. కష్టాలను అధిగమించడం, పెద్ద కలలు కనడం నేర్పించింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకంతో నా కల నెరవేరింది. ఆక్షణం మేము చేసుకున్న సంబురాలు.. అందరం కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యాలు నాకు ఎంతో విలువైనవి' అని శ్రీజేష్ తెలిపాడు.

# స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొనేలా కొత్త కోచ్ వ్యూహం

టీ20 వరల్డ్ కప్ విజేతగా ఆసియా దేశం శ్రీలంకలో భారత జట్టు ఘోరమైన ఓటమి చవిచూసింది. పొట్టి సిరీస్‌లో లంకను వైట్‌వాష్ చేసిన టీమిండియా వన్డే సిరీస్‌లో తేలిపోయింది. వన్డే వరల్డ్ కప్, పొట్టి ప్రపంచ కప్‌లో వరల్డ్ క్లాస్ బౌలర్లను ఉతికేసిన భారత హిట్టర్లు లంక స్పిన్నర్లకు దాసోహమయ్యారు. దాంతో, స్పిన్ ఆడడంలో భారత ఆటగాళ్ల వైఫల్యం మరోసారి కొట్టొచ్చినట్టు కనపడింది. కొన్ని ఏండ్లుగా స్పిన్ అస్త్రంగా ప్రత్యర్థులను వణికించిన ఇండియా.. ఇప్పుడు అదే ఉచ్చులో పడి కొట్టుమిట్టాడుతోంది. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ టెన్ డాస్చేట్ తన వ్యూహాలకు పదును పెడుతున్నాడు.

### ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్‌తో టెన్ డాస్చేట్

స్వదేశంలో బంగ్లాదేశ్, ఇంగ్లండ్ జట్లతో సిరీస్, ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటన ఉన్నందున భారత క్రికెటర్లను స్పిన్ సమర్థంగా ఎదుర్కొనేలా చేయడంపై ఫోకస్ పెట్టనున్నాడు. 'విదేశీ పిచ్‌లపై చెలరేగడంపై దృష్టి పెట్టిన భారత క్రికెటర్లు.. స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కోలేక పోతున్నారు. భారత జట్టు కోచ్‌గా నేను అసలు ఊహించని చాలెంజ్ ఇది. శ్రీలంక పర్యటనతోనే స్పిన్ సమస్య తీరలేదు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ పర్యటనలో బాగా ఆడడంపై భారత



ఆటగాళ్లు దృష్టి ఉందని నేను అనుకుంటున్నా. స్పిన్ చక్కగా ఆడడం ఎప్పుడూ ఇండియన్స్‌కు బలం అయ్యేది. కానీ, ఇప్పుడు అలా లేదు. అందుకని భారత క్రికెటర్లను ప్రపంచంలోనే స్పిన్ సమర్థంగా ఎదుర్కొనేలా చేయడమనే నా ముందున్న సవాల్' అని డస్చేట్ తెలిపాడు.

### ఆడడమే మర్చిపోయినట్టు

నిరుడు శ్రీలంక గడ్డపైనే ఆసియా కప్ కొల్లగొట్టిన భారత జట్టు ఈసారి జోరు చూపలేకపోయింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, ఐపీఎల్ స్టార్ శివం దూబేలతో కూడిన బలమైన భారత బ్యాటింగ్ లైనప్ లంక స్పిన్నర్ల ధాటికి కుదేలైంది. అసలు స్పిన్ ఆడడమే మర్చిపోయినట్టు ఒక్కొక్కరూ పెవిలియన్ చేరగా.. 27 ఏండ్ల తర్వాత టీమిండయాపై లంక ఓ ద్వైపాక్షిక సిరీస్‌ను కైవసం చేసుకుంది. కెప్టెన్ రోహిత్ అర్ధ శతకంతో చెలరేగినా లంక సారథి చరిత అసలంక(3/30) విజృంభణతో అనూహ్యంగా తొలి వన్డే టైగా ముగిసింది. ఇక రెండో వన్డేలో జెఫ్రీ వాండర్స్(6/33) స్పిన్ మాయాజాలంతో దెబ్బ కొట్టాడు. భారత టాపార్డర్‌ను వణికించిన అతడు తొలి ఆరు వికెట్లు తీసి ఓటమి అంచున నిలిపాడు. ఇక నిర్ణయాత్మకమైన మూడో వన్డేలోనూ లంకదే పైచేయి అయింది. వెల్లలాగే(5/27), కెప్టెన్ చరిత అసలంకలు తిప్పేయడంతో టీమిండియా బ్యాటర్లు చేతులెత్తేశారు. దాంతో.. రోహిత్ సేన ఘోర పరాభవం మూటగట్టుకుంది.

# జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు

### జిల్లా ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు పడి మోసపోకూడదని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు . ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ల మోసాలకు అంతులేకుండా పోయిందని, సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం రకరకాల ఆలోచనలతో మోసం చేసేందుకు వస్తున్నారని, కాబట్టి జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల గుచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్టు చేశారని, వారి నుండి సుమారు 4 వేల మొబైల్ ఫోన్లు ఉన్న మూడు గోనె సంచులను, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈనెల 21వ తేదీ బుధవారం గోదావరిఖని మేడిపల్లి ఎన్‌టిపిసి ఏరియాలో బీహార్ కు చెందిన కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు రామగుండం సీసీపీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బందికి విశ్వసనీయ సమాచారం అందిందని, సమాచారం అందుకున్న వెంటనే అప్రమత్తమై సీసీపీఎస్ ఎస్‌హెచ్‌వో, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారు తమను తాము 1.మహ్మద్ షమీమ్ 2.అబ్దుల్ సలాం 3.మహ్మద్ ఇష్తికార్‌గా గుర్తించారు. వీరంతా బీహార్ లోని హతియా దియారా కు



చెందినవారుగా గుర్తించారు. రామగుండం, దాని చుట్టుపక్కల జిల్లాల్లో నెల రోజుల నుంచి బిహార్ కు తరలించాలనే ఉద్దేశంతో నిందితులు ప్రజల నుంచి తక్కువ ధరకు పాత మొబైల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారని, అక్కడ సంపాదించిన మొబైల్స్‌ను తమ గ్రామంలో నివసిస్తున్న తమ సహచరుడికి అప్పగిస్తారని విచారణలో వెల్లడైంది. అసోసియేట్ ద్వారా జార్కండ్ రాష్ట్రంలోని జమ్తారా, దియోఘర్ తదితర ప్రాంతాలకు చెందిన సైబర్ మోసగాళ్లకు ఈ మొబైల్ ఫోన్లు సరఫరా అవుతాయి. సైబర్ మోసగాళ్లకు విక్రయించే ముందు వారి సహచరుడు అక్తర్ ఇట్టి మొబైల్ ఫోన్ల యొక్కసాఫ్ట్వేర్, మదర్ బోర్డు మరియు ఇతర భాగాలను రిపేర్ చేసి సైబర్ నేరగాళ్లకు ఇచ్చేవాడు. ఈ సైబర్ మోసగాళ్లు రిపేర్ చేసిన ఫోన్లను ఉపయోగించి సైబర్ మోసాలకు పాల్పడి మోసపూరితంగా సంపాదించిన డబ్బును అక్తర్ మరియు వారు పంచుకుంటారు. రామగుండం టీజీసీఎస్బీలోని సీసీపీఎస్లో క్రైమ్ నెంబర్ 30/2024, సెక్షన్ 318(4), 319(2), 61(2) బిఎన్ఎస్ సెక్షన్ 106, బిఎన్ఎస్ఎస్ యాక్ట్, సెక్షన్ 66 (డి) ఐటీ ఆక 2008ల కింద కేసు నమోదు చేశారని, అందువల్ల ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మవద్దని, ఇవ్వొద్దని సూచించారు. పాత ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రజలు తమ పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ అమ్మినచో అమ్మకందారులు కూడా నేరస్తులుగా పరిగణించబడుతారని ఎస్పీ పేర్కొన్నారు.



# మహబూబ్ సాగర్ చెరువులో మృత్యువాత పడ్డ చేపలు

### చెరువుని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఆగస్టు 21 (జనం సాక్షి)**

వ్యర్థ కాలుష్య జలాల వల్ల సంగారెడ్డిలోని మహబూబ్నగర్ చెరువులో చేపలు మృత్యువాత పడ్డాయి. బుధవారం ఉదయం చేపలు చనిపోయి నీళ్లపై తేలీయాడాయి. ఈ ఘటనతో మత్స్యకార కుటుంబాలు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ 'జగ్గారెడ్డికి' తమను ఆదుకోవాలని సమాచారం అందించారు. స్పందించిన ఆయన ఇరిగేషన్, మృతి శాఖ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి చెరువులు పరిశీలించారు. ఈ దుర్ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నీటి కాలుష్యం, వ్యర్థల నీటిలో కలవడం వల్ల చేపలు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ మహబూబ్ సాగర్‌లో చేపలు పట్టి జీవనోపాధి పొందుతున్న కుటుంబాలను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా మెహబూబ్ సాగర్ నీటి కాలుష్యం వల్ల చేపలు చనిపోయయని అదే కాకుండా పెద్ద ఎత్తున గుర్రపు డెక్క కూడా ఉందన్నారు. దీనిని తొలగించాలంటే..? మెహబూబ్ సాగర్ పూడికతీత పనులు చేపట్టవలసిన అవసరం ఒక్కటే మార్గమని, తగు విదంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండ సురేఖలను కలిసి చెరువు పూడికతీతకు నిధులు కేటాయించాలని కోరుతానన్నారు. చేపలు పట్టుకొని జీవనం పొందుతున్న కుటుంబాలను ఆదుకుంటామన్నారు. అధికారులు మెహబూబ్ సాగర్లోకి సంగారెడ్డి పట్టణ డ్రైనేజీ నీరు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, పూర్తిగా మెహబూబ్ సాగర్ ఖాళీ చేసి పూడికతీత తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, మున్సిపల్, మత్స్యశాఖ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దే నిర్దేశకులు ఉపాధ్యాయులే



- ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం
- బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

**చేర్యాల ఆగస్టు 21 (జనంసాక్షి):**

ఇటీవల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన రోజు విద్యార్థులు కన్నీరు పెట్టిన సంగతి తెలిసిందే. విద్యార్థులను తీర్చిదిద్దే నిర్దేశకులు కేవలం ఉపాధ్యాయులేనని జడ్పీ హెచ్ఎం ఎం. అయిలయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మెడిచేల్మి అయోధ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల మెంబర్ అందె అశోక్ లు అన్నారు. బుధవారం ఆకునూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎన్నో విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల మనసును చూరగొని పాఠశాలకే వన్నెతెచ్చారని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో వారు బదిలీపై వెళ్లే పాఠశాలల్లోనూ విద్యార్థులకు మరింత సేవలు అందించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు పొంది ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు తాటికొండ యాదయ్య, అక్కనపల్లి ఇంద్రసేన రెడ్డి, గొంటి బుచ్చయ్య, ఉప్పల భాస్కర్, సందిటి సులోచన, కామిడి రత్నమాలకు శాలువా కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం హెచ్ ఎంగా పదోన్నతి పొందిన అయోధ్యను, బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్లు కొంక శశిధర్, నాగమల్ల కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉపాధ్యాయులు టీ. వీ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి, రాధాబాయ్, సమ్మయ్య, రాజయ్య, నరేష్, ప్రేమ్ కుమార్, సరోజిని, భవాని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో ఎమ్మెల్యే

**కంగ్టి ఆగస్టు 21 (జనం సాక్షి)**

కంగ్టి మండల కేంద్రంలో బుధవారం సహారా హాస్పిటల్ సంగారెడ్డి వారు నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. సహారా హాస్పిటల్ మేనేజర్ డైరెక్టర్ శంకర్ మఠం ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి, డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కి శాలువాతో సన్మానం చేసి ఆహ్వానించారు. కంగ్టిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగ్ నాథ్ సార్,మాజీ పిఏసిఏస్ చైర్మన్ మనోజ్ పాటిల్, విఠల్ రెడ్డి, డేవిడ్,సంతోష్ పటేల్, కాశీనాథ్, లక్ష్మణ్ నాయక్, దామా నాగన్న, భూమ్ రెడ్డి,మనోహర్ పాటిల్, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్, వైజినాత్ పటేల్, కుర్తే శ్రీనివాస్ రెడ్డి షేక్ హాజీ,గుండప్ప మఠం. సహారా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ మఠం,వారి వైద్య బృందం పాల్గొన్నారు,శంకర్ మఠం మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి వచ్చి మా సేవలను వినియోగించుకున్న వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలందరికీ మరియు ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# గ్యారెంటీల కోసం మహిళల అర్జీలు

**శంషాబాద్, ఆగష్టు 21 (జనంసాక్షి)**

శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్యారంటీలకోసం మహిళలు పెద్ద ఎత్తున వచ్చారు. రేషన్ కార్డు, క్యాస్ట్ ఇన్కమ్, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ,గృహ జ్యోతి, యువ వికాం, అనేక గ్యారెంటీల కోసం మండల పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించిన ప్రజలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద క్యూలో నించున్నారు. పలువురు మహిళలు పలు గ్యారెంటీ ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్యారంటీలో ప్రజలు ఉత్సవం పెరగడంతో స్థానిక ఎన్నికలో సత్తా చాటాలని నాయకులు తమ గ్రామం నుంచి ప్రజలను ఆటోల ద్వారా కార్ల ద్వారా శంషాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి తీసుకువస్తున్నారు. ఆహా గ్రామాల ప్రజలు తమ గ్యారెంటీలపై



# రాఖీ పండుగ రోజు అద్భుతంగా పని చేశారు

- క్షేత్ర స్థాయి అధికారులను అభినందించిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం



హైదరాబాద్, ఆగస్టు 21 (జనంసాక్షి) : రాఖీ ఆపరేషన్స్, మెరుగైన పనితీరుపై తమ క్షేత్రస్థాయి అధికారులతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రత్యేకంగా సమావేశమైంది. హైదరాబాద్ బస్ భవన్ నుంచి వర్చ్వల్‌గా బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ పాల్గొన్నారు. రాఖీ పండుగ ఆపరేషన్స్‌లో సిబ్బంది పనితీరు, అనుభవాలతో పాటు భవిష్యత్‌లో తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. క్షేత్రస్థాయి అధికారుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ సందర్భంగా సంస్థలోని ప్రతి ఒక్కరూ అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారని ప్రశంసించారు. ఈ నెల 18, 19, 20 తేదిల్లో రికార్డుస్థాయిలో 1.74 కోట్ల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు సంస్థ చేరవేసిందని తెలిపారు. వరుసగా మూడు రోజులు సంస్థలో 100 శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) నమోదైందని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాఖీ ఒక్క రోజే 63 లక్షల మంది తమ బస్సుల్లో రాకపోకలు సాగించారని గుర్తు చేశారు. మూడు రోజుల్లో 1.07 కోట్ల కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులు తిరిగాయని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీ పౌర్ణమి నాడు 21 డిపోలు 100 శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) నమోదు చేయగా.. ఈ సారి 97 డిపోలు ఆ మైలురాయిని దాటాయని తెలిపారు. ఈ రాఖీ పండుగ టీజీఎస్ఆర్టీసీ రికార్డులన్నింటినీ తిరగరాసిందని తెలిపారు. అత్యధిక ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) నమోదు చేసిన మహబుబ్‌నగర్, నల్లగొండ, మెదక్, వరంగల్, కరీంనగర్ రీజియన్ల ఆర్‌ఎంలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, హుజురాబాద్, దుబ్బాక, కల్వకుర్తి, ముషీరాబాద్, దేవరకొండ, తొర్రూర్, నార్కెట్‌పల్లి, షాద్‌నగర్ డిపోలు అత్యధిక ఓఆర్‌ను నమోదు చేశాయని, ఆయా డీఎంలకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. రాఖీ పౌర్ణమి నాడు విధుల్లో నిర్వర్తిస్తున్న సిబ్బందికి మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయం తీసుకున్న సంస్థ ఎండీ వీసీ సజ్జనర్‌ను ఈ సందర్భంగా అధికారులు అభినందించారు. భోజనం అందించడం వల్ల ఎలాంటి ఆలస్యం లేకుండా ఆపరేషన్స్ సజావుగా జరిగాయని, కొందరు డ్రైవర్లు బస్సు స్టీరింగ్ పై కూర్చుని భోజనం చేసి.. వృత్తి పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారని యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు, సిబ్బంది పనితనాన్ని యాజమాన్యం గుర్తిస్తుందని, రాఖీ పౌర్ణమి ఆపరేషన్స్‌లో మెరుగైన పనితీరును కనబరిచిన వారికి త్వరలోనే రివార్డులను అందజేస్తుందని తెలిపారు. టీజీఎస్ఆర్టీసీని ఆదరిస్తూ.. వెన్నుదన్నుగా నిలుస్తోన్న ప్రయాణికులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సీవోవో డాక్టర్ రవిందర్, జేడీ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, వివిధ విభాగాల హెచ్‌వోడీలు శ్రీదేవి, శ్రీధర్, వెంకన్న, సుధాపరిమళ, విజయభాస్కర్, డిప్యూటీ సీటీఎం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు. వర్చ్వల్‌గా హైదరాబాద్ అండ్ కరీంనగర్ జోన్ ఈడీ వినోద్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లుతో పాటు ఆర్‌ఎంలు, డిప్యూటీ ఆర్‌ఎంలు, డీఎంలు హాజరయ్యారు.

# 38 మంది ఎమ్మెల్యేలున్నా.. రాజ్యసభ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు?

- కవితకు బెయిల్ కోసం కోర్టులో సింఘ్వి వాదనలు ఎందుకు విన్పించారు?
- కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు ఇది నిదర్శనం కాదా?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




హైదరాబాద్, ఆగస్టు 21 (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీకి 38 మంది ఎమ్మెల్యేలున్నా రాజ్యసభ ఎన్నికల్లో ఎందుకు నామినేషన్ వేయలేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు విన్పిస్తూ విశ్వ ప్రయత్నం చేసినందుకు ప్రతిఫలంగానే కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ సింఘ్వీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థి అని పేర్కొన్నారు. సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ అనంతరం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గత కొన్నేళ్లుగా దొంగ నాటకాలాడుతూ ప్రజల్లో అయోమయం సృష్టించాయని, ఇప్పుడు తెలంగాణ సమాజానికి కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం కాబోతోందని స్పష్టత వచ్చిందని, త్వరలోనే వాస్తవ రూపం దాల్చబోతోందని తెలిపారు. కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాయకుడు... కేసీఆర్ ముద్దుల కూతురు కవితకు బెయిల్ ఇప్పించేందుకు విశ్వ ప్రయత్నం చేసి కోర్టులో వాదనల్లో విన్పించారు. ఆయన వాదనలు విన్పించినందుకే కేసీఆర్ సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థిగా సింఘ్వీని ప్రకటించారని, నిజానికి బీఆర్ఎస్ పోటీ చేస్తే రాజ్యసభ సీటు గెలిచేవాళ్లని, కాంగ్రెస్ సభ్యుల్లో పెద్ద ఎత్తున క్రాస్ ఓటింగ్ జరిగేదని, తమకున్న సమాచారం మేరకు 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ తో టచ్‌లో ఉన్నారని, కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న రాజ్యసభ అభ్యర్థి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఉమ్మడి అభ్యర్థి అని, అతి త్వరలో కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం ఖాయమని తెలిపారు. బీజేపీని ఇన్నాళ్లు బదనాం చేయడానికి అనేక దుష్ప్రచారాలు చేశారని, 6 గ్యారంటీలపై ప్రజల దృష్టిని మళ్లించడానికి కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

# మూడు విడతల్లో రాష్ట్రంలో 40 శాతం రుణమాఫీ

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపాటు
- రైతు ఆందోళన పట్టించుకోవాలన్న సత్యవతి

మహబూబాబాద్, ఆగస్టు 21 (జనంసాక్షి) : మూడు విడతల్లో రాష్ట్రంలో 40 శాతం మందికే రుణమాఫీ జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. దీనిగురించి అంతా మాఫీ చేశామని ప్రకటనలు చేయడం దారుణమని మండిపడ్డారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం పట్టదని..రేవంత్‌రెడ్డివి పుటకో మాట మాట్లాడుతాడని అన్నారు. రూ. 49వేల కోట్లని చెప్పి.. 17కోట్లతో సరిపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం..రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని అధికార కాంగ్రెస్ మంత్రులే అంటుంటే రేవంత్ రెడ్డికి సిగ్గులేదన్నారు. ఆయనకు అన్ని దేవుళ్ల మీద ఒట్లు తప్పు.. ప్రజల సంక్షేమం పట్టదని పేర్కొన్నారు. హరీశ్‌రావు సవాల్ భయంతోనే రుణ మాఫీ మొదలు పెట్టారన్నారు. ఖమ్మం సభలో పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందనడం రేవంత్ రెడ్డి తెలివి తక్కువతనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాట మార్చి రైతులను మోసం చేస్తోందని విమర్శించారు. రుణ మాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు అండగా ఉంటామన్నారు. ఆరు కాలం కష్టపడి పండించిన రైతుకు ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తూనే ఉందని, కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు ఆనందంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ద్రోహం చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంప్ ఆఫీస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీలో అనేక లోపాల వల్ల వారికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఏ గ్రామంలో చూసినా రుణమాఫీ కాని రైతులే ఎక్కువ ఉన్నారని, వారు ప్రతి రోజూ బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరిగినా సమస్యలను మాత్రం ప్రభుత్వం పరిష్కరించడం లేదని విమర్శించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే లకు మాత్రం రైతు రుణమాఫీ అవుతుందని, రాష్ట్రంలో ఉన్న నిరుపేద రైతులకు మాత్రం ప్రభుత్వం మాఫీ చేయలేద న్నారు. రైతులకు రేషన్, ఆధార్ కార్డు సరిలేదని, ఒకే కుటుంబం అని అనేక రకాలు తప్పులను చూపి రుణాలను మాఫీ చేయలేదని మండి పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను, మేధావులను ఇబ్బంది పెట్టే భాష వాడడం సరి కాదని, వెంటనే తన భాషను మార్చుకోవాలని హితవు పలికా రు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో ఒక స్వర్ణయుగంగా కొనసాగిందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు.

# ఆదానీకి దాసోహమైన మోడీ ప్రభుత్వం


- ఆదానీకి అనుకూలంగా ప్రభుత్వ నిర్ణయాలు
- ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్న మోడీ
- నిరసనగా 22న కాంగ్రెస్ ఆందోళనలు: మధుయాష్కీ



హైదరాబాద్, ఆగస్ట్21 (జనంసాక్షి) : ఆదానీ మోడీ బంధానికి నిరసనగా కాంగ్రెస్ నేడు ధర్నాలకు పిలుపునిచ్చింది. వ్యాపారస్తుల మద్దతుతో మోడీ అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్ట్ 22న ఈడీ కార్యాలయాల వద్ద కాంగ్రెస్ ఆందోళన చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ సంస్థలను ఆదానీకి పనికొచ్చే విధంగా మార్పు చేశారని విమర్శించారు. ఎన్డీటీవీ, అంబుజా సిమెంట్, జీవీకే గ్రూప్‌పై ఈడి దాడి చేస్తే.. అన్ని కంపెనీలు ఆదాని పరమయ్యాయన్నారు. అల్ట్రాటెక్ సిమెంట్‌పై ఆదానిపై కామెంట్ చేస్తే సీబీఐ రైడ్ చేసిందన్నారు. ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్‌ఐసీ షేర్లు పెడుతున్నాయని... ఎవరి ప్రోద్బలంతో ఆదాని కంపెనీల్లో ఎస్‌బీఐ, ఎల్‌ఐసీషేర్లు పెడుతున్నదో ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ విదేశీ పర్యటనలో కూడా ఆదానిని తీసుకొని వెళ్లి కాంట్రాక్టులు ఇప్పిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. మోడీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. ఆదాని, అంబానీలతో వ్యాపారాలకు మోడీ అండదండలు ఇస్తున్నారని...మాట వినని కార్పొరేట్ సంస్థలను ఈడి, ఐటీలతో రైడ్స్ చేయిస్తూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన జీవీకే గ్రూప్స్, కృష్ణపట్నం పోర్ట్ వాళ్ళని బెదిరించారన్నారు. మోడీ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈడీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని ప్రకటించారు. దేశంలోనే కాకుండా శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాల్లో ఆదాని గ్రూప్స్‌కే కంపెనీ అనుమతులు ఇవ్వాలని మోడీ ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. దేశ సంపదను ఆదాని గ్రూప్స్ ద్వారా బయట దేశాలకు తరలిస్తున్నారన్నారు. మనీలాండరింగ్‌కి పాల్పడుతున్నారని మండిపడ్డారు. మోడీ, ఆదాని, సెబీ చైర్ పర్సన్ ముగ్గురు కలిపి దేశ సంపదను దోచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని కోసం మోడీ, సెబీ చైర్ పర్సన్ పని చేస్తున్నారని.. దీని పరిష్కారం కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని.. అప్పుడే ఇందులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కాంగ్రెస్ నేత వ్యాఖ్యలు చేశారు. 10 ఏళ్లుగా మోడీ రాజ్యాంగమైన సంస్థలను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఆయన ప్రాణమిత్రులకు మొత్తం దేశాన్ని కట్టబెట్టారన్నారు. ఆదానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచే అదానీతో సంబంధాలు ఉన్నాయన్నారు. ఆదాని వ్యాపార అభివృద్ధికి మోడీనే కారణమని... మోడీ అవినీతిపై ఎక్కడ మాట్లాడనివ్వరన్నారు. పార్లమెంట్‌లో మైకులు కట్ చేస్తున్నారని అన్నారు. మోడీ అవినీతిపై నేడు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మీడియా సమావేశాలు పెట్టామన్నారు. ప్రభుత్వ సంస్థలను అదానీ సంస్థల అభివృద్ధి కోసం వాడుకుంటున్నారని మధుయాష్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తలనీలాల డబ్బులు చెల్లింపు ఎప్పుడు?

- టెండర్ డబ్బులు చెల్లించని కాంట్రాక్టర్..
- రూ.79 లక్షల రెండు వేర్వేరు చెక్కులు బౌన్స్ ...
- కాంట్రాక్టర్ పై చర్యలకు సిద్ధమవుతున్న ఆలయ అధికారులు





రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తలనీలాల మొక్కులకు భక్తులు అత్యంత ప్రాధాన్యతనిస్తారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి కోడె మొక్కుబడులు,లడ్డు ప్రసాదం, అనంతరం తలనీలాలు టెండర్ ద్వారా రెండు సంవత్సరాలకు 19 కోట్ల 8 వేల ఆదాయం సమకూరుతుంది. 2023-25 సంవత్సరానికి (రెండేళ్లకు) గాను టెండర్ హక్కులు దక్కించుకున్న కాంట్రాక్టర్ మొదటి ఏడాదికి(2023-24) సంబంధించిన డబ్బులు చెల్లించగా,రెండో ఏడాది (2024-25) కు సంబంధించి డబ్బులు చెల్లించడం లేదు. ఆలయ అధికారులు కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేసినప్పటికీ అతను స్పందించక పోవడంతో ముందస్తుగా అతను ఇచ్చిన రెండు చెక్కులను బ్యాంకులో వేయగా డబ్బులు లేకపోవడంతో బౌన్స్ అయ్యాయి.సంబంధిత తలనీలాల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకునేందుకు ఆలయ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవడానికి రాష్ట్ర నలుమూల నుంచి వచ్చే భక్తులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. భక్తులు కోడే మొక్కులుతో పాటు తలనీలాలను మొక్కులుగా చెల్లిస్తుంటారు.రెండేళ్లకోసారి తల నీలాలు సేకరించుకునేందుకు ఆలయంలో టెండర్ నిర్వహిస్తుంటారు. టెండర్ హక్కులను దక్కించుకోవడానికి తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు పోటీ పడగా 2023-25 సంవత్సరానికి గాను టెండర్ నిర్వహించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపూర్ జిల్లా హిందూపూర్ కు చెందిన సుమిత్ ఎంటర్ప్రైజెస్ వారు రూ 19 కోట్లకు టెండర్ దక్కించుకున్నారు. 2019-21 ఏడాదిలో రూ 13.51 కోట్లు, 2021-23 ఏడాదికి రూ. 9 కోట్లకు టెండర్ దక్కించుకున్నారు. వీటితో పోలిస్తే 2023-25 ఏడాదికి రెట్టింపు ఆదాయం ఆలయానికి సమకూరింది. రూ 50 లక్షలు అడ్వాన్స్ చెల్లించిన గుత్తేదారు నాలుగు చెక్కులు అడ్వాన్స్ గా ఆలయ అధికారులకు ఇచ్చారు.ఆలయ ధర్మగుండం పక్కన,ఆలయ మెట్ల ప్రక్కన కళ్యాణ కట్టలు ఉన్నాయి. ఈ రెండు కల్యాణ కట్టల్లో భక్తులు తలనీలాల మొక్కలు చెల్లిస్తుంటారు. టెండర్ దక్కించుకున్న గుత్తేదారు తలనీలాలను ప్రోగు చేసుకునేందుకు డబ్బాలను ఏర్పాటు చేసుకోవడంతో కాంట్రాక్టర్ డబ్బులు చెల్లించకపోవడంతో అట్టి డబ్బాలకు ఆలయ అధికారులు మరో తాళం వేశారు.మొదటి సంవత్సరానికి గాను 2023-24 కు రూ.9 కోట్లు చెల్లించగా,రెండో ఏడాది (2024-25) ప్రారంభమై నప్పటి నుంచి టెండర్ డబ్బులు చెల్లించడంలో కాంట్రాక్టర్ జాప్యం చేస్తూ వస్తున్నాడు.

### కళ్యాణ కట్టలో పేరుకుపోతున్న తలనీలాలు ....

కాంట్రాక్టర్ రెండో ఏడాదికి సంబంధించిన డబ్బులు చెల్లించక పోవడంతో ఆలయ అధికారులు తలనీలాలు తరలించేందుకు అంగీకరించలేదు. దీంతో కళ్యాణకట్టలో తలనీలాలు పేరుకు పోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో తలనీలాలకు సంబంధించి ధరలు తక్కువ కావడంతో తలనీలాలు సేకరించడంలో జాప్యం చేస్తున్నట్లు స్థానికంగా చర్చ కొనసాగుతుంది. మొదటి ఏడాదికి సంబంధించి నష్టాల్లో ఉండడంతో టెండర్ రద్దు చేయాలని కోరుతూ గుత్తేదారు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

### రూ 79 లక్షల రెండు చెక్కులు బౌన్స్...

కాంట్రాక్టర్ రెండో ఏడాదికి సంబంధించి టెండర్ డబ్బులు చెల్లించక పోవడంతో జులై వరకు మూడు నోటీసులు ఆలయ అధికారులు ఇచ్చారు. నోటీసులు పంపించినప్పటికీ కాంట్రాక్టర్ నుండి ఎలాంటి స్పందన లేదు. కాంట్రాక్టర్ ముందస్తుగా ఇచ్చిన నాలుగు చెక్కులో రెండు చెక్కులను (రూ 79 లక్షల వేర్వేరు చెక్కులు) ఆలయ అధికారులు బ్యాంకులో వేయగా ఖాతాలో డబ్బులు లేకపోవడంతో బౌన్స్ అయ్యాయి. చెక్ బౌన్స్ కావడంతో కాంట్రాక్టర్ పై న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు ఆలయ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఆలయ ఈవో వినోద్ రెడ్డి ని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ తలనీలాలకు సంబంధించిన టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ డబ్బులు చెల్లించనీ విషయం వాస్తవమేనన్నారు. ఆయన ఇచ్చిన రెండు చెక్కులు బౌన్స్ కావడంతో ఆయనపై చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370